(PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA)

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ ఆదివారం 24-6-1973 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటం : 60 సంచిక 82 పుటలు 10 వెల : 18 పైసలు

సిద్ధమకరధ్వజం
ఆక్సిలైడ్ ఏజన్సీస్ P.B. NO. 116 విజయవాడ-1 ఫోన్: 74137

వీనస్ ఎలెక్ట్రిక్ వాటర్ హీటర్స్
అక్కడ ఇక్కడ ఎక్కడ పెడితే అక్కడ, మన్నిక ఎక్కువ, అద్భుత ఆదా 25 నుండి 100 లీటర్ల కెపాసిటీలో లభించును.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్, (H. O.) అప్సీసేట్, విజయవాడ—10.
బ్రాంచీలు: హైదరాబాద్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు.

బీహార్ సంక్షోభంపై రాజీకి ప్రత్యర్థి వర్గాల విముఖత

బలాబలాలు తేల్చుకోడానికి నేడే శాసనసభ కాంగ్రెస్ సమావేశం

పాట్నా, జూన్ 23 : బీహార్ శాసనసభా పార్టీ నాయకత్వం సమస్యపై ముఖ్యమంత్రి కేదార్ పాండే మద్దతుదారులగాని, ఆయన వ్యతిరేకుల్లోగాని రాజీధోరణి ఎంత మాత్రం కనిపించడంలేదు ఈ సమస్యపై ఒక నిర్ణయానికి వచ్చేందుకు శాసనసభా కాంగ్రెస్‌పార్టీ రేపు ఉదయం సమావేశమౌతోంది.

"ఇప్పుడు రాజీ ప్రసక్తిలేదు. నేను పార్టీకుని ఎన్నుకోడానికి రెండుసార్లు శాసనసభా విశ్వాసం కోర్తాను. గెలుస్తాను." అని పార్టీ సమావేశాలు జరపాలని మొదట్లో అనుకున్న అభిప్రాయం వదులుకున్నారు. శ్రీ పాండే పట్ల విశ్వాస ప్రకటన తీర్మానం ప్రతిపాదన, అవసరమైతే కొత్త నాయకుని ఎన్నిక ఒకే సమావేశంలో జరుగుతాయి. పార్టీ నాయకుడైన ముఖ్యమంత్రికి ఈ మేరకు ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ నుంచి ఆదేశం వచ్చింది.

ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ శాసనసభా పార్టీ సమావేశం జరగనున్న భవనం చుట్టు పట్ల ఆయుధాలు, కర్రలుమొదలైనవి ధరించి తిరగడాన్ని నిషేధిస్తూ శిక్షాస్మృతి 144వ సెక్షన్ కింద పాట్నా సబ్‌డివిజన్‌లో ఆఫీసర్ నిషేధాజ్ఞలు జారీ చేశారు.

పార్టీ సమావేశం రేపు ఉదయం లెజిస్లేటర్ల క్లబ్‌లో జరగవలసి ఉన్నది.

వి. ఆర్. కృష్ణయ్యర్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవి

త్రివేంద్రం, జూన్ 23 : లా కమిషన్ సభ్యుడు శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులు కానున్నారు.

ఈ విషయమై కేరళ గవర్నర్‌ను, రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తిని సంప్రతించడం జరిగిందని, వారు ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ విలేఖరులకు చెప్పారు.

రెండురోజుల్లో రాష్ట్రపతినుంచి ప్రకటన వెలువడుతుందని ఆయన అన్నారు.

నిక్సన్ లేఖకు శ్రీమతిగాంధిజవాబు

కాల్గరీ (కెనడా), జూన్ 23: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గురువారంనాడు జేక్ స్ప్లాసిడ్‌కు వెళ్లినప్పుడు, అధ్యక్షుడు శ్రీ నిక్సన్ అందజేసిన లేఖకు ఆమె వెంటనే కాల్ ద్వారా సమాధానం పంపారు.

20వ తేదిన కనిడ [illegible] సమావేశంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగించారు.

ముర్రెలో త్వరలో భారత్-పాక్ అధికారుల మధ్య చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 23 : ముర్రెలో భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరగనున్న చర్చలలో, తన సూత్రాల పరిధికిలోబడి భారత్‌తో ఒప్పందానికి రావడానికి పాకిస్తాన్ కృషి చేయగలదని అధ్యక్షుడు భుట్టో నేడు పేర్కొన్నట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

శ్రీ భుట్టో కరాచీ నుంచి లాహోర్ విమానాశ్రయానికి రాగానే పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు. అయితే ఈ చర్చల స్థితిగతులను గురించి ఊహించడం చాలా కష్టమని భుట్టో అన్నారు.

మీరు ఆశాభావంతో వున్నారా? అని భుట్టోను ప్రశ్నించగా, తాను చెప్పలేనని, కారణం చర్చల దోరణిపై ఎవరూ ఊహించి చెప్పలేరని భుట్టో బదులు చెప్పారు. లోగడ చర్చలు జరిగాయని, కొత్తగా సందర్భాలలో ప్రగతి సాధింపబడిందని, ఒప్పందం గూడా సాధ్యమయిందని, కాని పెక్కు సందర్భాలలో పరిష్కారం కుదరలేదని ఆయన అన్నారు.

పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటన

ఇస్లామాబాద్, జూన్ 23: యుద్ధకైదీలు, 1971 డిసెంబర్‌లో జరిగిన యుద్ధంవల్ల ఏర్పడిన ఇతర సమస్యలపై అధ్యక్షతనభాలో భారత్, పాకిస్తాన్‌ల మధ్య చర్చలు ప్రారంభం కాగలవని తాను ఆశిస్తున్నట్టు పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ సమస్యలపై చర్చలు జరపడానికి భారత్ అభీష్టాన్ని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, పాక్ రక్షణ, విదేశ వ్యవహారాలశాఖసహాయమంత్రి శ్రీ అజీజు అహ్మద్‌కు తెలియ జేశారని ఆ ప్రతినిధి విలేఖరులతో అన్నారు.

అజీజు అహ్మద్, శ్రీ స్వరణ్‌సింగ్‌కు వే, 15వ ప్రాసిన లేఖలో యుద్ధ కైదీల సమస్యపై భారత్—బంగ్లాదేశ్‌ల సంయుక్త ప్రకటనను గురించి స్పష్టీకరించవలసిన ఆవశ్యకతను గురించి పేర్కొన్నారనిఆయన అన్నారు.

బి. బి. సి. వార్త

న్యూఢిల్లీ, జూన్ 23 : భారత్ తాజా లేఖకు పాకిస్తాన్ తన సమాధానం పంపినదని ఇస్లామాబాద్‌లో భారత్, పాకిస్తాన్ అధికారుల సమావేశానికి తాత్కాలికమైన తేదీ నూచించినదని పాకిస్తాన్ రాజధాని నుంచి తమ విలేఖరి పంపిన వార్త తెలుపుతున్నట్టు బి. బి. సి. తెలియ జేసింది.

భారత్‌కనుకతగ్గితేదినిఆమోదించినట్లయితే జూలై మొదటి వారంలో ఉభయ దేశాల ప్రతినిధులు సమావేశం కాగలరని బి. బి. సి. విలేఖరి తెలిపాడు.

హౌసింగ్ బోర్డుచే ఈ ఏడు 3 కోట్ల ఖర్చుతో గృహాల నిర్మాణం: లోకనాథం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

జల్పాయ్‌గురి, జూన్ 23 : ఈ ఏడాది హైదరాబాద్‌లోను వివిధ జిల్లాలలోను ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వివిధ పథకాల కింద మూడు కోట్ల రూపాయల ఖర్చుతో 1400 దుకాణాలు ఇండ్ల నిర్మాణం చేపట్టింది

హౌసింగ్ బోర్డు కొత్త అధ్యక్షుడు శ్రీఎం. లోకనాథం పత్రికలవారితో మాట్లాడుతూ, హౌసింగ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (కేంద్ర) ఆమోదించిన 1.10 కోట్ల రూపాయల పథకం కింద హౌసింగ్ బోర్డు ప్రధాన కార్యాలయం సమీపంలో ఇరవై రెండున్నర ఎకరాల స్థలంలో హౌసింగ్ బోర్డు, 252 దుకాణాలు 200 నివాస భాగాల నిర్మాణం చేపడుతుందని చెప్పారు.

జీవిత భీమా సంస్థ కోటి రూపాయల ఋణం మంజూరు చేసింది. దీనిలో సగం నగరంలోని సంజీవరెడ్డి నగర్‌కు ఎదురుగా వున్న 42 ఎకరాల స్థలంలో 289 గృహాల నిర్మాణానికి వినియోగిస్తారని, మిగతామొత్తం విశాఖపట్నం, కరీంనగర్, కడపలో గృహాల నిర్మాణానికి వినియోగిస్తారని శ్రీ లోకనాథం చెప్పారు.

మరొక పథకం క్రింద అయిదు లక్షల రూపాయలు ఖర్చుకాగల 17 దుకాణాలు కొన్ని నివాస భాగాల నిర్మాణం జరుగుతుందని 50 లక్షల రూపాయల ఖర్చుతో నగరంలో మరి 316 ఇండ్లనిర్మాణం పని కూడా త్వరలో ప్రారంభమవుతుందని, వీటిలో 193 తక్కువ తరగతి గృహాలు వుంటాయని ఆయన చెప్పారు.

రాష్ట్రప్రభుత్వోద్యోగుల కోసం హౌసింగ్ బోర్డు క్యూమిలేటివ్ డిపాజిట్ హౌసింగ్ పథకాన్ని చేపట్టిందని, ఈ పథకాలు రెండు రకాలని వీటి కింద ఉద్యోగులు మొత్తం ఖర్చులో 25 శాతం ఒకేసారి గాని, లేక అయిదేళ్లపాటు నెలకు 30 రూపాయల చొప్పునగాని కట్టాలని ఆయన వివరించారు.

మొదటివర్గం క్రింద హౌసింగ్ బోర్డుకు 6 వేల దరఖాస్తులు వచ్చాయని, రెండవవర్గం కింద 24 వేల దరఖాస్తులు వచ్చాయని ఇది వరకే స్థలాలు సేకరించినా ఎస్. జి. వో. సంఘాలు ఈ పథకాలను చేపట్టడంలో ప్రాముఖ్యత నివ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.

1973—74 లో హౌసింగ్ బోర్డు తమ నిధులతో నిజామాబాద్, హైదరాబాద్ కృష్ణా, గుంటూరు, అనంతపురం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కూడా గృహాల నిర్మాణాన్ని తలపెట్టిందని శ్రీ లోకనాథం చెప్పారు

విశాఖపట్నం జిల్లాలోని మద్దిపాలెలో 23 లక్షల రూపాయలతోను కడపలో 10 లక్షల రూపాయలతోను, వరంగల్‌లో 17 లక్షల రూపాయలతోను గృహాలు నిర్మాణం కానున్నట్టు శ్రీ లోకనాథం చెప్పారు.

—:o:—

ఎస్.ఎస్.సి, హయ్యర్ సెకండరీ పరీక్షలు వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 : జులై 2 నుంచి జరగవలసిన ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలు, హయ్యర్ సెకెండరీ, మల్టిపర్పస్ పరీక్ష (ఆంధ్ర పాట్య ప్రణాళిక)లు జులై 16కు వాయిదాపడ్డాయి.

అయితే లోగడ ప్రకటించిన పరీక్షాంశాల వరుసక్రమంలో మాత్రం మార్పు ఉండదు.

ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలు ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటలనుంచి, హయ్యర్ సెకెండరీ, మల్టిపర్పస్ పరీక్షలు 10 గంటల నుంచి ప్రారంభమవుతాయి.

పరీక్షల టైమ్‌టేబిల్ వివరంగా త్వరలో గెజిట్‌లో ప్రకటిస్తారు.

బరోడా, జూన్ 22 : దేశంలోని 16 పెద్ద ఎరువుల కంపెనీలలో ఒకటైన గుజరాత్‌రాష్ట్రం ఎరువుల కంపెనీలో నత్రజని ఎరువు ఉత్పత్తి రోజువారి 50 శాతం అంటే నెయ్యిటన్నులు తగ్గింది.

మంగళూరు తెలంగాణా మాజీ మంత్రుల ఢిల్లీ ప్రయాణం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 23 : కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, మాజీ మంత్రులు శ్రీ జంగం వెంగళరావు, శ్రీ గెడ్డం రాజారాం, శ్రీ ప్రొద్దుటూరు సరసారెడ్డి, ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లారు.

ప్రధానమంత్రి సన్నిహితులనుంచి, ఆంధ్ర సమస్య పరిష్కారమార్గాన్వేషణ గూర్చి మాట్లాడ్డానికి రావలసిందిగా వారికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినందువల్ల ఇవాళ వారు ఢిల్లీ వెళ్లడం జరిగింది.

మాజీముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ కోదాటి రాజమల్లు ఇదివరకే ఢిల్లీ చర్చలలో పాల్గొంటున్నారు.

సమైక్యవాదులలో అభిప్రాయాల సర్దుబాటు కోసం యత్నం జరుగుతోంది. అక్కడ జరిగిన యత్నంలో కొంతవరకు భేదాలు తగ్గినా వ్యక్తిగత కారణాల వల్ల పూర్తిగా సర్దుబాటు కాలేదు. ఢిల్లీలో సంప్రదింపుల ద్వారా, ఆ సర్దుబాటు సాధ్యమవుతుందని అనుకుంటున్నారు. నాయకత్వ సమస్యను, అసలు సమస్య పరిష్కారంతో ముడిపెట్టకుండా కేంద్రం, రాష్ట్ర నాయకులే సర్దుబాటు చేసుకోవాలంటున్నది.

రాష్ట్ర నాయకులు ఢిల్లీలో కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కె. సి. పంత్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాల్‌శర్మ గారలను కలుసుకొని మాట్లాడుతారు.

రాజధాని నగరం స్వేచ్ఛా మండలం చెయ్యడం, ముల్కీ నిబంధనల రద్దు, ప్రాంతీయ సంఘం స్థానే అభివృద్ధిమండలి, ముల్కీ స్థానే క్రింది ఉద్యోగాలకు ఏ జిల్లా వారిని ఆ జిల్లా కలెక్టరులు ఎన్నుకోవడం, కొన్ని మండలాలకు, రాష్ట్రానికంతటికీ సంబంధించిన ఉద్యోగాలకు వేర్వేరు ఏర్పాట్లు మొదలైనవి ఇప్పుడు ఢిల్లీ సంప్రదింపులలో చర్చనీయాంశాలుగా ఉన్నాయి. అభివృద్ధి మండలి ఒకటే ఉండాలా, లేదా మూడు ఉండాలా అనే విషయం కూడా పరిశీలనలో ఉన్నది.

దారిదోపిడీల ముఠా విజయవాడలో అరెస్ట్

విజయవాడ, జూన్ 23 : పోయిన నెల 28 వ తేదినుంచి ఈనెల 13 వ తేదీ వరకు మొత్తం ఆరు జిల్లాలలో రాత్రిపూట ప్రయాణీకులను 'టాక్సీ'లోకి ఎక్కించుకొని వారిని దోచుకుంటూ ప్రజలలో భీతావహం కలిగించిన ఆరుగురు ముఠాను 21 వ తేదీ రాత్రి ఏడుస్థరగంటలకు పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠా కృష్ణాజిల్లా పోలీసులకు దక్కింది.

చివరిసారి వీరిని పట్టుకునే సమయంలో విజయవాడ 'మల్లేశ్వర ఘాట్' లో శ్రీ గ్యాంగు నాయుడుపేటకు పోలు టాక్సీమీద దాడి దారిదోపిడీలకు పన్నాగం చేస్తున్నారట.

ఈ కేసుల నివారణను నిందితుల పేర్లను జిల్లా అడిషనల్ సిటీకు సూపరింటెండెంట్ శ్రీ సుకుమార్ నేడు పత్రికా ప్రతినిధులు గోష్ఠిలో వెల్లడి చేశారు. వీరిలో బక్కిడాంపల్లి రతిబ్రహ్మ అయిదుగురు విజయవాడ ప్రభుత్వాంజనేయపురం, పీనాగరంపేట చెందిన వారే.

నిందితుల పేర్లు : రేర్ల— బాలీ ప్రభు లాంజనేయపురం, 24 సంవత్సరాలు. లోగడ కారు డ్రైవర్ కైలేస్ స్టీరింగ్ భారీ దొంగతనం చేసుకో ముద్దాయి. నిజానికి ఈ గ్యాంగ్ నాయకుడు. దోపిడీలోగం ముఠాకు నాయకుడు. గుపాకా నేరులు కొట్టించడంలో లాలాకు లేదు. ఎలాగ ప్రమాదంలోకి దిగి వుండాలి. [illegible] 20 [illegible]

(మిగతా 6వ పేజీలో)

(అంజలీ పిక్చర్స్ కంబైన్స్ సమర్పణలో)
భక్త తుకారాం
ఉత్కృష్టమైన కలర్

అభ్యర్థన

ఎ.యన్.ఆర్. అభిమాన సంఘాలవారూ, యన్.టి.ఆర్. శోభన్, కృష్ణ అభిమాన సంఘాలవారూ, ఇంకా అనేక మంది అభిమానులు "భక్తతుకారాం" చిత్రం వివరాలు తెలుపమనీ, ఫొటోలు పంపమనీ ఉత్తరాలు రాస్తున్నారు. చిత్రం ముగింపుదశలో పనుల ఒత్తిడివలన అందరికీ సకాలంలో సమాధానం యివ్వడానికి సాధ్యం కావటంలేదు. ఫొటో పేపరు కరువైన ఈరోజుల్లో సుమారు 100 సంఘాల వారికీ, తదితర అభిమానులకూ ఫొటోలు పంపడం సాధ్యం కావటంలేదు. అయినా చాలామందికి ఫొటోలు పంపి సమాధానమిస్తున్నాము. మిగతా వారికి కూడా అందజేయడానికి ప్రయత్నిస్తున్నాము. మా పరిస్థితులను వారంతా అర్థంచేసుకొని అన్యథా భావించక మన్నించగలరని ఆశిస్తున్నాము

ఇంతే కాకుండా "భక్తతుకారాం" లోని పాటలను రికార్డులద్వారా విన్న అభిమానులంతా పాటలన్నీ బాలమధురంగా, మళ్లా మళ్లా వినాలనివుండేలా వున్నవనీ, మరికొందరు "సువర్ణ సుందరి" పాటలకన్న మిన్నగావున్నవనీ ప్రశంసిస్తూ అభినందిస్తూ రాస్తున్న అసంఖ్యాకమైన పత్రాలకు, సహృదయులైన అభిమానులకందరకు నా జోహార్లు అర్పిస్తున్నాను. ఇంత ప్రజాదరణ లభించడం నా అదృష్టంగా భావిస్తూ త్వరలో విడుదల కాబోతున్న మిగతా ఆరు పాటలను కూడా విని ఆనందించగలరని విన్నవిస్తున్నాను

మీ అభిమాన
ఆదినారాయణరావ్
అంజలీ పిక్చర్స్ కంబైన్

వ్రాసెదను మీ కోసమే

అ నవు చిన్నది— అణుశక్తి గొప్పది. ఎర్రనదులున్నది—నల్లమలపెద్దది—చిరుకు చిన్నది—నర్సం, నదులు పెద్దవి. 17 ఏండ్ల క్రిందట ఈరిలో కొంచెం చాలా చిన్నది పదిసంవత్సరాలు ఉండేవారు. ఇప్పుడే అధ్యాపకులు. ఈ నాడు 1600 మంది విద్యార్థులు—90మంది అధ్యాపకులు—5 హాస్టల్స్—లేబరేటరీ—లైబ్రరీ—ఎంత మారిపోయింది! కాని అప్పటికీ, ఇప్పటికీ, మారనిదల్లా—క్రమశిక్షణ—శాస్త్రీయదృక్పథంతో విద్యాభోధన—నిరంతర జాగరూకత— మా బాధ్యత.

కనుకనే ఏండ్ల తరబడి చదువకుండా, వేలంపాట్లు చేయకుండా—6, 7సంవత్సరాలు చదివే కోర్సు 2, 3 ఏండ్లలో పూర్తిచేసుకుని—యూనివర్సిటీ రాంక్స్— ఫస్ట్ క్లాసులలో ఉత్తీర్ణులగుచున్నారు. వేలు ఖర్చుపెట్టినా దొరకని మెడికల్ సీటుకు— తేలికగా సంపాదించుకొంటున్నారు. దేశం నలుమూలలా వ్యాపించిన మా విద్యార్థులు— వారి తల్లిదండ్రులే సాక్ష్యం. రేపు మా పరిస్థితులను మీరే స్వయంగా పరిశీలించండి. ఎన్ని నందులు మందో! ఆలోచించండి.

ఆడంబరమైన— కంటికి ఇష్టే అక్కర్లేదే భవనాలు మాకు లేక పోవచ్చు—ఉన్నంతలో, రోటు లాగేసుకుందా—మేము చేస్తున్న కృషిని మీరూ గుర్తిస్తారని మా నమ్మకం నమ్మండి లేదో చెప్పి చదవండి.

జూన్ 26 నుండి అడ్మిషన్లు—5వ తరగతి నుండి, ఇంటర్ వరకు బాలబాలికలకు ప్రవేశము. పూర్తి వివరాలకు ఒకర్డ్ ప్రాయండి లేదా 20917కు రాయవలెనండి

రవి కళాశాల, బాడీపేట గుంటూరు

(ఇంటర్ బి. పి. యు. ఫస్ట్ ఇయర్ [illegible])
'మీ విద్యార్థి [illegible]'

జూన్ 28 విడుదల! ఉదయం ఆటతో....
లక్షలాది ప్రజల ప్రశంసలు అందుకున్న 'శ్రీదేవి' దర్శకుడు శ్రీ కె.ఎస్.నారాయణ దర్శకత్వంలో తయారైన మరొక మేటి చిత్రం!



మహావిష్ణు ప్రొడక్షన్స్ సమర్పణలో...
శ్రీవారు-మావారు
కథ-మాటలు: బి.ఎస్.నారాయణ, పాటలు: జొన్నవిత్తుల, సంగీతం: జి.కె.వెంకటేష్

విద్యా విషయము

S. S. R. J. ARTS & SCIENCE COLLEGE, KHAMMAM.
(of Jyothi Education Society)
ఈ క్రింది కోర్సులకు ప్రవేశములకై
ఇంటర్ మీడియట్ (తెలుగు మీడియం)
1. మాథమాటిక్స్, 2. బయలాజికల్ సైన్సు
3. హ్యూమనిటీస్, కామర్సు
డిగ్రీ (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం)
బి. ఎస్‌సి.— యం. పి. సి., బి. జడ్. సి.
బి. ఎ.— హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
బి. ఎ.—పాలిటిక్స్‌మరియుఇంగ్లీషులిటరేచరు
బి. కాం.—ఆడిటింగ్, ఎడ్వాన్సుడు ఎకౌంట్సు
చేర కోరువారు రు. 2/— స్వయముగా లేదా రు. 2—60 మనియార్డరు ద్వారా చెల్లించి,అప్లికేషన్,ప్రాస్పెక్టసు పొందవచ్చును.
అడ్మిషన్స్ ఆఖరు తేది 1—8—73
(ముల్కీ నిబంధనలేదు)
కె. రామమోహన్, ప్రిన్సిపాల్

వైద్యము

అధునిక అల్లోపతి సైన్సు&Lab Technician కోర్సులబోధించి,పోస్టు ద్వారా పాఠములను. హోమియోపతి రిజిస్ట్రేషన్‌కు తగు సహాయ పడెదము. AMTC,30,M.V.St,Madras21

హోమియోపతి వైద్యము

హోమియోపతి పోస్టు ద్వారా నేర్చుకొని M.D.H. డిప్లమా పొందండి. ప్రాస్పెక్టస్ కు వ్రాయండి. ఉచితముగా పంపెదము.
Hind Homeopathic College, (TM. Regd.) Sonepat (Haryana)

ఏజెంట్లు కావలెను

మా అందమైన సరికొత్త ప్లాస్టిక్ టెపోస్ డయల్సు, పేరుగల స్టేట్సు, కారు మరియు స్కూటర్ వెంబరు స్టేట్సు, వియోన్ బోర్డులు, కీ టోకెనులు, మరియు మిలిటరీ బాడ్జీలు వగైరాలకు ఏజెంట్లు కావలెను. వివరములకు యీ క్రింది అడ్రసు వారికి వ్రాయండి.
P. C. I. PLASTIC,
No. 32, 5th Cross Street,
ShenoyNagar(West)Madras-30.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్

హైదరాబాద్, గవర్నమెంటు కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌నందలి డిగ్రీ మరియు యు. జి. డి. కోర్సులందు అభ్యర్థులు ప్రవేశము పొందుటకై దరఖాస్తులు దాఖలు చేయవలసిన ఆఖరు తేది 1973 జూలై 31వ తేదినాడు సాయంత్రం 5 గంటల వరకు పొడిగింపబడినది. తమకు పై కోర్సు నందు ప్రవేశము నిచ్చు పరీక్షకు హాజరైన వారు కూడా, తమ పరీక్షా ఫలితములను యెదురు చూస్తూనే, యీ కోర్సునందు ప్రవేశమునకు దరఖాస్తు చేయవచ్చును.
పి. వేణుగోపాలరావు,
ప్రిన్సిపాల్
గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్,
హైదరాబాద్[వి.పి.]

హోమియోపతి రిజిస్ట్రేషన్

హోమియోపతిక్ డాక్టరుగా రిజిస్ట్రేషన్ పొందగోరువారు మాకు వెంటనే వ్రాయండి.
Board of Homeopathic Practitioners,Punjab,Fazilka(Punjab)

Account Test(Andhra Pradesh) Guides for Parts: I&II Executive officers & P.W D. officers Tests available. Apply Account Test Institute, 12/1B. Police Commissioners, office Road, Egmore, Madras-600008.

అకౌంటెంట్ కండి. నెలకు రు.20/— వంతున 6నెలలు పోస్టల్ ట్యూషన్‌బ్యాచులర్ ఆఫ్ అకౌంట్సు B. A. O. E. I డిప్లమా ప్రాస్పెక్టస్ మొదటి పాఠము ఉచితము. ఉత్తర ప్రత్యుత్తరములుఇంగ్లీషులో వ్రాయండి
Central Educational Institute, 7/14, Daryaganj, Delhi-6.

టెక్నికల్ ట్రెయినింగ్

Estd 1963. ఉచిత భోజన వసతులతో కూడిన రేడియోమెకానిక్స్& Other Courses ఉద్యోగములకై ట్రెయినింగ్ పొందుటకు వివరాలకు1రూ.M.O.పంపవలెను. B.T & T.T. College (Govt regd) Guntur-4.

కావలెను

ఒలిపోస్ వి. బి. ఎస్. ఎక్సెంజి ఆపరేట్ చేయగలిగిన అనుభవం ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. స్త్రీలు కూడా దరఖాస్తు చేయవచ్చును.
బాక్సు నెం. 1763 c/o ఆంధ్రపత్రిక, గాంధీనగరం, విజయవాడ— 520003.

ఎడ్యుకేషనల్

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే జరుపబడు అగ్రికల్చరల్ అండ్ డ్రాయింగ్‌లోయర్ హయర్ పరీక్షలకు 4 నెల శిక్షణ పొందుటకై 8వ క్లాసు ప్యాసు లేక ఎస్. సి. పి. యు. సి. మెట్రిక్ ప్యాసు లేక ఫెయిలు అయిన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టల్ వసతి కలదు. ఉద్యోగ గ్యారంటీగా పొందగలరుతః కోర్సులు ప్యాసు అయినవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటులోను, హైస్కూల్సునందు వంచాయతీ సమితులలో టీచర్సుగాను ఫీల్డుమెన్‌గాను పనిచేసే నెలకు రు 150—250వరకు జీతం పొందవచ్చును. హాస్టల్ ట్యూషన్ ఖాదీ కలదు, ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములలోమా మా ట్రయినింగు సెంటర్స్ కలవు. పూర్తి వివరములు, అప్లికేషను కావలసినవారు రూ.1- 50పై. ఎం. ఒ. చేసి పొందవలెను,
ప్రిన్సిపాల్,
S. S. V. T. Institute (Regd.) Digumarty St, KaKinada-1

డైరీ డవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాల శీతల కేంద్రము
రామభద్రపురం

శ్రీకాకుళంజిల్లా, రామభద్రపురం పాలశీతల కేంద్రపు మేనేజరు వారి నుండి యీ దిగువ నమోదు చేసిన రూటులో ఎగ్రిమెంటు జరిగిన తేదీలగాయతూ ఒక సంవత్సరం కాలము జీపు లేక చిన్న స్టేషను వేగను ద్వారా పాలు సరసరా చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తే. 2—7—1973 దీ మధ్యాహ్నము 2 గంటలు వరకు రామభద్రపురం పాల శీతల కేంద్రము ఆఫీసులో కోరబడుచున్నది. పవరు టెండర్లు తో యీ దిగువ వివరించిన సర్టిఫికేట్లు, జతపర్చి సంపవలెను.

1. తే 1—6—73 దీ తరువాత తపశిల్దారు లేక తత్సమానమైన హోదాగల రెవిన్యూ ఆఫీసరు వారిచే జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేటు.

2. టెండరు దాఖలు చేసిన తేదీ నరికి ఒక సంవత్సరము పూర్తికాకుండా పొందిన ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు.

3. రూటు వివరము

రామభద్రపురం పాలశీతల కేంద్రము తాలూకు విజయనగరంలో యున్న బ్రాంచి ఆఫీసునుండి ప్రతిదినము ఉదయమునే 6 గంటలకు పాలకొరకు వేసుకొని బయలుదేరి కొరుకొండ సైనిక్ స్కూలులో ఉదయము 6—30 నిముషములకు పాలకేసులు అప్పచెప్పి అచ్చటినుండి జామి పాలసేకరణ కేంద్రమునకు ఉదయం 7—30 లకు చేరి పాలకేసులు వేసుకొని ఉదయం 8—30 గంటల్కు జామినుండి బయలుదేరి దారిలో నున్న పాలసెంటర్సు నుండి పాలకేసులు వేసుకొని విజయనగరం వార్డు ఆఫీసులో పాలకేసులు ఉదయం గం 9—00 లకు అప్పచెప్పవలెను.

4. టైమింగ్స్

వెహికల్ బయలుదేరు స్థలము	టైము.	వెహికల్ చేరు స్థలము	టైము	షరా ఉదయము.
విజయనగరంవార్డు ఆఫీసు	ఉదయం 6—00	కోరుకొండసైనినిస్కూలు		6—30
కోరుకొండ	6—30	జామి		7—30
జామి	8—30	విజయనగరంవార్డు ఆఫీసు		9—00

5. టెండరు ఫారములు రూ. 5—15 లు రొక్కము రామభద్రపురం మెయిన్ ఆఫీసులో చెల్లించి ఆఫీసు పనిచేయు కాలమందు పొందవచ్చును.

6. టెండరు రామభద్రపురం మెయిన్ ఆఫీసులో తే 2—7—1973 దిని మధ్యాహ్నం 3 గంటల్కు వెరువబడును.

7. టెండరు పంపు కవరు పై భాగమందు "విజయనగరం వార్డు ఆఫీసుకు పాలు సరఫరాచేయు నిమిత్తము జీపు లేక స్టేషను వేగను టెండరు" అని మూసిన్తూ రామభద్రపురం పాలశీతల కేంద్రము మేనేజరు వారి చిరునామాకు పంపవలయును.

8. టెండరు ఫారములో రన్నింగు కిలోమీటరు నడుపుటకుగాను (To & Fro) వారి వివరించవలయును.

9. ధరావత్తుగా రూ. 500—00 లు రెవిన్యూ డిపాజిట్టు క్రిందను "రామభద్రపురం పాలశీతల కేంద్రపు ప్రాంచి ఆఫీసు విజయనగరం వార్డు ఆఫీసునుండి కొరుకొండ సైనిక స్కూలుకు పాలు సప్లయిచేసి అచ్చటినుండి జామి వెళ్ళి కలెక్షన్ సెంటరులో సేకరించిన పాలు ఎత్తుకొని విజయనగరం వార్డు ఆఫీసుకు చేరవేయుటకు" టెండరునకు సదరు చలానా జతపర్చవలెను.

10. మిగతా వివరములు రామభద్రపురం మెయిన్ ఆఫీసు పనివేళయు కాలమందు శ్రీ మేనేజరు వారితో సంప్రదించవచ్చును.

11. టెండర్లు యిట్టి కారణము తెలుపకుండగనే రద్దుచేయుటకు గాని, జాయపర్చుటకు గాని పూర్తిగా హక్కులు శ్రీ మేనేజరువారు రిజర్వు చేసుకొనియున్నారు.

డి. వి. కె. రాజారావు, మేనేజరు.
పాలశీతల కేంద్రము, రామభద్రపురం.

విజయనగరంలో అధ్యాపకుల సమ్మె

విజయనగరం, జూన్ 23 : ఎం. ఆర్. శ్రీలు కళాశాల, ఎం. ఆర్. బి. ఇడి. కళాశాల అధ్యాపకులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం పిలుపు ననుసరించి ఈ సమ్మె ప్రారంభమైంది. (స్వ.వి.)

గుడివాడ

గుడివాడ, జూన్ 23 : కళాశాల ఉపాధ్యాయులకు ప్రభుత్వంనుంచి నేరుగా జీతాల చెల్లింపు ఉపాధ్యాయుల సర్వీసుల రక్షణ మొదలగు అరు కోర్కెలలో నిన్నటినుండి గుడివాడ ఎ. ఎస్. ఆర్. కళాశాల అధ్యాపక బృందం సమ్మె చేస్తున్నారు. (స్వ.వి.)

సమ్మెలో పాల్గొనని ఏలూరు కళాశాల

ఏలూరు, జూన్ 23 : స్థానిక సి. ఆర్. ఆర్. కళాశాల అధ్యాపకులు నిన్న సమ్మెలో పాల్గొనలేదు. వారు తీర్మానం కూడా చేయలేదని తెలుస్తున్నది. (స్వ. వి.)

గుంటూరు జిల్లా టీచర్సు గిల్డు మద్దతు

గుంటూరు, జూన్ 23 : అనుబంధ కళాశాలల అధ్యాపకుల కోర్కెలు న్యాయమైనవని గుంటూరు జిల్లా టీచర్సుగిల్డు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. భీమశంకరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కళాశాల అధ్యాపకుల న్యాయమైన కోర్కెల ఆమోదించవలసిందిగా గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. నరీన్‌ను కోరుతున్నారు.

ప్రతిష్ఠకు లోబడక విద్యార్థుల విద్యా సంవత్సరంను కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

అమరావతిలో విద్యార్థుల నిరసన

అమరావతి, జూన్ 23 : కేంద్రమంత్రి శ్రీరఘురామయ్య రాక సందర్భంగా గుంటూరు, అమరావతిలో జరిగిన లాఠీఛార్జీలను నిరసిస్తూ గాయపడినవారికి సానుభూతిని తెలియజేస్తూ స్థానిక ఆర్. వి. ఎ. ఎస్. కళాశాల విద్యార్థులు తీర్మానించారు. అమరావతిలో విద్యార్థుల అరెస్టును ఖండించారు. నిరసనగా విద్యార్థులు నిన్న తరగతులకు హాజరుకాలేదు.

———:o:———

కంచికచర్ల సమితిలో 3 గ్రామాలకు విద్యుత్

విజయవాడ, జూన్ 23 : కంచికచర్ల సమితిలోని బత్తినపాడు, వేమలపల్లి, ఎన్. అమరవరం గ్రామాలకు విద్యుత్‌సరఫరాకు కేంద్ర విద్యుత్ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు ప్రారంభోత్సవం చేశారు.

కృష్ణాజిల్లాలోని మెట్ట తాలూకాలయిన తిరువూరు, నందిగామ, మాడినీడు తాలూకాలలో 90 గ్రామాలకు నూజివీడులోని గ్రామీణ విద్యుత్ సంస్థవారు విద్యుదీకరణ కార్యక్రమాన్ని మంజూరు చేశారు. ఈ పథకంలో భాగంగా పై గ్రామాలకు విద్యుత్ సరఫరా జరిగింది.

ఈ మూడు గ్రామాలలోను ప్రజల సమావేశాలలో శ్రీ రావు ప్రసంగిస్తూ ప్రజలు పిల్లలన్ని పంపుసెట్లను విద్యుత్‌తో నడపాలని కోరారు. మంత్రి వెంట ఆపరేషన్ డిప్యూటీడైరు శ్రీ ఎ. ఎల్. మోహనరావు, ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ గౌరీశంకరం, చివిజనల్ ఎలక్ట్రికల్ యింజనీరు శ్రీ పి. వెంకటరెడ్డి, కంచికచర్ల సమితి అధ్యక్షుడు శ్రీ చింతా వెంకటేశ్వరరావు వెళ్ళారు.

———:o:———

రాష్ట్రగనీ టేడర్స్ సంఘం నూతన కార్యవర్గం

విజయవాడ, జూన్ 23 : ఆంధ్రస్టేట్ గనీ (టేడర్స్) ఆసోసియేషన్ 17వ వార్షిక సమావేశంలో 1973—74 సంవత్సరానికి ఈ క్రింది వారు నూతన కార్యవర్గంగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు అనంతుల బుచ్చిరాజలింగం (అధ్యక్షుడు), సుబదేవ్‌రాధి, వరదా వెంకటేశ్వరరావు (ఉపాధ్యక్షులు) బయ్యన భీమయ్య (గౌరవ కార్యదర్శి), వనమా లక్ష్మీనరసింహారావు, గ్రంథి ఆంజనేయులు సహాయ కార్యదర్శులు.

———:o:———

నిండు కుటుంబం యూనిట్‌తో గోష్ఠి

సీతారామాంజనేయులు వారి "నిండు కుటుంబం" చిత్రం విడుదలయిన పందరభాలో ఆ చిత్ర నిర్మాత, దర్శకుడు సాంకేతిక నిపుణుల గౌరవార్థం పంపిణీదారులు శ్రీ కళ్యాణి పిక్చర్స్‌వారు విజయవాడ హెరిటేజ్ హోటల్ సభాభవనంలో 22—6—73న ఇష్టాగోష్ఠి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ రెంటాల గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. కళ్యాణి పిక్చర్స్ మేనేజర్ శ్రీ సుబ్బారావు స్వాగతం పలికారు. చిత్ర దర్శకుడు శ్రీ పి. సాంబశివరావు, నిర్మాత శ్రీ అమరా రాసు సుబ్బారావు చిత్రంలోని వివిధ అంశాల గురించి వివరించారు. కలాదర్శకుడు శ్రీ రాజేంద్ర కుమార్, కెమెరామెన్ శ్రీ అప్పారావు కూడా గోష్ఠిలో పాల్గొన్నారు.

గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. నరీన్ 19 తేదీన, వరంగల్‌జిల్లా మోటారు వర్కర్సు యూనియన్‌వారు ప్రభుత్వంగా ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగించిన తర్వాత 'హంటర్ రోడ్'ను ట్రాఫిక్ తెరచేందుకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం.

ఢిల్లీలో పి. వి. నరసింహారావుతో రాజమల్లు సంప్రదింపులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 23 : తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు నిన్న ఇక్కడ మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసన సభ పార్టీ నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావును కలిసికొని ఆంధ్ర సంక్షోభంపై పరిష్కారాన్ని గురించి సుమారు నలభైనిమిషాల సేపు చర్చించారు. ఈ సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగినట్లు సమావేశం అనంతరం శ్రీ రాదమల్లు చెప్పారు.

నిన్న సాయంకాలం శ్రీ రాజమల్లు, శ్రీ పి. వి. నరసింహారావు సమిష్టిగా దేశీయాంగ సహాయమంత్రి శ్రీ పంత్‌ను కలిసికొన్నారు.

శ్రీ నరసింహారావుతో శ్రీ రాజమల్లు సమావేశానికి అత్యంత ప్రాధాన్యతను పరిశీలకులు ఇస్తున్నారుకాని ఈ చర్చలు అంతగా పురోగమించలేదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. సమైక్య ఆంధ్రప్రదేశ్ కొనసాగడానికి అన్ని అవరోధాలను తొలగించాలన్న పైభరిని తాము అవలంబించడానికి దారితీసిన పరిస్థితులను శ్రీ నరసింహారావు శ్రీ రాజమల్లు వివరించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. శ్రీ రాజమల్లు చెప్పిన విషయాలను శ్రీ పి. వి. నరసింహారావు శ్రద్ధగా విన్నారే కాని ఆంధ్రప్రదేశ్ సమగ్రత, సమైక్యతల రక్షణకు మనం అంతా పిలియినంత వరకు కృషి చేయాలని చెప్పడం మినహా ఏ విషయాన్ని గురించి ఆయన స్పష్టంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదని కూడా తెలుస్తోంది. శ్రీ పి. వి.తో సంప్రతింపులవల్ల ఏదో ఒక నిర్మాణాత్మకమైన సూత్రం రూపొందించబడగలదనే శ్రీ రాజమల్లు విశ్వసిస్తున్నారు.

ఉభయులూ హైదరాబాద్‌లో ఉన్నప్పటికాలం శ్రీ పి. వి.ని కలిసికోకుండా శ్రీ రాజమల్లు దాట వేస్తూ వచ్చారు. అయితే శ్రీ పంతసలహాపై వీరు కలిసికొనడం జరిగింది. ఈ సమావేశానికి పరిశీలకులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ అతిథి భవనంలో శ్రీ నరసింహారావు వద్దకు శ్రీ రాజమల్లువెళ్ళగా శ్రీ రాజమల్లును శ్రీ నరసింహారావు తమ మిత్రుని గృహానికి తీసుకు వెళ్ళారు. ఉభయుల మధ్య చర్చలకు ఎలాంటి అవరోధమూ రాకుండా ఉండేందుకుగాను శ్రీ పి. వి. ఈపని చేశారు.

తమ పంచసూత్ర పథకంలోని కొన్ని విషయాలను వివరించడానికిగాను శ్రీ పంత్‌ను శ్రీ రాజమల్లు నిన్న రాత్రి కలిశారు. ప్రధాని నివాసాలయంలోని సంయుక్త కార్యదర్శి శ్రీ టి. ఎన్. టాండన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. తమ పంచసూత్ర పథకం ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యంగా ఉన్నదని శ్రీ రాజమల్లు చెప్పారు. ప్రధాని పంచసూత్ర పథకం ప్రాతిపదికగానే చర్చలు జరగాలని కోరుతూ కాంగ్రెసు శాసన సభా పార్టీలోని తెలంగాణాకు చెందిన శ్రీ నరసింహారావు అనుయాయులు శ్రీ పంత్‌కు విజ్ఞప్తి పత్రం ఇచ్చారుకాని వారు ఇప్పుడు చెప్పుదిగా సమైక్యరాష్ట్రం కొనసాగడానికి అవరోధాలన్నిటినీ తొలగించాలన్న తమ అభిప్రాయం పైనే మొగ్గుతున్నారన్నారు.

తమ పథకాన్ని తెలంగాణాకు చెందిన శాసన సభ్యులు వ్యతిరేకించాలన్న వాదనను శ్రీ రాజమల్లు సన్నిహిత వర్గాల వారు ఖండించారు. సమైక్య రాష్ట్రంకోసం అవరోధాలన్నిటినీ రద్దు చేయాలని సూర్యపేట సభలో శ్రీ రాజమల్లు ప్రకటించిన వెంటనే ఆయన శ్రీ పంత్‌ను కలుసుకుని తెలంగాణా రక్షణలకు సంబంధించి ప్రాంతీయ సంఘం అభిప్రాయానికి భిన్నంగా తాము సాధ్యమైనంత చర్య తీసుకున్నందుకు ఈ సంఘ అధ్యక్ష పదవికి రాజీనామా యివ్వగలరని చెప్పానని, కాని తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని శ్రీ పంత్ సలహా యివ్వగానే రాజమల్లు సన్నిహితులు అంటున్నారు. అంతటితో ఈ విషయం ముగిసింది. ఈ విషయాన్ని శ్రీ రాజమల్లు ఎవరితోనూ ఎక్కడా పేర్కొనలేదు. కాని ఇప్పుడు తమ పదవికి రాజీనామా యివ్వాలని శ్రీ రాజమల్లు ఆలోచిస్తున్నారంటూ ఢిల్లీలోని ఒకకే ఇంగ్లీషు పత్రికలో వార్త వెలువడడంపట్ల శ్రీ రాజమల్లు సన్నిహితులు పై పరిస్థితులు కారణంగా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పంత్‌తో రాజమల్లు, పి.వి.సమిష్టి సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 23 : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు నిన్నిక్కడ దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి పంత్‌ను సమిష్టిగా కలిసికొన్నారు.

రాష్ట్రంలోని పరిణామాలను, ముల్కీ సమస్య ప్రతిష్టంభన పరిష్కారానికి తాము చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను వారు శ్రీ పంత్‌కు వివరించినట్లు తెలుస్తోంది.

ఈ నెల 30న దక్షిణ ప్రాంతీయ సంఘపు సమావేశం దృష్ట్యా, దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్, శ్రీ పంత్ హైదరాబాద్ వచ్చినప్పుడు, వారు ఆంధ్ర, తెలంగాణా నాయకులతో చర్చలు కొనసాగిస్తారు.

కొన్ని విషయాలలో అంగీకారానికి గల అవకాశాలను పరిశీలించడం జరిగిందని, అయితే వేర్పాటువాదులు, సమైక్యవాదులు మధ్య వివాదాలను తగ్గించడానికి మరికొంత కృషి అవసరమనీ రాష్ట్ర వర్గాల ద్వారా తెలుస్తోంది.

గుజరాత్‌లోడి.ఎ.పెంపు

గాంధినగర్, జూన్ 23 : గుజరాత్ ప్రభుత్వం తన ఉద్యోగుల డి. ఎ. ను 7 నుంచి 10 రూపాయల వరకు పెంచింది. ఇది రు. 575 మూల వేతనం గల ఉద్యోగులకు వర్తిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్‌ఓజా నిన్నరాత్రి యిక్కడ ప్రకటించారు.

నందివాడలో హరిజనవాడకు ప్రారంభోత్సవం
హరిజనులందరికీ గృహాల నిర్మాణం: శ్రీ పి. కె. రావు వివరణ

విజయవాడ జూన్ 23 : రాష్ట్రమంతా హరిజనులందరికీ గృహనిర్మాణ పథకాలను విస్తరింపచేయాలన్నది ప్రభుత్వం ఉద్దేశమని గవర్నర్ సలహాదారు శ్రీ పి. కె. రావు నిన్న సాయంత్రం ఇక్కడ కృష్ణాజిల్లా పెనమలూరు పంచాయితీ సమితిలోని నందివాడలో జీవితభీమా సంస్థ ఋణ సహాయంతో నిర్మించిన హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. ప్రభుత్వం పల్లె వ్యవధిలో అన్ని కార్యక్రమం పూర్తి చేసేందుకై ఇండ్ల కేటాయింపబడిన హరిజనులు తమ వాయిదాల క్రమ బద్ధంగా చెల్లించాలని శ్రీ రావు కోరారు

బందరులో పెంచిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానపు ఛైర్మన్ కొమ్మాలపాటి శ్రీధర్ నిర్మాణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన కాలనీ నిర్మాణం చేపట్టింది. 68280 రూపాయల వ్యయంతో నిర్మించిన 13 ఎకరాల 29 సెంట్ల స్థలంలో ఇంటికి 1063 రూపాయలు ఖర్చుపెట్టి 45 ఇళ్లు ఈ కాలనీలో నిర్మించారు. జీవిత భీమా సంస్థ 81 వేల రూపాయలు ఋణం యిచ్చింది. మిగతాది వితరణల ద్వారా సేకరించారు. కుటుంబానికి రెండు కొబ్బరి మొక్కలు కూడా యిచ్చారు.

ఈ సభకు కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆయన హరిజన సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలను సవివరంగా వివరించారు. ప్రారంభంలో [illegible] అధ్యక్షులు శ్రీ పి. [illegible] స్వాగతం పలికారు. [illegible] రామయ్య వందన సమర్పణ చేశారు.

వెంగళరావు ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 : మాజీ మంత్రి శ్రీ జంగం వెంగళరావు నేటిఉదయం బయలుదేరి విమానంలో ఢిల్లీ వెడుతున్నారు. వారు ప్రధాన మంత్రి సన్నిహితుల అభ్యర్థనంపై ఆంధ్ర సమస్య పరిష్కరించుకొనే ప్రతిపాదన పరిశీలనకు ఈ పర్యటన ఉద్దేశించబడినదని తెలుస్తున్నది.

మాజీ మంత్రులు శ్రీ పి నరసారెడ్డిని, దామోదరాంను ఢిల్లీకి రావలసినదిగా ప్రధాని సన్నిహితులు నేడు ఆహ్వానించారు. శ్రీ రాజారాంతోపాటు వేరొక నాయకుడిని కూడా తీసుకురమ్మన్నారు, వీరు నేడు ఢిల్లీకి వెడతారు.

శ్రీ రాజారాంతోపాటు శ్రీ మాణిక్‌రావు ఢిల్లీ వెళ్లగలరని భావించబడుతోంది.

———:o:———

గోదావరి జిల్లాలలో సరీన్ పర్యటన

హైదరాబాద్, జూన్ 23 : గవర్నరు సలహాదారు శ్రీ నరీన్ ఈ నెల 25వ తేదీ రాత్రి రెలులో ఇక్కడి నుంచి ఏలూరు బయలుదేరివెడతారు. ఆయన 26, 27, తేదీలలో పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలో పర్యటిస్తారు.

———:o:———

తిరువేంద్రం, జూన్ 23 : మూడవ వేతన సంఘాన నివేదిక ప్రభుత్వం పరిశీలనలో వున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుత మీనన్ నిన్న రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

గుంటూరు పట్టణ అధ్వాన్నస్థితి: రఘురామయ్య నిశిత విమర్శ

గుంటూరు, జూన్ 23 : నిన్న ఉదయం లాల్‌బహద్దూర్ హార్టికల్చర్ పార్కు ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య గుంటూరునగరం, మురుగుతోను, దోమలతోను, అధ్వాన్నంగా ఉండటం శోచనీయమని, మంచినీటి వసతి లేక, ట్రాఫిక్ సదుపాయాలు లేకపోవడం— ఆశ్చర్యంగా ఉన్నదని పట్టణ అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టే అవసరం ఎంతయినా ఉందని అన్నారు.

ప్రభుత్వము ముస్లిం చట్టముతో జోక్యం కలుగజేసుకొనదని మైనారిటీలకు పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు.

ఆంధ్ర సమస్యపై మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి శ్రీ అచ్చన్న తెలంగాణావారికి కొన్ని హామీలను ఇచ్చారని శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వాటిని పాడిగించారని హైదరాబాదులో ఆంధ్రులు రెండవ తరగతి పౌరులు అనే ప్రశ్నేలేదని, హైదరాబాద్‌లో వివిధ ప్రాంత వర్గములవారి వలన చాలా ఆదాయం వస్తూన్నదని అంటే 40 కోట్లు కనుక అచటి ఆదాయము అందరిది అని అచట అందరు స్వేచ్ఛా పౌరులుగా ఉండాలని అన్నారు. శ్రీ ఎన్ ఎస్. సలామ్ స్వాగతం చెప్పారు: శ్రీమతి విజయ రామామణి వందన సమర్పణ చేశారు.

ఉద్రేకాలుతగవని విజ్ఞప్తి

మిర్చి వర్తకుల సభలో శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, తొందరపాటువలన ఉద్రేకంవలన మద్రాసు, బళ్లారి, బస్తర్, హిరాకుడ్ మొదలగు పట్టణాలను పోగొట్టుకున్నామని, ఆంధ్రులకు తీరని అన్యాయం జరిగిందని, ఇకనయినా అన్నదమ్ములవలె ఒకరిపై ఒకరు నమ్మకం కలిగి చర్చలలో సమస్యలను పరిష్కరించుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.

బజారులో పరిష్కారానికి ప్రయత్నించరాదు

ఆంధ్రప్రదేశ్ హరిజన క్రైస్తవ కాంగ్రెసు సభలలో మాట్లాడుతూ శ్రీ రఘురామయ్య, ప్రధాని చేయుచున్న సోషలిస్టు సమాజ నిర్మాణ ప్రవాహాన్ని ఎవరూ ఎదుర్కొనలేరని పేద ప్రజలకు భాగ్యవంతులకు తేడా లేకుండా చేయు కృషిలో ఇందిరా గాంధి కృతకృత్యురాలు అవుతోందని అన్నారు. సమస్యను చర్చలలో పరిష్కరించుకోవాలి గాని, బజారులో సమస్య పరిష్కారమునకు ప్రయత్నించుట ప్రజాస్వామ్యమునకు నాశనమునకు దారితీస్తుందని అన్నారు. సభకు శ్రీ దాసులూరి ప్రసాదరావు అధ్యక్షత వహించారు. శ్రీ కొండముడి జోసెఫ్ స్వాగతం పలికారు. శ్రీ నన్నపనేని వెంకట్రావు జెండా ప్రతిష్ఠాపన చేశారు. శ్రీ నాగులపాటి సీతయ్య వందనసమర్పణ గావించారు

నిన్న సాయంత్రం ఆరు గంటలకు, గుంటూరు పరిసర ప్రాంతాలలో వారం రోజుల పర్యటనను ముగించుకొని విజయవాడ బయలుదేరివెళ్లారు. అప్పటి నుండి రాత్రి 10 గంటలకు హైదరాబాదు బయలుదేరి, హైదరాబాదులో రేపు ఉదయం ఢిల్లీకి బయలుదేరుతారని తెలుస్తోంది. (స్వ.వి.)

విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి వ్యయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ—జూన్ 23 : రు 897 కోట్ల ఖర్చులో విశాఖ ఉక్కు కర్మాగారంలో 2.6 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయటానికి మూడు కొలుములను నెలకొల్పటం జరుగుతుందని మొన్న ఇక్కడ అధికార రీత్యా తెలిసింది.

విశాఖ కర్మాగారం సాంకేతిక సలహాదార్లు రు 747.26 కోట్లు అంచనావేసిన ఖర్చుతో 20 లక్షల టన్నుల ఉక్కుకడ్డీలను ఉత్పత్తి చేయగల స్థోమత ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశారు.

ముడిపదార్థం, రవాణా ఛార్జీలు పరికరాలు ధరలు విపరీతంగా ఉండడం చేత, ఉత్పత్తి వ్యయం ఆ మేరకు అధికంగా ఉంటుందని సాంకేతిక సలహాదార్లు తెలియచేశారు. చెప్పదగిన మేరకు ప్రతి సంవత్సరం నష్టాలు కూడా సంభవించవచ్చునని వారు అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతప

రంగారెడ్డి విచారం

ఆంధ్రోద్యమ సమయంలో పత్రికలకు స్వేచ్ఛలేని పరిస్థితి

విజయవాడ, జూన్ 23 : వార్తాపత్రికలకు పూర్తి స్వేచ్ఛ గల వాతావరణంలో, కొందరు వ్యక్తుల ఒత్తిడికి లొంగిపోయి వారు చెప్పిన విధంగా వార్తలను ప్రచురించే పరిస్థితి పత్రికలకు కలుగడం అతి విచారకరమని శాసనసభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న యిచ్చట పేర్కొన్నారు.

విశాలాంధ్ర దినపత్రిక 22వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ ఇటీవల ఆంధ్ర ప్రాంతంలో జరిగిన మహోద్యమం సమయంలో కొందరు వ్యక్తుల ఒత్తిడికి లొంగిపోయి వారు చెప్పిన విధంగా వార్తలు వ్రాయవలసి వచ్చిందని జర్నలిస్టులు కొందరు తమతో భావించారని అన్నారు. "ఒత్తిడి వలన మా కలంలో సిరా మార్పువలసి వచ్చింది" అని జర్నలిస్టులు చెప్పారని, ఇటువంటి పరిస్థితి రావటం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ప్రస్తుతం శాసనసభ పనిచేయటం లేదు కాబట్టి, శాసనసభలో సభ్యులు ప్రజల సమస్యలను వివరించే అవకాశం లేదు కాబట్టి ప్రజల సమస్యలను పత్రికలు ప్రచురించాలని ఆయన సూచిస్తూ, జర్నలిస్టుల బృందం అన్ని ప్రాంతాలకు వెళ్లి ప్రజల సమస్యలను పరిశీలించాలని శ్రీ రంగారెడ్డి సూచించారు. ప్రజలలో అసహనత్వం తొంగిపోయినప్పుడే సమైక్య రాష్ట్రంలో గాని, వేర్పాటు రాష్ట్రంలోగాని ప్రజలు సుఖంగా ఉంటారని శాసనసభాపతి అన్నారు.

విశాలాంధ్ర దినపత్రిక ఆవరణలో జరిగిన ఈ బహిరంగసభకు శ్రీ వై. వి. కృష్ణరావు అధ్యక్షత వహించారు. పార్టీ కార్యకర్తలు, పత్రికా ఉద్యోగులు ఉత్సవాల ఏర్పాట్లు మనంగా చేశారు. పోలీసులు, ఒక వ్యాను సి.ఆర్.పి. దళం సభ్యులూ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

సభకు శ్రీ రంగారెడ్డియేగాక, శ్రీ వన్నపచేవి వెంకట్రావు, ప్రముఖ కాంగ్రెసు నాయకులు, అనేకమంది పట్టణ వాణిజ్య ప్రముఖులు హాజరైనారు. సభలో శ్రీయుతులు రావి వారాయణరెడ్డి, వన్నపచేవి వెంకట్రావు, వీరం రాజశేఖరరెడ్డి, పుట్టుకూరి చంద్రశేఖరరావు, సీపీనటుడు నాగభూషణం, శ్రీమతి చిరంజీవిలికుమారి, దాసరి నాగభూషణం ప్రభృతులు ప్రసంగించారు.

విశాలాంధ్ర దినపత్రికకు శుభాకాంక్షలు పంపుతూ శ్రీయుతులు ఎం. చలపతిరావు, పంగ్రద రాజేశ్వరరావు, అప్పయ్యమినన్, భూపేష్ గుప్త, నార్ల వెంకటేశ్వరరావు, కేసవాడ గోపాలరెడ్డి, శివశెంక రాధాకృష్ణ, దేవుల పల్లి రామానుజారావు, వానిలాలగోపాలకృష్ణయ్య బుల్లెయ్య, శ్రీమతి అరుణాఆసఫీలి, ప్రభృతులు పంపిన సందేశాలను పత్రికా సంపాదకులు శ్రీ రాఘవాచారి చదివారు.

—:o:—

ఇత్కాల్ — మన్యాకాడ్‌ల మధ్య రెండు గూడ్సురైళ్ల ఢీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 : నేటి తెల్లవారు రూమున దక్షిణ మధ్య రైల్వేలోని వరంగల్—సికింద్రాబాద్ పీటర్ గేజి సెక్షన్‌లో ఇత్కాల్ మన్యాడ్ స్టేషనుల మధ్య రెండు గూడ్సు రైళ్లు ఢీకొని రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎవరూ గాయపడలేదు.

ఈ ప్రమాదం కారణంగా 553—554 నెంబరు సికింద్రాబాద్—భద్రాచలం ప్యాసింజర్ రైళ్లను గద్వాల్—కర్నూలు స్టేషన్ల మధ్య రద్దు చేశారు.

—:o:—

ఉభయ జర్మనీలకు సమితి సభ్యత్వం

న్యూయార్క్, జూన్ 23 : తూర్పు జర్మనీకు ఐక్య రాజ్యసమితిలో సభ్యత్వం లభించింది.

భద్రతా మండలిలోని సభ్యత్వ సంఘం సమావేశమై సభ్యత్వ మివ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

విజయవాడలో అగ్నిప్రమాదం

విజయవాడ, జూన్ 23 : నిన్న పురయం శ్రీనగర్‌లోని ఒక పెద్దపాక అగ్ని ప్రమాదానికిలోనై 7 కుటుంబాలు నిర్వాసితమైనాయి. ఒక కుంటుబీనుంది రవ్వలులేని యీ ప్రమాదానికి దారితీసింది అని భావిస్తున్నారు.

పట్టా ఇచ్చారు భూమి ఎక్కడుందో తెలియదు

విజయవాడ, జూన్ 23: బంగోలు జిల్లాలో పేదలకు భూమి పంపిణీ వ్యవహారాల గూర్చి శాసనసభాపతి శ్రీ రంగారెడ్డి నిన్న ఒక విచిత్ర ఉదంతం చెప్పారు.

ఆయన ఇటీవల తమ స్వంత జిల్లా (బంగోలు జిల్లా)లో పర్యటిస్తూ ఒక గ్రామం వెళ్లారట. ఇటీవల పేదలకు భూములు పంచిపెట్టబడిన కార్యక్రమంలో భూమి లభించిన ఒక వ్యక్తిని శ్రీ రంగారెడ్డికి పరిచయం చేయగా "ఏ భూమి ఎక్కడుందో? బాగా పాగు చేస్తున్నావా?" అనిఅడిగారట. "ఆ భూమి ఎక్కడుందో తెలియదు బాబూ" అని ఆ వ్యక్తి జవాబు చెప్పినప్పుడు ఆయన ఆశ్చర్య పోయారట.

లోగడ ఒక కార్యక్రమంలో శ్రీ రంగారెడ్డి స్వయంగా అందజేసిన భూమి పట్టా మటుకే ఆ పేద వ్యక్తి వద్ద ఉందట. భూమి ఎక్కడుందో ఇంతవరకు గ్రామాధికారులు చూపించే లేదని తెలియచెప్పినట్లు శ్రీ రంగారెడ్డి చెబుతూ ఇటువంటి పరిస్థితులను పత్రికలు నిశితంగా విమర్శించాలని అన్నారు.

జగ్‌జీవన్‌రామ్ రష్యా పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 23: రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ వచ్చే నెల 8 వ తేదీ నుంచి పదిరోజులపాటు రష్యాలో పర్యటిస్తారు. రక్షణమంత్రిగా శ్రీ జగ్‌జీవన్‌రామ్ విదేశ పర్యటన జరపడం ఇదే ప్రథమం: రష్యా రక్షణమంత్రితోను ఇతర ప్రభావ అధికారులతోను శ్రీ జగ్‌జీవన్‌రాం చర్చలు జరుపుతారు.

బందరు మిల్లర్లచే బియ్యం అమ్మకం, ధాన్యం కొనుగోలుబంద్

బందరు జూన్ 23 : బందరులో తెచ్చి వాటితోనే 24 బియ్యం మిల్లులు మొన్నటి నుండి బియ్యం అమ్మకాలు, ధాన్యం కొనుగోలు నిలిపి వేశాయి. ఇప్పుడు స్థానికంగా బియ్యం కొరకు ప్రజలు ఎగబడుతున్నారు. ఈ రెండు రోజులలో క్వింటాలుకు 25 రూపాయలు ఒక కిలోకు 25 పైసలు పెంచున ధర పెరిగింది. ఈ రేషను గూడా సోమవారం నుంచి బియ్యం లభించే అవకాశాలు లేవని ఇక్కడ అంతా భావిస్తున్నారు.

ప్రస్తుతం ధాన్యం బస్తా 75 కిలోలది 60 రూపాయల వంతున పశ్చిమ గోదావరి జిల్లావారు కొనుగోలు చేస్తున్నారు. బందరులో మిల్లర్లు ఉన్న బియ్యం నిల్వలు రాబోవు వారుగు మాసాలకు స్థానిక అవసరాలకుకూడా సరిపోవని అనుభవజ్ఞుల అంచనా —

ఈ విషయంపై మిల్లర్లలో ఆంధ్ర పత్రిక ప్రతినిధి చర్చించగా వారిలాచెప్పారు. బియ్యం అమ్మకం విషయంలో లోగడ కలెక్టర్లు స్థానిక అమ్మకాలకు పర్మిట్లు ఇచ్చే వారు ఇప్పటి కలెక్టరు ఆ పద్ధతిలో ఇవ్వడం జరగలేదు. ఇచ్చే పర్మిట్లు అయినా 48 గంటల వ్యవధినిర్ణయించి అందులో 99 శాతం విజయవాడ మీదనే ఇస్తున్నారు. గడచిన సంవత్సరాలలో స్థానిక అమ్మకాలకు ఇచ్చే వాటిలో పోలిస్తే ఇప్పుడు ఇచ్చేది బహుస్వల్పం. ఒకే ఆహార మండలం అయినా పశ్చిమ గోదావరి జిల్లాలోని కొత్త పద్ధతి కృష్ణాజిల్లాలో స్థానిక అవసరాల విషయంలో నిషేధాలు పెట్టడం జరుగుతున్నదని. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రస్తుతంవున్న ధరలతో ధాన్యం కొనుగోలు చేసిన ఈ కలెక్టరు మాకు సక్రమంగా ప్రోత్సాహం ఇస్తారని నమ్మకం కలుగనందున ఇందులో వచ్చే నష్టం భర్తీ చేసుకునే అవకాశం అవుపించనందున కొనుగోలు ఆపి వేయడం జరిగిందని మిల్లర్లు వివరించారు.

ఒకే మండలంలోని పశ్చిమగోదావరి జిల్లాలో మిల్లర్లకు ప్రోత్సాహం ఇస్తున్నందున వారు ధాన్యం కృష్ణాజిల్లా నుండి తరలించుకుపోవడం సాగుతున్నది. (స్వ.)

ఉత్తరంలో బాంబు ప్రేలుడు

గౌహతి, జూన్ 23 : తేజపూర్‌పోస్టాఫీసులో ఉత్తరంలోపెట్టబడిన బాంబు ప్రేలింది

గౌహతిలోని ఆర్. టి. సి కార్యాలయం వద్దగల తపాలాపెట్టెలో ఇలాంటి బాంబు ఒకటి వున్నట్లు కనుగొనబడింది.

ఈ రెండు లేఖలుదరాంగ్ జిల్లా డిప్యూటీ కమిషనర్‌కు వ్రాయబడినవి.

తేజపూర్‌లో పోస్టాఫీసులోని సార్టరు లేఖపై స్టాంపు వేసినప్పుడు లోపల వున్న బాంబు ప్రేలింది కాని ఈ సంఘటనలో ఎవరూ గాయపడలేదని దరాంగ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విలేకరులతో చెప్పారు గౌహతిలో లభించిన లేఖలోని బాంబును నిపుణులు పంపారు.



20 తేదీన ప్రపంచ బ్యాంకు ప్రతినిధి శ్రీ నీలరు. (ఎడమనుంచి 5వ వారు) మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ జాయింట్ కమిషనరు శ్రీ ప్రతాపరెడ్డి కుడినుంచి 6వ వారు, విజయవాడ విస్తృత పశు గణాభివృద్ధి ప్రాంతమును సందర్శించుటకు వచ్చినప్పుడు విమానాశ్రయమువద్ద స్థానిక పశుసంవర్ధకశాఖ అధికారులు స్వాగతము ఇచ్చినప్పటి దృశ్యము.

యువ పారిశ్రామిక వేత్తలకు నిబంధనల సడలింపు : పాయ్ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 : ప్రస్తుతం అమలులోవున్న లైసెన్సులు, పన్నుల విధానాలలో మార్పు రావాలనీ, యువ సాంకేతిక నిపుణులు స్వయంగా పరిశ్రమలు నెలకొల్పటానికి ప్రోత్సాహం యిచ్చేటట్లుగా యీ విధానాలలో మార్పులు తీసుకురావాలని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు పేర్కొన్నారు.

36లక్షల రూపాయల ఖర్చుతో ఉప్పల్‌లో నెలకొల్పబడిన డక్కాన్‌కాస్టింగ్ లిమిటెడ్ సంస్థకు నేటి ఉదయం ఆయన ప్రారంభోత్సవం చేశారు.

సాంకేతిక విద్యనభ్యసించిన యువకులు తమ స్వంత పరిశ్రమలు పెట్టుకొనదలిస్తే లైసెన్సులు పన్నుల విషయమై ప్రభుత్వ నిబంధనల వలన అనేక అడ్డంకులు కలుగుతున్నాయనీ, ఆర్థిక సహాయం సంస్థలుకూడా తగు సహాయం చేయటం లేదనీ, అందుచేత చివరికి వారు స్వంత పరిశ్రమలను స్థాపించే ప్రయత్నం విరమించు కుంటున్నారనీ కేంద్రమంత్రి అన్నారు.

ఈ యువ సాంకేతిక విద్యావంతులు పరిశ్రమలు స్థాపించేటప్పుడు తమ వాటా ధనం చెల్లించే విషయంలో సహాయం చేయటానికి మార్గాలు కనుగొనాలనీ, పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలలో సమాంతరంగా పీటపై పన్నులు వేయరాదనీ కూడా ఆయన అన్నారు.

బ్యాంకులు సాంకేతిక నిపుణులు పరిశ్రమల స్థాపించదలచినప్పుడు వారు వాటా ధనం చెల్లించాలనే నిబంధన విషయమై పట్టుబట్టకుండా మినహాయింపులు యివ్వాలని కూడా శ్రీ పాయ్ సూచించారు. కొద్ది పాటి భూమి వున్నవారికి ఆర్థిక సహాయ సంస్థలు ఋణాలిస్తున్నప్పుడు సాంకేతిక నిపుణులకు యీ సదుపాయం కలుగ జేయటానికి వెనుకాడనవసరం లేదని కూడాఆయన అన్నారు. దేశంలో ప్రకటించబడని గుప్త ధనం పుష్కలంతరకు జీవన వ్యయ సూచి పెరుగు తూనే వుంటుందని ఆయన హెచ్చరించారు.

అంతకుముందు డక్కాన్ సంస్థఅధ్యక్షుడు, రెవిన్యూ బోర్డు మొదటి సభ్యుడు అయిన శ్రీ ఎ. కృష్ణస్వామి స్వాగతోపన్యాసమిస్తూ యీ సంస్థ తయారు చేసే వస్తువులు రైల్వేలు, రక్షణ సంస్థలు, ట్రాక్టర్ పంట ఇంజనీరింగ్ సంస్థలలో వినియోగించ వచ్చునని అన్నారు. ఇప్పటికే యీ సంస్థకు 26 లక్షల రూపాయల ఆర్డర్లు వచ్చాయని అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. జి. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

తురకపాలెం హత్యకేసు

పోలీసు శాఖ కుక్కలచేత ఒకనిందితుని పట్టివేత: ఇద్దరి మృతదేహాల జాడ గుర్తింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 : ఇటీవల ఒంగోలు జిల్లాలో జరిగిన మూడు హత్యల కేసులో దర్యాప్తు చేస్తున్న అధికారులకు పోలీసుశాఖవారి కుక్కలు బాగా తోడ్పడినట్లు తెలుస్తున్నది.

ఇక్కడ నుంచి పంపబడ్డ పోలీసుశాఖ కుక్కలు, అంతవరకు జాడ తెలియని ఇద్దరు హతుల శవాలను, ఒక ఏటి గర్భంలోగుప్తంగా వుంచబడ్డవాటిని కనుగొనటం మాత్రమే కాకుండా, యీ కేసులోని నిందితుల్లో ఒకర్ని పసిగట్టి పట్టించగలిగినవి.

ఒంగోలుజిల్లా తురకపాలెంలో, గత మే 2న 30 మంది వ్యక్తులు కలసి, దారికాచి బి. వోలంరెడ్డి, కె. వెంకటరెడ్డి, కె. నరసారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులను హత్య చేసిన విషయం పాఠకులకు విదితమే.

స్థానిక పోలీసులు నరసారెడ్డి భౌతిక కాయాన్ని కనుగొనగలిగారు కాని మిగిలిన ఇద్దరు భౌతిక కాయాల జాడ తెలియలేదు.

ఇక్కడ నుంచి పోలీసుశాఖ కుక్కలను పంపాలని కోరటం జరగగా, పోలీసు ప్రధాన కార్యాలయం నుంచీ బిజిలీ, దాలీ అనే రెండు కుక్కలు తురకపాలెం పంపబడినవి.

బిజిలీకి రక్తంతో తడిసిన మన్ను, తదితర మామూలు వస్తువుల వాసన చూపించగా వారి పెట్టగా నరసారెడ్డి శవాన్ని పడవేసిన బావి వద్దకు వెళ్ళింది. దాలీ కూడా అదే విధంగా వెళ్ళింది.

మళ్ళీ నేరం జరిగిన చోటికి వాటిని తెచ్చి విడిచిపెడ్డగా వాటికి వాసన చూపటం జరిగింది. ఒకటి తరువాత ఒకటి ఆ రెండు కుక్కలూ కూడా అక్కడికి 5 మైళ్ళలోని చిలకలేరు నదీ గర్భం వద్దకు వెళ్ళినవి. వోలంరెడ్డి, వెంకటరెడ్డి శవాలు అందులోనే దాచిపెట్టారు.

తరువాత బిజిలీకి నెత్తురు మరకలైన గుడ్డలు వాసన చూపించి వదలి పెట్టగా హతుల మృత దేహాలను నిందితులు తీసుకుని వెళ్ళిన దిశగా వెళ్ళింది. దారిలో నది సమీపాన వున్న తాటతోపు ప్రవేశించి ఆ కుక్క, అక్కడ నిలబడివున్న చంద్రగిరి నాగిరెడ్డి అనే వ్యక్తి కుడిచేతిని పట్టుకున్నది.

దాలీకూడా అదే విధంగా వాసన చూపెట్ట వదలగా, బిజిలీ వెళ్ళిన మార్గానే అది కూడా వెళ్ళి, అదే వ్యక్తిని చూపెట్టింది. పోలీసులు చంద్రగిరి నాగిరెడ్డిని అరెస్టు చేశారు. మృతదేహాలను దాచటం విషయమై ఆ వ్యక్తి నిజం ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది.

—:o:—

బ్రిదాచలంలో సహకార బ్యాంకు భవనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 : భద్రాచలంలోని సహకార కేంద్ర బ్యాంకు శాఖకు రు. 50 వేల ఖర్చుతో నిర్మించిన కొత్త భవనానికి రాజమండ్రి సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కాంద్రు వీరన్న ప్రారంభోత్సవం జరిపారు. ఖమ్మం బ్యాంకు గిరిజనులు, రైతులు అవసరాలన్నిటినీ తీరుస్తోంది.

గమనిక

శనివారం 23వ తేదీ ఆంధ్రపత్రిక మొదటి పుట నాలుగవ కాలంలో ప్రచురించిన జస్టిస్ రూట్స్ జాతీయకరణ విషయంలో హైకోర్టు వార్తలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. చెన్నకేశవరెడ్డిగారి పేరు పొరపాటున శ్రీ పి. చంద్రశేఖరరెడ్డి అని ముద్రించబడినందుకు విచారిస్తున్నాము.

రెండవపుటలో రేవు కాలంలో మునిసిపల్ వార్త ఆంధ్ర పేరా ఆఖరువాక్యంలో ప్రకటనకు దారుణ వాతం అనుటకు బదులు దివిజకు దారి తీస్తు అని కూడా పొరపాటున ఎచి నందుకు విచారిస్తున్నాము. పాఠకులు గమనించగలరు. —సం.

మల్లారంలో 33 కి.వా. సబ్—స్టేషన్

శ్రీ నరేన్‌చే శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కరీంనగర్, జూన్ 23 : ప్రజల ప్రయోజనానికి వారి అభివృద్ధికి, ప్రభుత్వంమంజూరు చేస్తున్న పథకాలని సద్వినియోగం చేసుకోవలసిందిగా గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్.సి. నరేన్, నిన్న కరీంనగర్ జిల్లా పిరిగిళ్ళసమీప గ్రామం మల్లారంలో 33.కి.వా. సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన జరిపిన సందర్భంలో ఉద్బోధించారు.

ఈ సబ్—స్టేషన్ నిర్మాణానికి దాదాపు రు.7.62 లక్షల వ్యయం అగుతుంది. 30 గ్రామాలకి యీ పథకం వలన విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. సిరిసిల్ల తాలూకాకి సంబంధించి న్యూఢిల్లీలోని గ్రామీణవిద్యుదీకరణ సంస్థ మంజూరు చేసిన రెండు సబ్ స్టేషనులలో ఇది ఒక్కటి.

వచ్చే రెండేండ్లలో 173 గ్రామాలలో విద్యుదీకరణ జరిగే తాలూకా సిరిసిల్ల ఒక్కటే నని ఆ సందర్భంలో ప్రసంగించుతూ శ్రీ నరేన్ చెప్పదించారు.

ఈ పథకము క్రింద వ్యవసాయ అవసరాలకై 8600 బావులకీ, 10 వేల గృహ్యలకీ విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుందని ఆయన చెప్పారు.

సిరిసిల్ల విద్యుచ్ఛక్తి సహకార సంఘం క్రింద ఖాతరుయిన 130 గ్రామాలలో విద్యుదీకరణ జరిగింపని, జిల్లా కలెక్టరు శ్రీ పి. కె. శ్రీనివాసన్ చెప్పారు. విద్యుచ్ఛక్తి సూపరింటెండింగ్ ఇంజనీర్ వరంగల్లు, శ్రీ రెడ్డి, పథకం గురించిన వివరాలని విపులీకరించారు.

సర్పంచ్ శ్రీ మారయ్య, సమితి ప్రెసిడెంటు శ్రీ భగవంతరావు కూడా మాటలాడారు.

అంతరాయ ఆధిక తిగబడి వంగడాలని వారిక పరిపత్తనాలలో అన్న 11 మీటిలో అని శ్రీ నరేన్ పంపిణీ చేశారు.

ఐదవ ప్రణాళికాంతానికి విదేశీ సహాయం వినియోగానికి స్వస్తి

—ప్రధాని పునరుద్ఘాటన

కాల్గరీ, జూన్ 23 : ఐదవ పంచవర్ష ప్రణాళికాంతానికి నికర విదేశీ సహాయం ఆపసరం పూర్తిగా లేకుండా చేయగలమని భారత దేశం కృత నిశ్చయంతో ఉన్నదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు పునరుద్ఘాటించారు.

అయినప్పటికీ పాత ఋణాలను తీర్చుకొనవలసిన సమస్య ఇంకా ఉండనే ఉంటుందని, భారత్‌వంటి వర్ధమాన దేశాలను తమ వనరులను అభివృద్ధి చెందిన దేశాలకు బదిలీ చేయవలసి వచ్చేస్థితికి తీసుకు రాకూడదనీ శ్రీమతిగాంధి పార్లియమెంట్‌లో ఒక ప్రైవేటు టెలివిజన్ గోష్ఠిలో కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ తెల్పారు.

ఏది ఎలా ఉన్నా కెనడా సహాయాన్ని ఆమె మెచ్చుకుంటూ, భారతదేశంకెనడాతో తనఆర్థిక సంబంధాలను విస్తరింపజేసుకోవాలని, పరస్పరం ప్రయోజనకరమైన విధంగా వాణిజ్యాన్ని పెంపొందింప జేసుకోవాలని కోరుతున్నదన్నారు.

రసాయనిక ఎరువులు, న్యూస్ ప్రింట్, ఆర్థిక వ్యవస్థల్లో ఇతర ముఖ్యమైన రంగాలలో కెనడా సహాయం పొందాలని భారతదేశం కోరుతున్నదని శ్రీమతిగాంధి తెల్పారు.

కెనడా భారతదేశంలో నెలకొల్పిన అణు విద్యుత్ కేంద్రం, దండఘూరాదిగా తయారైనదని వీరు భావిస్తున్నారా ? భావిస్తే ఇంతటి విషయాలలో తొందరపడటం సవాదకరమని అనుకుంటున్నారా ? అని ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి శ్రీమతిగాంధిని ప్రశ్నించారు.

ప్రధానమంత్రి, ఇందుకు ప్రత్యుత్తరమిస్తూ, ఈ ప్రాజెక్టు ప్రయోజనకరమైనదిగా పరిణమించిందనీ, భారత దేశం విద్యుచ్ఛక్తి వనరులు దీనివల్ల వృద్ధి చెందినవనీ అన్నారు.

ప్రజలలో పెరుగుతున్న ఆశలను నెరవేర్చే యత్నంలో మితిమించిన తొందరపాటు అనేది ఉండకూడదని అంటూ, అభివృద్ధి కృషిలో కొన్ని ఆంచనాలను దాటివేసేందుకు అణు విద్యుచ్ఛక్తి భారతదేశానికి తోడ్పడ గలదని శ్రీమతిగాంధి తెల్పారు. 'తృణ ధాన్యాల వంగడాలను మెరుగు పరచుకునేందుకు, ఎక్కువ కాలం వాటిని నిల్వ చేయగలిగేందుకు, మందులు విద్యుదుత్పాన వంటి ఇతర శాంతియుత ప్రయోజనాలకు మేము అణుశక్తిని వినియోగించుకుంటున్నాము'' అని ఆమె వివరించారు.

ప్రశ్న : భారత—సోవియెట్ సంబంధాల పెరుగుదలవల్ల భారత్ ఆంతరంగిక రాజకీయాలు దెబ్బతిన్నాయా ?

శ్రీమతిగాంధిప్రత్యుత్తరమిస్తూ అది నిజం కాదన్నారు. ఇతర దేశాలతో మైత్రి, సహకారంవల్ల ఆంతరంగికంగాగాని, విదేశీ వ్యవహారాలలోగాని భారతదేశం స్వాతంత్ర్యానికి, లేదా యుక్త నిర్ణయాలకు, కార్యాచరణకు ఎలాంటి అవరోధం కలుగలేదన్నారు.

తృతీయ ప్రపంచం (నిబంధ రాజ్యాలు) గూర్చి పాశ్చాత్య రాజ్యాలకు వాస్తవికమైన అవగాహన ఏర్పడిందా ? అని ప్రశ్నించగా, ఉన్నది ఒక్క ప్రపంచం మాత్రమేనని తాము విశ్వసిస్తున్నామని, అనేక ప్రపంచాలు ఉన్నాయని అనుకోవడం గంద్రగోళానికి దారితీస్తుందనీ శ్రీమతి అన్నారు.

"దురదృష్టవశాత్తు చాలా పాశ్చాత్య రాజ్యాలు అన్ని సమస్యలను ప్రాపంచికదృష్టితో చూస్తున్నాయి.'' అని కూడా ఆమె అన్నారు.

శ్రీమతి గాంధి నిన్న మాంట్రియల్‌లో ఆగినప్పుడు ట్రుడెక్ ప్రధాని శ్రీ రాబర్ట్ బవు రస్సాను, మాంట్రియల్ మేయర్ శ్రీ జాన్ డ్రాపీని కలుసుకున్నారు. నగరంలో ఆసక్తి దాయకమైన అనేకస్థలాలను సందర్శించారు. ఎక్స్‌పో— 67 స్థలంలో 'మానవుడు, అతని ప్రపంచం'' అన్న ఎగ్జిబిషన్ తిలకించి, శ్రీమతిగాంధి మాంట్రియల్ నుంచి 35 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరి వెళ్ళారు.

సిటీహాల్ వద్ద శ్రీ డ్రాపీ, మాంట్రియల్ అర్బన్ కమ్యూనిటీ కౌన్సిల్ సభ్యులు శ్రీమతి గాంధికి స్వాగతం చెప్పారు. ఆమె అత్యాధిక పుస్తకంలో వంతకం చేశారు. కెనడా ప్రకృతి చిత్రాలు గల రెండు పెయింటింగులు ఆమెకు బహూకరించబడ్డాయి.

తెలంగాణాలో పశుగణాభివృద్ధికి సహాయం : ప్రపంచబ్యాంకు ప్రతినిధి చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 : ప్రపంచ బ్యాంకు ప్రతినిధి శ్రీ నైలర్ తెలంగాణాలో సాంద్రపశుగణాభివృద్ధి బ్లాకు ప్రాంతం సందర్శించి పశుగణాభివృద్ధి పథకానికి ప్రపంచబ్యాంకు సహాయం పై రాష్ట్ర పశుగణాభివృద్ధిశాఖ డైరెక్టర్ డాక్టర్ బి. ఎ. పిరాజితో చర్చలు జరిపారు.

జూన్ 19న ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ నైలర్ భోనగిరి ప్రాంతం సందర్శించి, రోజుకు 5 నుంచి 8 లీటర్ల పాలు యిచ్చే ఆవులను చూశారు. హైదరాబాద్ పాలప్రాజెక్టునుకూడా ఆయన సందర్శించారు.

తెలంగాణాలో సాంద్రపశుగణాభివృద్ధి కార్యక్రమం అధికారి డాక్టర్ ఎం. ఎ. ఖాన్ ఈ కార్యక్రమాన్ని గురించి వివరించారు.

తెలంగాణాలో సాంద్ర పశుగణాభివృద్ధి పథకానికి ఋణసహాయం కార్యక్రమం ఖరారు చేసేందుకు త్వరలో ప్రపంచ బ్యాంకు బృందం రాగలదని శ్రీ నైలర్ తెలిపారు.

27న సమైక్యవాద ఎం.ఎల్.ఏ.లసమావేశం

హైదరాబాద్, జూన్ 23 : సమైక్యవాదులైన శాసన సభ్యులందరూ జూన్ 27వ తేదీకి హైదరాబాద్ రావలసిందిగా శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకులు శ్రీ పి. వి. నరసింహారావు ప్రేరణపై కాంగ్రెస్ పక్ష కార్యదర్శి శ్రీమజ్జి తులసీదాసు లేఖలు వ్రాశారు.

జూన్ 30వ తేదీన కేంద్ర మంత్రులు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కె. సి. పంత్ మధ్య స్పందువల్ల ఆలోపల ఇష్టాగోష్ఠి సంప్రదింపులు చేసుకోవడానికి రావలసిందిగా ఈ ఆహ్వానాలు, శాసనసభ్యులకు వెళ్లాయి. సమావేశస్థలము, సమయము ఇంకా నిర్ధారణ కావలసి ఉన్నట్లు తెలుస్తున్నది. అంతర్గతంగా సమైక్యవాదులమనుకొనేటటువంటి కొందరు ప్రత్యేకవాదులకు కూడా ఈ ఆహ్వానాలు పంపించారు. ఈ సమావేశం రెండు మూడు రోజులు జరుగుతుంది.

కడుపు సరిగ్గాలేదా?

వాయువు? కడుపులో అమ్లము? గుండెల్లో మంట? అజీర్ణము?

2 రెన్నీ నమలండి, సత్వరం కడుపులో హాయిగా వుంటుంది

ఏవర్ఫరమెంటు రుచిగల రెన్నీ దగ్గర వుంచుకోండి

ncm/ni/7 tal

మీకు డబ్బు అవసరముగా

* మీ నీటిపారుదల వసతులు ఆధునికం చేయుటకు
* మెకానికల్ పర్టిలైజర్లు మరియు అభివృద్ధి విత్తనాలు పొందుటకు
* మీ వ్యవసాయ విధానమును, ట్రాక్టర్లు— పవర్ టిల్లర్లు మరియు ఇతర ఆధునిక పరికరాలతో ప్రవేశపెట్టుటకు, పాడిపశువుల పెంపకము
* మీ వ్యవసాయ విధానములను పాడిపశువుల పెంపకము, కోళ్ళ పెంపకం, తేటల పెంపకం లేక చేపల పెంపకం వంటివి పెంపొందించుటకు
* పౌల్ట్రీపెంపింగు, మార్కెట్‌యార్డు వగైరావంటి మార్కెటింగు వసతులను అభివృద్ధి పరచుటకు, మరియు కోల్డు— స్టోరేజీలు, రవాణా వగైరాల వంటి మార్కెటు సర్వీసుల అభివృద్ధికి కావలసివున్నదా?

మీ వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధి చేయండి

బ్యాంకు ఆఫ్ ఇండియా మీ ఫారమును ఆధునికం చేయుటకు మరియు మీ ఉత్పత్తి అధికం చేయుటకు మీకు సహాయపడు అవకాశమును ఆనందంతో అవ్వానిస్తుంది.

మీకు బ్యాంకు ఆఫ్ ఇండియా సహాయపడగలదు.

మా వద్దకు రండి మనము కలిసి మన జాతీయాభివృద్ధికి కృషిచేద్దాము.

BAAS/B/152

ఆంధ్ర సమస్యపై ప్రజల భావం : శ్రీ రఘురామయ్య అనుభవాలు

గుంటూరు, జూన్ 23 : తామెళ్ళడికీ వెళ్ళినా అక్కడి ప్రజలలో అధిక సంఖ్యలు ఆంధ్ర సమస్య సత్వరం అందరికీ గౌరవ ప్రదమైన రీతిలో పరిష్కారం కావాలి దానిమీద్నున్నట్లు, తాము వారం రోజులపాటు గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలో చేసిన పర్యటనలో స్పష్టమైనదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య నిన్న పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

అభివృద్ధి పథకాలు శీఘ్రంగా అమలు కావాలని కూడా ప్రజలు తొందర పడుతున్నారన్నారు. ప్రజలకు ప్రధాని పట్ల విశ్వాసం ఉన్నదనీ, ఆంధ్ర సమస్యకు సత్వర పరిష్కారం కనుగొనడంలో సహకారం చేయడమే గాక, పార్లమెంటు కార్యక్రమాలకు తగ్గ అమలు చేయగలరని కూడా ప్రజలు ఆశిస్తున్నారన్నారు. ప్రకాశ్యమ్య పంచ్రదాయా అని అనుగుణంగా ఈ సమస్య పరిష్కారాన్ని కనుగొనే బాధ్యతను ఆమె రాష్ట్ర నాయకులకు వదలి వేయడం పట్ల కూడా ప్రజలు హర్షం తెలిపారన్నారు.

గుడివాడఆస్పత్రిలోబెట్ పేషెంట్ వార్డుకువి. కె.రావుప్రారంభోత్సవం

("పక్షీయ విలేఖరి")

గుడివాడ, జూ

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. జ్యేష్ఠ బ. అష్టమి 1973వ సం. జూన్ 24 ఆదివారం ఆది: బహుళ అష్టమి: వ. 12.52 ఉత్తరాభాద్ర: వ. 3.35, వర్జ్యం: లే. 3.16 మొదలు 4.49 వరకు.

1973వ సం. జూన్ 25 సోమవారం సౌమ్య: బహుళ నవమి: వ. 11.35, రాత్రి వ. 2.57, వర్జ్యం: లేదు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము లన రానంబులు దా
నొరులకు నవి సేయకుమీ
పరాయణము పరమధర్మపథులకెల్లన్
(సుభాషితములు)

శ్రీ ప్రమాదినామ సం. జ్యేష్ఠ బ. అష్టమి:
ఆదివారం

పాత పద్ధతులే మేలయినవా?

---:o:---

ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లోని పంత్‌నగర్ విశ్వవిద్యాలయం వారు తమ ప్రాంతంలో వ్యవసాయానికి సంబంధించిన ఒక పరిశోధనని జరిపారు. "ధేరాయి" ప్రాంతంలో ఒక పెద్ద రైతు "ఆధునిక" వ్యవసాయ పద్ధతులకన్నా 'పాత'రకమే లాభకరంగా ఉన్నాయని స్వానుభవంమీద తెలుసుకున్నట్లు ప్రకటించారు. విశ్వవిద్యాలయంవారు ఆయనచెప్పిన దానివంతా తనికీచేసి కొన్ని వివరాలు వెలువరించారు. ఆ రైతు ఒకప్పుడు తన తొమ్మిది వందల యాభయి ఎకరాల పొలాన్ని పద మూడు ట్రాక్టర్లతో సాగుబడి చేసేవారు. ఆయన వాటిని అమ్మివేసి వలభయి ఏడు జతల విడ్లని కొన్నారు. వీటి వాడకంవలన ఆయన అనవసరమనిపించి సగం పొలం దాకా విక్రయించారు. ట్రాక్టరుమీద ఎకరానికి రెండు వందల ఇరవై రూపాయల చిల్లర పెట్టుబడి అయితే ఎకరానికి నిద్దుకి మాటబక్క రూపాయల చిల్లర పెట్టుబడి అయింది. ఇక వాడకం ఖర్చులుచూస్తే ట్రాక్టరుకి ఎకరానికి తొంభయి ఎనిమిది రూపాయల చిల్లర, జత ఎడ్లకి ఎకరానికి యాభయి అయిదు రూపాయల చిల్లర అయ్యాయి. ఎడ్ల వాడకం వలన ఉద్యోగావకాశాలు సుమారు రెండువందల డెబ్బయి శాతం పెరిగాయి.

ఈ పొలం యజమానివద్ద అరువందల పశువులదాకాఉన్నాయి. ఇన్ని పశువులుఉండటంచేత ఆయన ఎరువుల కొరత కొంత తగ్గింది. ఏటా కొన్నిటిని అమ్మి లాభం చెయ్యగలుగుతున్నారు. పాల వ్యాపారంకూడా అభివృద్ధి అయింది. ఆయన 'గొట్టపు'బావులని వదులుకొని 'పాతాల గంగ'నే ఉపయోగించుకుంటున్నారు. ఆయనకి నీటి కొరతలేదు. పయిగా పక్క పొలాలవారికి వీరు ఉచితంగా ఇవ్వగలుగుతున్నారు. ఆయన తన బావులని 'మామూలు' కూలీలచేత తవ్వించుకొని ఒక్కొక్క దానికీ సుమారు పద్నాలుగువేల రూపాయలు వెచ్చించారు. వక్కనే కొందరు యంత్రాలని వాడి, ఒక బావికి వలభయి అరువేల రూపాయలు ఖర్చు చెయ్యకలసి వచ్చింది. 'పాత' పద్ధతులని వాడటం వలన నష్టంరాదని తెలుసుకున్న వ్యక్తి ఈయన ఒకరే అయి ఉండరు. పరిశ్రమలలో చిన్న కర్మాగారాలకి ఏ విధంగా ప్రాముఖ్యత ఇస్తున్నారో అదే విధంగా వ్యవసాయంలోనూ దేశంలోని పరిస్థితులకి తగిన దోహదాలని కల్పించటానికి వ్రణాళికలని తయారుచేసే పాలకవర్గం వారు కృషిచెయ్యటం మంచిది. బాంకులు జాతీయం అయిన తరువాత వ్యవసాయానికి ఋణాలు అంతగా పెరుగలేదని రిజర్వుబాంకు నివేదిక తెలుపుతోంది. ఎరువుల ఉత్పత్తి విషయంలో ప్రభుత్వం విధానాలు విఫలం అయ్యాయనే అనాలి. చెయినాలో ఇటువంటి సమస్యలని సరికొత్త దృష్టితో పరిశీలిస్తున్నారని కొందరంటారు. పారిశ్రామికోత్పత్తి బాగా అభివృద్ధి చెందిన దేశాలలో ప్రయోజనకరంగాఉండే పద్ధతులు కొన్ని వెనుకబడిన దేశాల పరిస్థితులకి అంతగా పనికి రాకపోవచ్చు.

ఎలాగైనా రాష్ట్ర సమగ్రత కాపాడాలి

కేంద్రమంత్రి రఘునాథరెడ్డి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23: సర్దుబాట్లు చేసుకోవచ్చు గనుక ఏ విధంగానైనా సరే ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడుకోవాలని, కేంద్ర ప్రభుత్వ కార్మిక పునరావాస శాఖల సహాయమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఉద్ఘాటించారు.

స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంలో శ్రీ రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ, ఆంధ్ర సమస్యకు ఎటువంటి పరిష్కారాన్ని రూపొందించినా, అది ఆంధ్రప్రదేశ్ సమగ్రతను కాపాడగలిగేదిగా ఉండాలని అన్నారు. తనకు తానై ఏ విధమైన పరిష్కారాన్ని సూచించడంలేదని, ఆంధ్ర సమస్యకు రూపొందే పరిష్కార పథకం ఉభయ ప్రాంతాల ప్రజల ఆశయాలను కోర్కెలను నెరవేర్చగలదనే తాను ఆశిస్తున్నానని శ్రీరఘునాథరెడ్డి చెప్పారు.

దేశంలో సోషలిస్టు శక్తులన్నీ సమీకృతమై ప్రభుత్వం తలపెట్టిన అభ్యుదయ కార్యక్రమాలు జయప్రద మయ్యేట్టు మాడాలని ఆయన కోరారు.

వస్తుత పరిస్థితి, సోషలిజంలో నమ్మకం గల అన్నివామపక్షాలకు పరీక్షవంటిదని, అభ్యుదయ సంస్కరణలు అమలు కాకుండా చేయాలని అభివృద్ధిని నిరోధక మితవాద శక్తులు చేస్తున్న ప్రయత్నాలను సమర్థించాలని ఆయన హెచ్చరించారు.

"సోషలిస్టు శక్తులు గనుక ఏకం కాలేకపోతే దేశాన్ని తప్పుత్రోవ పట్టించాలని చూచే అభివృద్ధి నిరోధక శక్తులకుమంచి అవకాశం లభించి వాటిది పైచేయి కాగలదని కూడా శ్రీ రఘునాథరెడ్డి స్పష్టం చేశారు.

ప్రభుత్వం తలపెట్టిన అభ్యుదయ సంస్కరణలను సరిగా ప్రజలకు తెలుపాలని సోషలిస్టు శక్తుల సమైక్యతకు దోహదం చేయాలని పత్రికా రచయితలను మంత్రి కోరారు. కొన్ని అభివృద్ధి నిరోధక శక్తులు పరకాయ ప్రవేశంలు, కాంగ్రెస్‌లో చొరబడటానికి ప్రయత్నిస్తున్నాయని, ఈ ప్రయత్నాలను అరికట్టకపోతే కాంగ్రెస్ ఉనికికే ప్రమాదం వాటిల్లగలదని శ్రీరఘునాథరెడ్డి హెచ్చరించారు.

వర్కింగ్ జర్నలిస్టుల విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని, మూడవ వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించే విషయమై ప్రభుత్వం ఒకనిర్ణయం తీసుకోగలమని మంత్రి ప్రకటించారు. వర్కింగ్ జర్నలిస్టులు ఇప్పటికన్నా ఎక్కువగా స్వతంత్రంగా వ్యవహరించాలని సలహా ఇచ్చారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ సి. హరిప్రాణతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ బి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

స్కైలాబ్ వ్యోమగాములు భువికి పునరాగమనం: ఇద్దరికినుస్తీ

హెూస్టన్, (టెక్సాస్) జూన్ 23: రోదసిలో 28 రోజులు గడిపిన అనంతరం నిన్న భూమి మీదకు తిరిగివచ్చిన ముగ్గురు స్కైలాబ్ రోదసీ యాత్రికులలో ఇద్దరు చాలా బలహీనంగా ఎూరారని వైద్యులు చెప్పారు.

స్పేస్‌షిప్, టోస్పేస్ నెర్వెస్‌లు "తల దిమ్ము"తో బాధపడుతున్నారని వారు తెలిపారు.

ఇది అసాధారణమైన పరిణామమని వారు అన్నారు. అయితే రోదసీయాత్రికత్రయం వాయకుడు కార్నాడ్‌లో ఈ లక్షణాలేవీ కన్పించడంలేదని చెప్పారు.

"విజయనగరం జిల్లా" ఏర్పాటు ఆవశ్యకత

నేటి విశాఖ, శ్రీకాకుళం జిల్లాల మధ్య ఇమిడి చితికి పోతున్న విజయనగరం భవిష్యం మార్చుటకుగాను, విజయనగరం జిల్లా ఏర్పాటు ఆవశ్యకత చాలకాలం క్రిందనాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళికి విజయనగరం ప్రముఖులు తెలియ జేయడం, అందుకు తగిన చర్య తీసికొంటామని వారనడం జరిగింది.

ప్రకటనలు:— పిమ్మట ఆంధ్రరాష్ట్ర మేర్పడిన క్రొత్తలో విజయనగరం రాజా శ్రీ పి.వి.జి. రాజుగారి సంధాలో మార్పు వస్తే, విజయనగరం జిల్లా ఏర్పాటుకు అవకాశం ఉంటుందని శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు, విజయనగరంలో జరిగిన బహిరంగ సభలో తెలియ జేశారు. కాలక్రమేణ రాజావారు కాంగ్రెసులో చేరడం, మంత్రి పదవులు చేపట్టడం జరిగింది. అయితే విజయనగరం పరిస్థితిలో మార్పులేదు.

కొంత కాలానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి 1964 జూలై 30వ తేదీన జరిగిన బహిరంగ సభలో విజయనగరంజిల్లా తప్పక ఏర్పడుతుందని నొక్కి వక్కాణించారు. వారి వాయాలో ఒంగోలు జిల్లా ఏర్పాటు సునాయాసంగా జరిగింది. విజయనగరం జిల్లా ఏర్పాటు మరొకసారి కాలప్రవాహంలో కొట్టుకు పోయింది.

విజ్ఞాపనలు:— విజయనగరం పురపాలక సంఘం, వాణిజ్య మండలి, ఈ ప్రాంతాల శాసన సభ్యులు పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా పెద్దదయిన విశాఖపట్నం జిల్లాను విభజించాలని ఎన్నో పర్యాయములు తీర్మానములు, విజ్ఞాపనలద్వారా తెలియ జేయడం జరిగింది.

ఇబ్బందులు:— ప్రస్తుత శ్రీకాకుళం జిల్లాలోని బొబ్బిలి, పాలూరు, పార్వతీపురం ప్రాంత ప్రజలు శ్రీకాకుళంకు రాక పోకలు సాగించడానికి జిల్లా కేంద్రం శ్రీకాకుళానికి సరాసరి రైలు మార్గంలేదు. బస్సులు మాత్రమే ఆధారం.

సమితులు ఏర్పాటు చేశాక, పరిసర ప్రదేశాలు పట్టణంలో కలిపి, పట్టణాన్ని విస్తృత పరచాలన్న ఏ నాడో చేసిన పుర పాలక సంఘం తీర్మానం చెదపురుగులకు అంకితమయి పోయింది. ఫలితం పది సం

నూతి నారాయణరావు

వత్సరాల కోసారి జనాభా లెక్కలు ప్రభుత్వం తయారు చేస్తున్నా, జనాభా ఎప్పుడూ లక్షకులోపే ఉంటుంది. కంటోన్‌మెంట్ అనాదిగ ఉండుటచే విజయనగరం నీటి ఆవే పేరు మాత్రం చిరస్థాయిగ ఉంది.

అవకాశాలు:— విజయనగరం రెవిన్యూ డివిజన్ మొదట నుండే ఉంది. భూమి బాగాలకు, భవనాలకు వెతుక నవసరంలేదు. కాస్త శ్రద్ధ వహిస్తే మంచి నీటి నదు పాయానికి లోటులేదు. వాల్తేరు వరకు జంట రైలు మార్గం. కలకత్తా—మద్రాస్ జంట రైలుమార్గం పథకంలో ప్రత్యేక మంగా వేయబడింది. ఏజన్సీ ప్రాంతాలకు వ్యాపార దృష్ట్యా విజయనగరం కేంద్రం.

నేటి శ్రీకాకుళం— విశాఖపట్నం జిల్లాలోని బొబ్బిలి, పాలూరు, పార్వతీపురం, చీపురుపల్లి, శృంగవరపుకోట, భీమునిపట్నం, విజయనగరం తాలూకాలతో విజయనగరం కేంద్రంగా విజయనగరం జిల్లా ఏర్పడితే ఈ ప్రాంతాలన్ని అభివృద్ధి చెందడానికి అవకాశముంది.

విద్యల నగరం:— విజయనగరం విద్యల నగరం. శత వత్సరములు వీనాడో నిండిన మహారాజా ఆర్ట్సు, సైన్సు కళాశాల, సంస్కృత కళాశాలలతో బాటు, సంగీత కళాశాల, స్త్రీల కళాశాల దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి. ఉపాధ్యాయులకు బి. ఇడి శిక్షణ 1950లో ప్రారంభించబడింది.

పురపాలక సంఘం:— పురపాలక సంఘానికి ప్రత్యేక భవనంలేదు. ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించబడిన ప్రథమ పురపాలక సంఘం ఇదే అంటారు. 1861లో ప్రజాసౌకర్యాలకై పెద్దలచే పట్టణంలో ఏర్పడిన చిన్న సంఘం. క్రమక్రమంగా 1865లో పురపాలక సంఘమయింది. అందువలన ఈ పురపాలక సంఘానికి వంద సంవత్సరాలు నిండి పోయాయి. ప్రస్తుతం 27 వార్డులతో ఉన్న ఫస్టు క్లాసు మ్యునిసిపాలిటి ఇది. ప్రాచీన, నవీన సంస్కృతులను భారతీయ భాషల ద్వారా వ్యాప్తి చేయ ప్రాచ్య, పాశ్చాత్య దేశాల సమ్మేళనకు 1924లో "శ్రీభారతీ తీర్థ" జాతీయ, అంతర్జాతీయ విద్యా సంస్థ నెలకొల్పబడింది.

ప్రజాభిప్రాయం:— పంచవర్ష ప్రణాళికల లక్ష్యం నెరవేరుటకు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, విశాఖపట్నం పారిశ్రామిక కేంద్రంగా వెలుగొందడానికి, పరిపాలనా సౌలభ్యమునకు విజయనగరం జిల్లా వెంటనే ఏర్పడవలసిన అవసరం ఎంతో ఉంది. 1967లో ఒంగోలు, విజయనగరం జిల్లాల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపించింది. దరిమిలా ఎన్నికల ముందు బహిరంగ సభలలో ప్రకటనలు జరగడం ఒక అలవాటయింది. ఒంగోలు జిల్లా మాత్రం ఏర్పడింది. విజయనగరం ప్రాంతంలో ప్రజలు, శాసన సభ్యులు, పురపాలక సంఘం, తదితర సంస్థలు ఎన్ని విధాలుగా ప్రజాభిప్రాయాన్ని తెలియజేసినా, రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిని పెట్టడం జరిగింది.

రాష్ట్రపతిపాలనలోనైనా రాష్ట్ర ప్రభుత్వం, ఈ విషయానికి ప్రాధాన్యమిచ్చి విజయనగరం జిల్లా ఏర్పరచి, ప్రజాభిప్రాయానికి, మన ప్రజాస్వామ్యంలో తగిన విలువ ఇస్తుందని ఊహించడం సముచితం. ప్రత్యేక జిల్లా ఏర్పడే వరకు విజయనగరం అభివృద్ధి చెందదు. ఈ ప్రాంత ప్రజల ఈతిబాధలు యథాతథంగా నిలిచిపోతాయి.

ప్రభుత్వము ధరలను అదుపులో వుంచాలి

ఆర్యా, ప్రజలు ఎన్నో కోరికలు కోరుతారు. ప్రజలు కోరే ప్రతి కోర్కెను ప్రభుత్వం తీర్చదు. తీర్చలేదు. కాని వారు కోరే అతిసామాన్య కోర్కెనయినా తీర్చవచ్చునుకదా. ఇంతకూ జనులు కోరేదేమిటి? నిత్యజీవితావసరాలయిన ఆహార ధాన్యాల ధరలనుతగ్గించమని. ఈ కోర్కె అనవసరమైనదని ఎవ్వరూ అనరేరు. పెరిగిపోతున్న ఆహార వస్తువుల ధరలను అదుపులో పెట్టి, అతి సామాన్య ప్రజానీకాన్ని అదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఈ ధరల పెరుగుదల దేశమంతటా వున్నది. ఏ ప్రాంతానికో, ఏరాష్ట్రానికో, ఏకొద్దిమంది ప్రజలకో పరిమితం కాలేదు. దేశంలోని ప్రజలందరినీ, యీ అధిక ధరలభూతం పీడిస్తున్నది. అందుకే ప్రజలకోసం ఏర్పడిన యీ ప్రజాప్రభుత్వం, ప్రజలు ఎదుర్కొంటున్న యీ విపరీత సమస్యని పరిష్కరించి, దేశంలోని ప్రజానీకాన్ని ఆదుకోవాలి. ఆహారధాన్యాల ధరలను అదుపులోవుంచి, సర్వసామాన్య ప్రజానీకం జీవనమార్గం కనీసం ఆహారం విషయంలో నయినా సుఖతరం చేయాలి. 'కరువుభత్యం మాకు పెంచక్కర్లేదు. కరువును లేకుండ చేస్తే చాలు' అని వుద్యోగులు కోరటం ఎంతైనా సమంజసం. ఉద్యోగికి రు. 10 లు కరువుభత్యం పెంచితే లాభం ఏమిటి? అంతకి రెండు రెట్లు బియ్యం, పప్పుదినుసులు, మానె వగైరా దిననరుకుల రేట్లు పెరిగిపోతుంటే. అందుకే ధరలను అదుపులో వుంచాలి ప్రభుత్వం. ధరల పెరుగుదలకి ఒక పరిమితి అంటూ ఏర్పరచాలి. నిత్యజీవితావసరమైన యీ ఆహార దినుసులు సామాన్య ప్రజానీకానికి కూడ అందుబాటులో వుండాలి. ప్రభుత్వం సత్వరం యిందుకోసం కృషి చేయాలి. ఇదే ప్రస్తుత ప్రభుత్వ కర్తవ్యము.

కుమారి దారా లక్ష్మీకామాక్షి
శ్రీ దారా సోమరాజు, ఆఫీసర్,
స్టేట్ బ్యాంకుఆఫ్ ఇండియా,
విజయనగరం—2.

నిడదవోలు-హైదరాబాద్, భద్రాచలం నర్సీసు

ఆర్యా! నిడదవోలు నుండి భద్రాచలం, హైదరాబాదులకు ఆర్.టి.సి. బస్సు సర్వీసును ప్రారంభించవలసినదిగా నిడదవోలు పట్టణ కాంగ్రెసు సంఘము ప్రభుత్వమువారికి విన్నవించుట హర్షణీయము.

నడకరు బస్సు సర్వీసును నిడదవోలు, యర్నగూడెం, యాదవోలు, కొయ్యలగూడెంల మీదుగా నడుపవలెనని ప్రభుత్వమువారికి నేను మనవి చేసికొనుచున్నాను. నిడదవోలు నుండి హైదరాబాదుకుగాని, భద్రాచలమునకుగాని ఈ మార్గమే దగ్గర మార్గము, లాభదాయికము కాగలదు. ఇందులకు తొలిచర్యగా ప్రభుత్వము వారు యర్నగూడెము నుండి పొంగుటూరు వరకు గల 10 మైళ్ళ మెటల్ రోడ్డును తారురోడ్డుగా మార్చుటగాని, దానినే దృఢతరము చేయుటగాని చేసి, ఇంకను చాల బస్‌సర్వీసులను ఉదా:— నిడదవోలు—పోలవరం, నిడదవోలు—జంగారెడ్డి గూడెం, నిడదవోలు— చింతలపూడి, మున్నగు వానిని నిర్వహింపవలసినదిగా నా మనవి. ఇట్లు చేసినచో మొట్టు ప్రాంత ప్రజలకెంతయో లాభదాయకము.

వెలిచర్ల సత్యనారప్రసాద్,
యాదవోలు, పోస్టు,
ప. గో. జిల్లా.

మా జిల్లా పరిస్థితులు

ఆర్యా, మనరాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణా లోని కరువు పరిస్థితులకు నిలయమైన జిల్లాలలో మహబూబ్‌నగర్ జిల్లా ఒక టి. మా జిల్లాలో 12 తాలూకాలు కలవు. కాని వాటిలో ఒక్క తాలూకా కూడా సస్యశ్యామలంగా లేదు. కారణం మా జిల్లాలో రాజకీయాలు. ఈ జిల్లాలో ప్రతి తాలూకా, ప్రతిగ్రామానికి పోటీదారులు వున్నారు. ఒకరు బాగుచేయాలని తాపత్రయ పడితె, వేరొకరు దానికి విరుద్ధంగా వుండి, ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఇది మాజిల్లాలోనే కాకుండా ప్రతి జిల్లాలోను ఇటువంటి 'మత్స్యనీతి' ఉంది. ఇలా అన్ని ప్రాంతాలలో ఉండబట్టె దేశం స్వార్థపరుల చేతులలో చిక్కుకుంది. ఈ నాయకులు ఎన్నికలసందర్భాన మా ప్రాంతాలకు వచ్చి అనేక హామీలద్వారా, 'వోట్లకోసం' ప్రజలను మెప్పించి అధికారాన్ని చేజిక్కించుకున్నారు. ఆ హామీలు ఇంత వరకు నెరవేర్చబడలేదు.

మా జిల్లాలో రాష్ట్రపతి పాలన తర్వాత ప్రజల పరిస్థితి కొద్దిగా మెరుగుపడింది. ముఖ్యంగా మా 'షాద్‌నగర్' తాలూకాలో ఎన్నో సంవత్సరములుగా కలలు గంటున్న కుళాయిలే కాక, బోరింగులు కూడా ఏర్పరచబడినవి. ఇలాగే రాష్ట్రపతి పాలన కొన్ని సంవత్సరాలు అమలులో వుంటె మాజిల్లాయేకాక దేశంలోని అన్ని జిల్లాలు బాగుపడుతాయి. కనుక ప్రతిరాష్ట్రంలో శాసన సభలను రద్దు చేసి, రాష్ట్రపతి పాలనను ప్రవేశపెడితె దేశం, సస్యశ్యామలంగా, నిత్య కల్యాణం పచ్చతోరణంగా వుంటుంది. కావున మేకతోలు కప్పుకున్న పులిలాటి స్వార్థపరులైన రాజకీయ నాయకుల ప్రక్కలో బల్లెం లాగా గూడచారులను నియమించి వారి ఆటలు సాగనియకుండా, నిజరూపాలను బయట పెడితే దేశం తొందరలో అభివృద్ధి చెందుతుంది. ఇటువంటి ప్రయత్నాలను ప్రభుత్వము తొందరలో చేపట్టగలదని ఆశిస్తూ...

కంకొండ గోపాల్ గుప్త,
పోమాన పరమేశ్వర్
కె. రాంచంద్రయ్యనన్స్
జనరల్ మర్చంట్స్ అండ్ కమీషన్,
ఏజంట్స్, పెట్రోల్ బంక్‌దగ్గర,
షాద్‌నగర్ (తా) మహబూబ్‌నగర్ (జి.)

విద్యార్థుల కోరిక

ఆర్యా, తెలంగాణా, ఆంధ్రవిద్యార్థుల ఆందోళనను పురస్కరించుకొని జరిగిన అల్లరులు కారణముగా రాష్ట్రములోని పాటశాలలన్నియు సుమారు ఐదునెలలు మూసివేయబడి యుండుట యందరికిని గిసజే 3 వ తరగతికి దీని కారణముగ కోర్సులు పూర్తి కాలేదు. ప్రభుత్వము వారు మొదట ప్రకటించిన ప్రకారము, 2—7—73 తేది నుండి పబ్లికు పరీక్షలను జరపినచో విద్యార్థులు మిక్కిలి నష్టపడుదురు, కావ ప్రభుత్వమువారు పబ్లికు పరీక్షలను ఎనిమిదవ నెలలో జరిపించునట్లు ఏర్పాటు చేయింపవలెనని మరి....మరి ప్రార్థించుచున్నాను.

జి. సదాశివన్ (విద్యార్థి)
జి. వ. హైస్కూలు
బెస్తరపల్లి, అనంతపురం జిల్లా.

ఆంధ్రప్రాంతంలో కరువు ?

ఆర్యా, కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రప్రాంతము అనావృష్టి వలన కొంతమేరకు కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చినది. ఈ సంవత్సరము వర్షాల కొరకు ప్రజలు తహతహ లాడుచున్నారు. కొందరుజోస్యులు ఈ యేడాది వర్షాలు బాగానే కురుస్తాయంటున్నారు. విరళవర్షాలు కూడ సాగుతున్నాయి.

ఈ సంవత్సరము మునుపటివలె కాక వాతావరణంలో కొంతమార్పు వచ్చినట్లు అనుమానించ వలసి వచ్చుచున్నది. రోహిణీ కార్తి తదుపరి వర్షాలు కురవ వలసినది పోయి విపరీతమైన గాలి మాత్రము వీచుచున్నది. దీనినిబట్టి ఈ ఏడువర్షాలు ఎలా వుంటాయో చెప్పలేము. ఒకవేళ వర్షాలే గనుక లేకపోయినట్లైతే ఈ ప్రాంతమంతా తీవ్రమైన కరువుకు గురికాక తప్పదు. అప్పుడు సంభవించే పరిణామాలు అతిభయంకరముగా ఉండునని నుటలో సందేహములేదు.

కాబట్టి ప్రభుత్వము వెంటనే ముందు జాగ్రత్త వహించి ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి సాధ్యమైనంత వరకు రాబోయే ముప్పును నివారించుటకు కృషి చేయుట ఎంతయో అవసరము.

ఆలంగీర్,
కేరాన్ జయాయింట్‌స్టోర్స్,
తణుకు.

మాఊరిసమస్య

మేత లేదు

(10 యు.లు బహుమతిపొందిన లేఖ)

ఇంతకు ముందు 3 వేల పశువులు గల మా గ్రామంలో ప్రస్తుతం (గడ్డి కొరతవల్ల) 2 వేలే వున్నాయి. కానీ వాటికీ మేతలేదు

కె. రామలింగయ్య, తలకొండపల్లి, కల్వకుర్తి (తా), మహబూబ్‌నగర్ (జి.)

మంచినీటి ఎద్దడి

మా గ్రామంలో మంచినీటి ఎద్దడి ఎక్కువగా వుంది 10 వేల ఖర్చుతో ప్రభుత్వం బోరింగు ఏర్పాటు చేసింది. కానీ సంవత్సరం నించీ పంపులు లేవు

కొలిపాక లక్ష్మీనరసింహారావు, కేరాన్
కొలిపాక రామచంద్రరావు, రెజ్వవరం(పో),
మధిర (తా), ఖమ్మం (జి.)

పరిఅన్నం తినే అదృష్టం

పది సంవత్సరాల క్రితం మా వూరివద్ద రిజర్వాయరు ప్రారంభింపబడి, రు. 10 లక్షలు ఖర్చుచేసి అసంపూర్తిగా ఆపు చేశారు. అది పూర్తిచేస్తే వెయ్యి ఎకరాల పొలం సాగు అయి, మాకు పరి అన్నం తినే అదృష్టం కలుగుతుంది.

బసిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, బసినేనివల్లె (పో), ఉదయగిరి (తా). నె.జి.

పాఠకులలేఖలు

దినఫలం

24-6-1973 ఆదివారం
శక సం 1895 ఆషాఢమాసం 3

నూతన వ్యవహారాలకు

జూన్ 24 ఆదివారం తిథిమంచిదికాదు. నక్షత్రంమంచిది. 25 సోమవారం మధ్యాహ్నం 11.35 కు తిథిమంచిదికాదు. తరువాత మంచిది నక్షత్రం మంచిది

యాత్రలకు

జూన్ 24 ఆదివారం తిథిమంచిదికాదు. సాయంత్రం 3.35 వరకు నక్షత్రం సామాన్యం స్థిరయోగం సామాన్యం తరువాత మంచిది వర్జమానయోగం మంచిది 25 సోమవారం మధ్యాహ్నం 11.25 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది నక్షత్రం మంచిది మధ్యాహ్నం 2.57 వరకు మాతంగ యోగం మంచిది తరువాత రాక్షసయోగం మంచిదికాదు. వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను

మేషం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు భరణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం: మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిధునం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తుంటారు. అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు సఫలిస్తాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సంతోషకరమైన సమాచారం అందుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

సింహం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. కుటుంబ వ్యవహారాలు ఇతరుల మూలంగా చికాకులు ఏర్పడతాయి. ఆందోళనకు గురికాగలరు. పుబ్బానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య: సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బుచేసికితే రాగలదు. ప్రయాణాలోచనలు చేస్తారు. బంధుమిత్రులను కల్బుకొంటారు. విలాస వస్తువులు కొంటారు. ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

తులా: ఈ దినం మీ కార్యక్రమాలకు అనికోని మార్పులు వస్తాయి. బంధువుల నిమిత్తం మీరు శ్రమపడినా— మాట దక్కక పోవచ్చును. ఆడంబరంకోసం వ్యయంచేస్తారు. స్వాతీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం: భవిష్యత్తులో మీకు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అనూరాధ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

ధనుస్సు: సామాన్యమైన పనులకు కూడా మీరుయెంతో కృషిచేయవలసివస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటలు తగవు. పుణ్యకార్యాలు చేస్తారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం: మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కుంభం: వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుగుగలరు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా గుంటుంది.

మీనం: మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలరు. ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులకు కల్బుకొంటారు. విలాస వస్తువులు కొంటారు. ఉత్తరా భాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

— మహేష్

ఆకాశవాణి

25 6 1973
సోమవారం

హైదరాబాద్—

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.55 పాడి పంట 7.15 సంస్కృత పరిచయం 7.30 ఉపాట పేర్చుకుందాం 7.45 చిత్రసీమ 8.20 బి.పరోజ

మ. 12.05 పద్మజ, ఇందిర 1.10 చిత్రసీమ 1.30 డి. పరోజ

సా. 5.30 విజయవాడ వరె 7.15 ఇల్లా వాకిలి 7.45 మీరుకోరిన పాటలు 8.15 పద్మజ, ఇందిర 9.15 లలిత సంగీతం 9.45 అమరభారతి 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 పూజాలోకం 7.30 ఫిల్మిగానే 8.10 గ్రామం 8.25 చిత్రసీమ 9.00 ఉస్తాద్ ఫయాజఖాన్

మ.1.45 రవి శంకర్: సితార్ 2.00 సేక్ ఛాదావూద్: తబ్లా 2.20 ఫిల్మిగానే

సా. 5.30 ఎస్. బి. రాగిణి: సితార్ 6.40 చిత్రసీమ 7.05 కర్ణాటక సంగీతం 7.20 మణిమంజరి 8.05 సంధ్యా ముఖర్జీ, సిద్ధేశ్వరీ దేవి 8.25 సేక్ దావూద్: తబ్

కడప కాల్పుల కేసు

ప్రభుత్వ అనుమతి లేకుండా 'ఆదేశం' పట్ల న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి తీవ్ర నిరసన

(స్వకీయ విశేషము)

కడప, జూన్ 19: ఆంధ్ర ప్రభుత్వ అనుమతి కార్యదర్శి ఈ నెల 16వ తేదీన ప్రాయిన ఒక ఉత్తరంపట్ల కడప కాల్పుల గురించి విచారణ జరుపుతున్న న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డి నిన్న తీవ్ర నిరసనను వెల్లడించారు.

ప్రభుత్వ రహస్య పత్రాలలోని అంశాలను విషయస్థ న్యాయవిచారణ సంఘం సభ్యులైనవే వివేకశీల న్యాయవిచారణ అదనపు కార్యదర్శి ప్రత్యేక దూతద్వారా పంపిన ఆ ఉత్తరంలో న్యాయమూర్తికి ఆదేశించారట.

న్యాయమూర్తి నిన్న మార్చి నెలలో జరిగిన సభ లో తాజిల పంపిన గాయపడిన వారి వాంగ్మూలాలను చదివి వినిపించారట. ఈ ఉత్తరాన్ని గురించి ప్రస్తావించారు.

తాము లోగడ చేసిన నిర్ణయాన్ని జాతరు చేయకుండా అదనపుకార్యదర్శి తమను ఉద్దేశించి ఇట్టి ఆదేశంతో ఉత్తరం వ్రాయడం అత్యంతవిచిత్రమనీ, ఆ కార్యదర్శి ఈ ఆదేశాన్ని వెంటనే ఉపసంహరించుకొనే టట్లు చేయవలసిందిగా ప్రభుత్వానికి సలహా ఇవ్వవలసిని న్యాయమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది శ్రీ తరిమెల చంద్ర శేఖరరెడ్డికి సూచించారు.

ప్రభుత్వం ఆన్నా చేయకపోతే ఈ విచారణను కొనసాగించలేనిదనీ తేనిదీ తాము పురాలోచించుకోవలసి వస్తుందని కూడా న్యాయమూర్తి అన్నారు.

ప్రత్యేక తరగతికి సంబంధించినవంటూ ప్రభుత్వం కొన్ని రహస్య పత్రాలను, రికార్డులను మే 24 వరకు న్యాయవిచారణ సంఘం ముందు పెట్టలేదు. ఇందుకుసంబంధించి మేనెల 7 మంది 10వ తేదీవరకు సైతం రాలాదాదులో వాదప్రతివాదాలు జరిగినాయి. న్యాయమూర్తి ఇరు పక్షాల వాదోపవాదాలు విన్న తరువాత మే 24న కడపలో తమ తీర్పు నిస్తూ, ప్రభుత్వ వ్యవహారములకు సంబంధించినవీ, ప్రత్యేక తరగతికి చెందినవని కొన్ని ముఖ్యమైన పత్రాలను న్యాయ విచారణ సంఘం సమక్షంలో హాజరు [illegible] విచారణ సంఘం విషయ ముఖం ఉద్దేశించే విషయమువుకుండవి, ప్రజా భద్రత పునఃస్థాపన, శాంతి భద్రతల నిర్వహణా ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన నైనవుడు, ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన ఒక సంఘటనను గురించి విచారణ జరిపేందుకు నియమింపబడిన సంఘం సమక్షంలో ప్రత్యేక తరగతి పదుపాయాన్ని కోరడం వింతగా వుంటుందని, ప్రత్యేక తరగతికి చెందినవనే పత్రాలను విచారణ సంఘం సమక్షంలో సమర్పించకపోతే, అస్వస్థమైన సమాచారం ఆధారంగా విచారణ సంఘం తన నివేదికను రూపొందించవలసి వస్తుందని, విచారణ సంఘం సమక్షంలో దాఖలు చేయబడని సూచారం దాఖలు చేసిన సమాచారానికి భిన్నంగా వుండ వచ్చునని గానున విచారణసంఘం నిర్ణయాన్ని తారుమారు చేయవచ్చునని ఆ తీర్పులో పేర్కొన్నారు. తదనంతరం ప్రభుత్వ పత్రాలను ప్రత్యేక న్యాయవాది శ్రీ తరిమెల చంద్ర శేఖరరెడ్డికి మాచించారు.

ప్రభుత్వం ఆన్నా చేయకపోతే ఈ విచారణను కొనసాగించలేనిదనీ తేనిదీ తాము పురాలోచించుకోవలసి వస్తుందని కూడా న్యాయమూర్తి అన్నారు.

ప్రత్యేక తరగతికి సంబంధించినవంటూ ప్రభుత్వం కొన్ని రహస్య పత్రాలను, రికార్డులను మే 24 వరకు న్యాయవిచారణ సంఘం ముందు పెట్టలేదు. ఇందుకుసంబంధించి మేనెల 7 మంది 10వ తేదీవరకు హైదరాబాదులో వాదప్రతివాదాలు జరిగినాయి. న్యాయమూర్తి ఇరు పక్షాల వాదోపవాదాలు విన్న తరువాత మే 24న కడపలో తమ తీర్పు నిస్తూ, ప్రభుత్వ వ్యవహారములకు సంబంధించినవీ, ప్రత్యేక తరగతికి చెందినవని కొన్ని ముఖ్యమైన పత్రాలను న్యాయ విచారణ సంఘం సమక్షంలో హాజరు [illegible] విచారణ సంఘం విషయ

రాయలసీమలో బస్సు రవాణా జాతీయానికి సత్వర చర్యలు

ఆర్. టి. సి. సిబ్బంది విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23: ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి వర్గం మొన్న యిక్కడ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజ బహదూర్ గౌడ్ అధ్యక్షతన సమావేశమై, రాయలసీమలోను, నెల్లూరు జిల్లాలోను గల ప్రైవేటు బస్సు యజమానులు కోర్టుకు వెళ్లి, అక్కడ రవాణా జాతీయాన్ని ఆలస్యం చేస్తున్నారని అభిప్రాయపడింది. ఇప్పుడు హైకోర్టు తీర్పువచ్చింది. గనుక త్వరగా నోటిఫికేషన్ జారీ చేసి, లాంచనాలు పూర్తి చేసి, రాయలసీమలోను, నెల్లూరుజిల్లాలోను రోడ్డు రవాణాను స్వాధీన పర్చుకోవలసిందని గవర్నర్‌ను కార్యదర్శి వర్గం అర్థించింది.

సిటీ సర్వీసులతో పటాన్చెరు న్యాయస్థానాలు ప్రవేశపెట్టిన తర్వాత పెరిగిన రవాణా అవసరాలు తీర్చడానికి నగరంలో బస్సుల సంఖ్య పెంచాలని ఆర్. టి. సి. నిర్వాహక వర్గం చేసిన నిర్ణయం పట్ల కార్యదర్శివర్గం హర్షం వ్యక్తం చేసింది

జాలాయి ప్రయాణికుల నుంచి జుర్మానాతో టిక్కెట్ రుసుములు వసూలు చేయడం ద్వారా టిక్కెట్‌లేని ప్రయాణాలను అరికట్టడానికి సంచార టికెట్ తనిఖీ సిబ్బందికి అధికార మివ్వడానికిగాను నిబంధనలు మార్చవలసిందని ప్రభుత్వాన్ని, నిర్వాహక వర్గాన్ని కార్యదర్శి వర్గం అర్థించింది.

తొలుత కార్యదర్శి వర్గం యిటీవల ఢిల్లీ వద్ద విమాన ప్రమాదంలో మరణించిన ఏ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ జకీర్ లూంబా, పార్లమెంట్ సభ్యుడు, కార్మిక నాయకుడు శ్రీ బాలదండాయుధం, కేంద్ర మంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళంకు జోహార్లర్పించింది.

———:o:———

మహబూబ్‌నగర్, జూన్ 23: దేవరకొండ పులుల అదంతరం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జి. ఇడి. కళాశాల జూలై రెండవ తేదీన తిరిగి ప్రారంభిస్తారు.

అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఆ రోజుకు కళాశాలకు హాజరుకావలసి ఉంటుంది.

పులివెందుల కాలువ రైతులనుండి

ముందుగా అభివృద్ధిపన్ను వసూలు నిబంధన రద్దు : బసిరెడ్డి హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23: రైతులకు ప్రస్తుత ప్రభుత్వము గమనించి పులివెందుల కాలువ డాన్ విభాగం నిర్మాణానికి ముందు అభివృద్ధి పన్ను చెల్లించాలనేటువంటి నిబంధనను సడలించినందుకు రాష్ట్రప్రభుత్వానికి అభినందనలు అందజేస్తూ మాజీ మంత్రి శ్రీ పెంచిల బసిరెడ్డి ఒక ప్రకటనచేశారు.

శ్రీ బసిరెడ్డి ఇలా అన్నారు: "అభివృద్ధి పన్ను ముందు చెల్లించే పద్ధతిని పులివెందుల కాలువ పథకాన్ని 1969లో ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ పథకం నిత్య కాటకపీడిత ప్రాంతాన్ని ఉద్ధరించడానికి తలపెట్టబడింది. అట్టి ప్రాంతంలో రైతులు ముందే అభివృద్ధి పన్ను ఎక్కడ ఇచ్చుకోగలరు? అయినప్పటికీ ఈ పథకం తమ జీవితాలకు ఒక వరప్రసాదం కాగలదనే భావనతో ఆ పన్ను చెల్లించడానికి కూడా ప్రలోభపడి ముందుకువచ్చారు. అయితే "రా" భావం వల్ల అది చెల్లించటం వారికి దుర్భరమైపోయింది. ప్రభుత్వం రైతుల కష్టాలు గమనించారు. డాన్ అభివృద్ధికి ఈ నిబంధనలు వర్తింపజేయవలసిన అవసరం లేదన్నారు.

ప్రణాళికాసంఘం 72 జనవరిలో ఈ పథకానికి మంజూరు తెలియజేసింది వెంటనే డాన్ విభాగం పని ప్రారంభింపబడింది. కరువునివారణ పనులలో కాలువ పని చేయట్ల బడింది అనుకు దీనికి కూడా ముందు అభివృద్ధిపన్ను కట్టవలసిన అవసరంలేదని, ఇప్పుడు ప్రభుత్వము మళ్లీ ఉత్తరు చేశారు. అందువల్ల పులివెందుల తాలూకా రైతులు సర్వస్వ ఆ రైతులకు జరిగిన ఈ ఉపకారానికి నేను ఎంతో ధన్యవాదాలు తెలుపుతున్నాను రాయలసీమలోను రాష్ట్రంలోని ఏ ఇతర వెనుకబడిన ప్రాంతంలోను వెనుకబడి ఏ నీటిపారుదల పథకానికిగాని ముందే అభివృద్ధి పన్ను చెల్లించాలనేటువంటి నిబంధనను ప్రభుత్వము అమలు చేయటానికి చట్టబద్ధరాదని నేను ఆశిస్తున్నాను

———:o:———

గిరిజనుల పరిస్థితిపై సర్వేకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్— జూన్ 23: తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం మధ్య ప్రాంతంలో గిరిజనుల ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ శాసన మండలి సభ్యుడు శ్రీ వి. కృష్ణమోహన్ నిన్నటివర్షన్ సంపోరాను శ్రీ హెచ్. సి. సర్వేకు ఒకవిజ్ఞప్తి పత్రం సమర్పించారు.

గిరిజనుల జీవన పరిస్థితులు మెరుగు పరచడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతులకు తక్షణం ఎరువులు

గవర్నర్ సలహాదారుకు అక్కినేని భాస్కరరావు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23: అధికారులబడి నిచ్చే వరి రకాలు, ఇతర రకాల పంటలకు తక్షణం ఎరువులు సరఫరా చేయాలని కోరుతూ కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు విన్న రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. కె. రావుకు వినతిపత్రం సమర్పించారు.

కృష్ణాజిల్లాలో తప్పక సాగయ్యేమేరకు 10 లక్షల ఎకరాలలోను లక్షన్నర ఎకరాలలో అధిక రాలుబడి రకాల పంట చేయబడుతుంది. దీనికి హెచ్చు మోతాదులలో ఎరువులు అవసరం. ఎరువులను సంపాదించడ నికి రైతులు తీవ్రమైన యిబ్బందులను ఎదుర్కొంటున్నారని శ్రీ భాస్కరరావు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.

స్వేచ్ఛా విపణిలో ఎరువుల ఖరీదు చాలా హెచ్చుగా వున్నందున, చిన్న రైతులు తమ అవసరానికి తగ్గ ఎరువులు కొనుగోలు చేయలేకపోతున్నారని, దీనివల్ల ఉత్పత్తి దెబ్బతింటుందని ఆయన అన్నారు.

అందువల్ల రైతులకు సరసాయనిక ఎరువుల సక్రమంగా సరఫరా చేయవలసిందని అధికారులను ఆదేశించాలని ఆయన గవర్నర్ సలహాదారును కోరారు.

———:o:———

శ్రీ వి. కె. రావుకు చేనేత కార్మికుల విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 22: కృష్ణాజిల్లా చేనేత కాంగ్రెసు ప్రతినిధులు నేడిక్కడ గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావుకు కలుసుకుని చేనేత సహకార సంఘాలలోని చేనేత కార్మికులకు సత్వరంగా నూలు సప్లయికి ఏర్పాట్లు చేయాలని కోరారు.

చేనేత కార్మికులందరికీ తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని, వాస్తవమైన చేనేత కార్మికులకు నూలు రేషన్ కార్డులు జారీచేయాలని కూడా విజ్ఞప్తి కోరారు.

చేనేత కార్మికులకు ఇవ్వవలసిన చేతివాళ్ల చట్టం పర్తింపచేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మూడు నెలలుగా నూలు అందని చేనేత కార్మికులకు మార్చి నుంచి నెలకు ఒక్కొక్కరికి పంట రూపాయల చొప్పున గ్రాంటు అడ్వాన్స్ చేయాలని కూడా కోరారు. చేనేత కార్మికులకు ఇంటి పన్ను మినహాయింపునిని కూడా కోరారు.

నేడు శ్రీ వి. కె. రావును కలుసుకున్న వారిలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ నిమ్మ ఎర్రయ్యదయ్య, కృష్ణాజిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శులు శ్రీ బి. కుమారస్వామి శ్రీ బి. వెంకటేశ్వర్లు, విజయవాడలోని ఆంధ్ర చేనేత కార్మికుల సహకార సంఘం డైరెక్టర్ శ్రీ బండారు వెంకట్రామయ్య ఉన్నారు.

"శ్రీవారు-మావారు" లో కృష్ణ, వాణిశ్రీ

చలనచిత్ర వార్తలు

చిత్రీ సమీక్ష

దేవుడమ్మ

పల్లెటూర్లో పెత్తందారీ అవస్థలు—పట్నాలోని సహజ్ఞ వైపాలా—ప్రపంచంలో బ్రతకటం కష్టం!— దేవుడమ్మ చెల్లెలు లక్ష్మి గంగిగోవు బాంటీ అనాథగురాలు—.. చిత్రం ఆమె మీద తొలి షాట్ తీయటంతో ప్రారంభమవుతుంది. చివర యీలక్ష్మి ఇబ్బరుపు చివరి అంచుకు ఎక్కి కూర్చోని, కనికీరా తన శిరాన్ని ఒకవాడు బలిగొన్నవాణ్ణి, పంచి, అక్కట్టించి దూకి దచ్చిపాటంతో సినిమా ముగుస్తుంది. ఒక రకంగా చూస్తే రమణ చిత్రా లుంటర్నేషనల్ వారి దేవుడమ్మ, సినిమా ఈ లక్ష్మి విషాదగాథ. నుంచినాడు ధైర్యశాలి అయిన దేవుడమ్మ— పట్టణంలో అవయవాల ప్రదర్శనలో పాట్ట పోసియుంటున్న ఒక యువతిని పతనం నుంచి పైకెత్తాడు గాని, సొంత చెల్లెలు—వూబిలో దిగిపోతూంటే కనుక్కోలేకపోయాడు. పట్నం అంటే అదేగ మరి! నిజంగా పల్లెల నుంచి పట్నాలకు వీమా బావుకుందామని వచ్చే కుటుంబాలు చాలా యిలాగే బలిపీఠానికి అంకితమై పోతాయి!

చిత్రంలో లక్ష్మి పాత్రకు మొదటి నుంచి ఒక ,పుష్టి యేర్పడ్డది. అది క్రమేపీ ఒక ముగింపుకు ప్రయాణం చేసింది. లక్ష్మి నటన కూడా ద్వితీయార్థంలో అద్భుతంగా వున్నది. చలం దేవుడమ్మగా అనుభవం గల నటన ప్రదర్శించాడు కాని, చిత్రంలో పాటలు, వృత్యాలు, పట్టవాసపు రంగేళీ సీనులు ఎక్కువైపోయి యీ అమాయక దేవుడమ్మ పాత్రను ఎదగకుండా త్రొక్కేస్తాయి. చలం జయలలిత కాంబినేషన్ గల తొలి చిత్రం యిది. జయలలిత స్టార్ వాల్యూ కూడా నిర్మాత కొంత వాడుకోబడినట్లుంది. రామకృష్ణ పాత్రను అతి కాకు జాని దాని సర్వస్వపోనం కానరాక పోవటం, పైడితల్లి అనగా గీతాంజలి ఒక్క సీనులోనే అలా లంతర్దానం అయిపోవటం పేక్షకులకు కొంత అసంతృప్తి నివ్వక తప్పదు.

చిత్రం పల్లెటూర్లో కథ నడిచినంత సేపు ఆద్యంతంగా వుంది. వరాహ నదినేపాలు విన్నా పాట చిత్రీకరణ దీపావళి పాట చిత్రీకరణ చలం, నందనరావుల ప్రతిభకు తార్కాణాలు. నిర్మల, రావుగోపాలరావు, కమలారెడ్డి వీరంతా పల్లెటూర్లో చాలా బగున్నారు— హాస్యం విషయంలో, రాజబాబు బొద్దింకను ఒక జేబులో పెట్టుకుని మం జేబులో నుంచి తీసి కూడా కడుపుబ్బ నవ్విస్తాడు. అల్లురామలింగయ్య అందుకేం తీసిపోడు పైటల్ సాంగ్ చల బగుంది. మాటలు రాజశ్రీ చక్కగా రాశాడు. మధు చాయాగ్రహణం బాగుంది. వాంప్‌గా రాజ మల్లోజన పాత్ర మరి రొటీన్‌నైపోయింది. సిగరెట్లు, విస్కీ రెండూ 'సెగ త్రాగటం' యీమధ్య "వ్యాంప్"లకు అక్షణాలు: పోయున్నాయ్. మొత్తంమీద చలం యిచ్చిన పాత్రలున్న యింత పెద్ద కథను సీటిగా నిభాయించినందుకు అభినందనీయుడు. అతని బహుముఖ ప్రజ్ఞలకు యీ దేవుడమ్మ చిత్రం ఒక నిదర్శనం. దీన్ని నవయుగా వారు ఆంధ్రదేశంలో ముఖ్యపట్నాల్లో, రెండేసి థియేటర్‌లలో విడుదల చేశారు.

—పి. రాజి

పి. సి. రెడ్డికి కొత్త చిత్రం

మూడు నాలుగు హిట్ చిత్రాలను డైరెక్ట్ చేసిన పి. చంద్రశేఖరరెడ్డికి, జూన్ 12వ నేడిన కొత్త కంపెనీ వచ్చింది. ఆ సంస్థ పేరు వెంకటరమణా పిక్చర్స్. ఈ సంస్థ అధినేత గుడివాడ వాస్తవ్యుడు. సూర్యుళ్ళి నీలో యిముడ్చుకొన్నాడీతడు.

హీరోగా నిర్మాత కుమారుడు

ప్రముఖ నిర్మాత శ్రీ తిక్కిరమరావుగారి కుమారుడు చిరంజీవి ఫణిబాబు శ్రీ భాస్కర చిత్రవారి "ప్రొడక్షన్ నెం. 1"లో హీరోగా నటిస్తున్నారు.

"పిట్టకొంచెము, కూత ఘనము" అని పిండిడు సెట్లో అతన్ని చూచినప్పుడు. "అందుకే వచ్చే సానయ్యా. నే వచ్చేశాగా. ఇకపై మా అమ్మ పస్తులుండక్కర్లేదు. నేను బాగా చదివి, పెద్ద ఉద్యోగం చేసి మా అమ్మ, చెల్లిని కాపాడుకుంటానయ్యా" అంటూ క్యారెక్టర్ పటుడు గుమ్మడితో చెపుతున్నప్పుడు, అక్కడ వున్న వాళ్లందరూ కంట తడి పెట్టారు. డైలాగు డెలివరీ, భావ ప్రకటన సమర్థవంతంగా కనిపించాయి చిరంజీవి ఫణిబాబులో. మరి ఫణిబాబు అంటే ఎవరనుకున్నారు. మహానటుడు రామారావు గారి తమ్ముడి కుమారుడు. నందమూరి వంశోద్ధారకుడు అవుతాడు, ఫణిబాబు, చిన్నతనంలో ఫణిబాబు చేసిన పాత్రను, పెద్ద అయిన తర్వాత 'నటరత్న' రామారావు ధరిస్తున్నారు, ఈ చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు. శ్రీ పుండరీకాక్షయ్య నిర్మిస్తున్న యీ చిత్రానికి గొల్లపూడి కథనం, సత్య నారాయణ సాయిను, హనుమంతరావు సంగీతాన్ని, జనార్దన్ ప్రొడక్షన్సు నిర్వహిస్తున్నారు. మొదటి షెడ్యూలు జూన్ 6 నుండి 12 వరకు ఏ. వి. ఎం. లో జరిగింది.. రామారావు, గుమ్మడి, అంజలీదేవి, కృష్ణంరాజు, వరలక్ష్మి యీ షెడ్యూలులో పాల్గొన్నారు. ఈ చిత్రం అన్నపూర్ణా ద్వారా విడుదలవుతుంది.

—శ్రీనివాస్

తెలంగాణకు పశుగ్రాసం సప్లయికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్— జూన్ 23: ఆంధ్రలో మిగులు జిల్లాలనుంచి సంపాదించిన దానిలో తెలంగాణాలోని పాడిపశువులపోషకులు "జావర్(జావర్)గడ్డి" సరఫరా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది

ఇంటవగలాల్లోని పాడిపశువుల పోషణకు వరిగడ్డి సరఫరా పథకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఈ రెండు పథకాలు జూన్ నుంచి ఆగస్టు నెలాఖరు వరకు అమలులో వుంటాయి

తెలంగాణాలో పశుగణాభివృద్ధిశాఖ అధికారి డాక్టర్ ఎం ఏ ఖాన్ నేడిక్కడ మాట్లాడుతూ "జావర్‌గడ్డి" పథకంక్రింద రాష్ట్ర ప్రభుత్వం చిన్న రైతులకు టన్నుకు కిలో మీటరుకు 50 పైసలు మధ్యరకం రైతులకు 12 పైసలు సబ్సిడీ ఇస్తారు.

ఖమ్మం, ఆదిలాబాద్ మినహా మిగతా ఏడు తెలంగాణా జిల్లాల్లో ఈ పథకం అమలులో వుంటుంది.

ఆంధ్రనిగులు జిల్లాలనుంచి తెలంగాణా జిల్లాలకు జావర్‌గడ్డి, వరిగడ్డి రవాణాకు సబ్సిడీ కింద తెలంగాణాలోని 7 జిల్లాలకు లక్ష రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని శ్రీ ఖాన్ చెప్పారు.

1973 మేలో తెలంగాణా జిల్లాల్లో ప్రవేశ పెట్టిన వరిగడ్డి సరఫరా పథకం మంచి ఫలితాలు ఇచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. పశువులు, పశుసంపద్రాయం, ఇంతవరకు 70% పైగా లాభం పొందిన్నట్లు పొందారన్నారు.

వరిగడ్డి సరఫరా పథకం కింద ఎంపిక చేయబడిన పశువులకు ఇంటివద్ద నుంచి పశువులు ఉన్నచోటికి రవాణా ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది. ఇందుకు ఆయా పశువుల యజమానులు ఎలాంటి రుసుము చెల్లించనక్కరలేదు. ఈ పథకం కింద పశువులకు ఆరోగ్యపరీక్షలు, వ్యాధి నివారణ చర్యలు, పశువులకు ఆహారం, పశుగ్రాసం సరఫరా చేయడం, పశువుల పెంపకం, పశువుల పెంపకం, పశువుల పెంపక

అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలకు మరింత ఆసక్తి

శ్రీకాకుళం జిల్లా లావేరు సభలో రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ సిన్హా విజ్ఞప్తి

శ్రీకాకుళం, జూన్ 23 : అభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రజలు మరింత ఉత్సాహాన్ని ప్రదర్శించి మరింత కృషి చేసినట్లయితే గ్రామాలు స్వయంపోషణాభివృద్ధి చెందుతాయని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎస్. కె. సిన్హా నిన్న అన్నారు.

రణస్థలం పంచాయితీ సమితిలోని లావేరు గ్రామంలో 12000 రూపాయిల ఖర్చుతో నిర్మించిన పంచాయితీ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో శ్రీ సిన్హా మాట్లాడుతూ, ఈ పంచాయితీ చేపట్టిన కృషి హర్షదాయకమని, గ్రామం అన్ని విధాలా బాగుపడగలదని తాను ఆశిస్తున్నానని అన్నారు. పంచాయితీ సరఫరా చేయదలచిన పాటి కోసం పదిమంది రూపాయల గ్రాంటును మంజూరు చేయవలసిందిగా పంచాయితీ సర్పంచ్ తమ విజ్ఞప్తిపత్రంలో చేసిన అభ్యర్థన గురించి శ్రీ సిన్హా ప్రస్తావిస్తూ, అవసరమయిన సహాయాన్ని చేయగలమని వాగ్దానం కావించారు. అంతకుముందు జిల్లా రెవిన్యూ అధికారి, కలెక్టర్ ఇన్‌చార్జి శ్రీ యు. కె. రే శ్రీ సిన్హాకు చెరువుపట్టు నిర్మాణం పనులను చూపించారు. దీనికి 40 వేలరూపాయిల ఖర్చవుతుంది. 70 మంది నిరుద్యోగులయిన చేనేత మగవారికి ఇందులో ఉపాధి కల్పించి అప్పుడే వారికి 3 వేల రూపాయిలను చెల్లించారు. తాళ్లవలస గ్రామంలో 8 వేల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి కూడా శ్రీ సిన్హా ప్రారంభోత్సవం చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ జి. సూర్యనారాయణ శ్రీ సిన్హాకు స్వాగతం పలుకుతూ గ్రామస్థులు ఈ భవన నిర్మాణానికి రూ 1400 విరాళంగా ఇచ్చారన్నారు.

(స్వ. వి.)

———:o:———

మూడు, నాలుగు నెలలలో ప్రత్యేకరాష్ట్రం

శ్రీ కాతా జనార్దనరావు ఆశాభావం

విజయనగరం, జూన్ 23 : ఇటీవల ఆంధ్ర ప్రాంతంలో జరిగిన ఉద్యమం సవ్యమైనది. మాత్రమే కాక, కనివిని ఎరుగని విప్లవమని జై ఆంధ్ర ఫ్రంటు ఉపాధ్యక్షుడు శ్రీ కాతా జనార్దనరావు పేర్కొన్నారు. సోషలిజం సాధనలో శ్రీమతి ఇందిరాగాంధి వైఫల్యం చెందారన్నారు. మూడు నాలుగునెలలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు. ఆంధ్రులంతా కలసికట్టుగా ఉంటే సాధ్యంకాగలదన్నారు.

శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ తుపట్నురు శివరామకృష్ణులు ప్రసంగించారు. శ్రీ కె. ఎస్. తిలక్ వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతి లను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మ్యాన్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ద్రాక్షారామం	తూర్పుగోదావరి
నిత్తెనపల్లి	గుంటూరు

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అందమైన ఆభరణములకు "మెజిస్టిక్" వజ్రములనే గుర్తించండి

MAJESTIC DIAMONDS
MAJESTIC DIAMOND COMPANY
B.BABAJAN MANAGING PARTNER

కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రెంటపాళ్ళ కాలనీకి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. ఇందులో జిల్లా కలెక్టరు శ్రీ జయభారతరెడ్డిని కూడ చూడవచ్చు.

ఇంద్రసేనరెడ్డిపై బర్తరఫ్ చర్య

శ్రీ వసంత సమర్థన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 : యువజన కాంగ్రెసు నిబంధనావళి ననుసరించి కార్యవర్గం తీర్మానము ననుసరించి కార్యదర్శి శ్రీ ఇంద్రసేనరెడ్డిని బర్తరఫ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశామని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శాసనసభ్యులు శ్రీ వి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీయుతులు పి. ఎల్. నారాయణ, బి. టి. ఎల్. ఎస్. చౌదరి, ఎం. వెంకటరెడ్డిలతో ఆరోపణలపై విచారణ జరుపడానికి కార్యవర్గం ఉపసంఘాన్ని నియమించమని కూడా శ్రీ నాగేశ్వరరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దర్యాప్తు సంఘం తుది నివేదిక వచ్చిన తరువాత తాము తుది క్రమశిక్షణ చర్య తీసుకుంటామని శ్రీ రావు అన్నారు.

———:o:———

దేవరకొండ తాలూకాలో తక్కావీ బుణాలు

దేవరకొండ, జూన్ 23 : అయిదువందల ఇరిగేషను బావుల లోతు చేయడానికి, 50 ఇరిగేషను మంచినీటి బావుల లోతు చేయడానికి, పశుగ్రాసం పంపిణీకి దేవరకొండ తక్కావీ బుణాలకింద రు. 1,95,000 లు తహసిల్దార్ పంపిణీ చేశారని సమితి అధ్యక్షుడు శ్రీ పల్లా పర్వతరెడ్డి పేర్కొన్నారు.

రైతులకు స్వల్పకాలిక బుణాలుగా ఇవ్వడానికి వ్యవసాయ శాఖవారు రు. 190 వేలు కేటాయించారని కూడా సమితి అధ్యక్షులు చెప్పారు.

అనావృష్టి ప్రాంతాల సహాయ కార్యక్రమాల కింద ఈ ప్రాంతంలో రోడ్లు నిర్మించడానికి రు. 2,70,000 లు మంజూరు చేశారని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది జీతాలు 20 శాతం పెంచాలి

తంతి, తపాలాశాఖ సిబ్బంది జాతీయ సమాఖ్య అధ్యక్షుని సూచన

కొచ్చిన్, జూన్ 23 : 30 లక్షల మందికి పైగా ఉన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వెంటనే 20 శాతం మేరకు జీతాలు పెంచవలసిందని తంతి, తపాలా శాఖ సిబ్బంది జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పోమ్ ప్రకాశ్ గుప్తా నిన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వేతన సంఘం సిఫార్సులలో మిగతా విషయాలను గూర్చి ఉద్యోగుల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు చర్చించుకుని ఒక పరిష్కారానికి రావచ్చునని కూడా శ్రీ గుప్తా ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

జూలై 6వ తేదీన చర్చలకు రావలసిందిగా ఉద్యోగుల ప్రతినిధులను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించిందనీ, ఆ సమావేశంలో ప్రభుత్వం తరపున దేశీయాంగ, ఆర్థిక, కార్మిక, రైల్వే, కమ్యూనికేషన్ల, ప్రణాళిక శాఖల మంత్రులు పాల్గొంటారనీ ఆయన చెప్పారు.

తంతి, తపాలా ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గం ఈ చర్చలను సమీక్షించి, భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటుందని జూలై 10వ తేదీన న్యూఢిల్లీలో సమావేశం కాగలదని శ్రీ గుప్తా తెలియజేశారు.

ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరపని పక్షంలో ప్రభుత్వం నిర్లక్ష్యంచేసినదేనని కార్యదర్శి శ్రీ గుప్తా అన్నారు. అయితే అవసరాలు ప్రాతిపదికగా కనీస వేతనం ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఆమోదించిన వైఖరి ప్రదర్శిస్తే తప్ప జూలై 6వ తేదీ చర్చలు ఫలప్రదం కావడం సందేహాస్పదమేనని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఇటీవల పెంచిన కరువుభత్యం తగినంతగాలేదని శ్రీ గుప్తా వ్యాఖ్యానించారు.

వేతన సంఘం నివేదిక అందిన తరువాత దానిని పరిష్కర్తృత్వానికి నివేదించడానికి ప్రభుత్వం అంగీకరించిందనీ, ఇప్పుడు ఆ పని చేయడానికి ప్రభుత్వం వెనుదీయరాదనీ కూడా ఆయన అన్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో కరెంటుపోయిందా?

మే 31 ప్రమాదంపై విచారణ సంఘం ముందు భిన్న సాక్ష్యాలు

న్యూఢిల్లీ, జూన్ 23 : మే 31వ తేదీన బోయింగ్ విమాన ప్రమాదం జరిగిన సమయంలో ఢిల్లీ విమానాశ్రయంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం కలిగిందా లేదా అన్న విషయంపై విమానాశ్రయం డైరెక్టర్ ఒక విధంగానూ, విమాన ప్రయాణాల కంట్రోలర్ మరొక విధంగానూ నిన్న రాజ్యసభ విచారణ సంఘం ముందు సాక్ష్యం ఇచ్చారు. ఆరోజున రాత్రి 8 గంటలమధ్య 10 గంటల గోపు రెండుసార్లు విమానాశ్రయంలో కరెంటు పోయిందని విమానాశ్రయం డైరెక్టరీ శ్రీ వి. ఎస్. కపూర్ చెప్పారు. కాగా ఆ రోజు విమానాశ్రయంలో అసలు కరెంటు పోనేలేదని కంట్రోలర్ (శ్రీ సోతాంతర్ లాల్ సాక్ష్యమిచ్చి తన లాగ్ పుస్తకాన్ని కోర్టువారికి అందజేశారు.

అత్తిలిలో 10 ఇండ్లు దగ్ధం

అత్తిలి, జూన్ 23 : అత్తిలిలోని రజకపేటలో నివిఇండ్లు అగ్నిదేవునాహుతియినాయి. వెయిరూపాయిల ఆస్తి దగ్ధమైపోయి పాలయింది. 20 వేల రూపాయిల ఆస్తి నష్టమైంది.

ఇళ్ళపైన మేనాడు పెట్టిన పూరంతోగల పొయ్యి గ్రామంలో ఆరుఇండ్లు దగ్ధమైనాయి. సుమారు గ్రామంలో పదిఇండ్లు తగులబడింది.

దగ్గుపాడు హత్య కేసులో ముద్దాయిలకు జైలు శిక్ష

ఒంగోలు, జూన్ 23 : పాన్పుం పరశురామయ్య అనేవ్యక్తిని హత్యగావించిన నేరారోపణపై గడ్డం రామస్వామికి అయిదు సంవత్సరాలు జైలుశిక్ష, అతనిసోదరులు యిద్దరికీ ఒక్కొక్క సంవత్సరం జైలుశిక్ష యర్రం రెడ్డి హనుమంతరావుకు ఒక సంవత్సరం జైలుశిక్ష ఒంగోలు అదనపుజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ రామకిషన్‌రావు విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం:— ఒకటి రెండు మూడవ ముద్దాయిలు గడ్డం కోటయ్య, వెంకటసుబ్బయ్య, రామస్వామిలు సోదరులు. యర్రంరెడ్డి హనుమంతరావు నాలుగవ ముద్దాయి వారి బంధువు. వీరాల తాలూకా దగ్గుపాడు వాస్తవ్యులు.

చనిపోయిన వ్యక్తికి, వెంకటసుబ్బయ్యకు 12—9—72వ పాలం సీటి తగాదా వచ్చింది. పెద్దలు జోక్యం కలుగజేసుకుని తగాదాను సర్దుబాటు చేశారు. తగాదాలో చనిపోయిన వ్యక్తి కుమారుడు రెండవ ముద్దాయి కాళ్లపై కొట్టాడు. దెబ్బలుతిన్న తరువాత రెండవ ముద్దాయి ఊళ్లోకి వెళ్లాడు. మిగిలిన ముగ్గురు ముద్దాయిలు వెంటరాగా చనిపోయిన వ్యక్తి వళువుల శాలలోకి వచ్చి అతని కుమారునికోసం కావాలి కాస్తున్నారు అతనిని కొట్టడానికి. అతనిని చూడగానే వారు అతనిని కొట్టారు. కుమారుని కొడుతుండడం చూచి పరశురామయ్య రక్షించబోయాడు. మూడవ ముద్దాయి పరశురామయ్య తలపై మోదాడు. పరశురామయ్య స్పృహతప్పకుండా పడిపోయాడు. మిగిలిన ముద్దాయిలు కూడా అతని తలపై మోదారని ప్రాసిక్యూషన్ ఆరోపణ. అతనిని గుంటూరు ఆసుపత్రికి తీసుకు వెళ్లగా మరు రోజున మరణించాడు.

ఇంకొల్లు పోలీసు సబ్—ఇన్‌స్పెక్టరు శ్రీ కె. బెంజమిన్ కేసు దర్యాప్తు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎన్. రంగ సుబ్బారెడ్డి ప్రాసిక్యూషన్ విస్తరించారు. శ్రీ కె. నరసింహారావు (గుంటూరు) ముద్దాయిల తరపున వాదించారు (స్వ.వి.)

దారి దోపిడీ ముఠా అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

అప్పారావు (22) లోగడ రాలి కేస్‌వర్క్స్ పార్టనర్ (4) పైడిమర్రి కొండలరావు (24) సీతానగరం (5) చిట్టూరి ప్రసాద్ (22) ఇతను "చుట్టుపీకలోడు"గా బెజవాడలో ప్రసిద్ధుడు'. జేబులు కొట్టడంలో ఘనాపాటి. హోటేటి రంగయ్య (45) నెల్లూరులో కండెక్టర్ చేశాడు. నత్తుపల్లికి చెందినవాడు. వీరిలో తరువాతి కలిసినవాడు.

పోలీసుల నిందితులు దొంగలించిన బస్సు దోపిడీలు చేసిన రెండు కారులను, 9 చేతి గడియారాలను రెండు పుంగారాలను పట్టుకున్నారు. అయితే పైకం మాత్రం రు. 50 మిగిలింది. వీరంతా తిండికి సురాపానానికి బకాసురులని పైకం నిత్య రీతంగా వెచ్చించారని అనుమానించి బడుతున్నది.

వీరి దారిదోపిడీ ప్రహసనాలు 28 మేనెల రాత్రి ప్రారంభమైనాయి. ఆనాడు భీమవరం నుంచి ఒక టూరిస్టు కారు నెం.ఎ.పి.డబ్లు 7059 తీసుకుని నిందితులోని మొదటి 5 గురు పల్లెవాడదాకావచ్చి డ్రైవర్‌ని, కండెక్టరుని కట్టి డిక్కీలో పడేసి, కారులో ఇద్దరు ప్రయాణికులను ఎక్కిస్తామని ముదినేపల్లి పద్దవారికి కత్తులుచూపి, వాచి,ఉంగరం,వున్న పైకం దోచుకుని వదిలేశారు. మళ్లీ పెదపాడులో మరో ఇద్దర్ని ఎక్కించుకుని వారిని గుజ్జనగరంపద్ద దొచుకున్నారు. వారిని వదిలి గంగూరు దాకా మరో ఇద్దర్ని ఎక్కించుకుని వారిని దోచుకున్నారు. చివరికి బ్రిందావన్ హోటల్ విజయవాడపద్దకువచ్చి మరోఇద్దర్ని ఎక్కించుకొని, వారిని రింగ్‌రోడ్డునద్ద దోచుకున్నారు. వీరిలో ఒకనిపద్ద మానిడికాయలు మాత్రం వుంటే అవే దోచుకున్నారు. ఇదంతా చేస్తున్నంతసేపూ కారుడ్రయివర్ అతని సహచరుడు వెనుక డిక్కీలో కూర్చుటలో దాహం తీర్చుకుంటూ ప్రాణాలు కడబట్టి వున్నారు. ఆ రోజు యీ దొంగలకి దొరికిన సొమ్ము మొత్తం రు. 700 లు. అదీ కుప్పనరం దగ్గర. చివరికి ఏమారుకుపోయి మర్నాటి ఉదయం డ్రయివర్‌ని, అతని సహచరుణ్ణి పునాదిపాడు (విజయవాడ సమీపంలో వదిలేశారు. తిరిగి వీరు 30వ తేదీన్లకుపోయి ఏ. పి. డబ్ల్యు. 2782 టాక్సీ తీసుకుని బట్టిప్రోలుదాకావచ్చి తిరిగి డ్రయివర్‌ని, అతని సహచరుణ్ణి వెనకసీట్లోకి కత్తులు చూపించి బెదరించి ఎక్కించారు. అయితే డ్రయివర్ కండెక్టర్ దారి తాసీగా వెళ్తున్నదనతో అడుగుటకు దూకేయటంతో వీరు ఆ రోజుకి దోపిడీలు మాని ఆ కారుని విజయవాడ ఒకచోట టాపర్ రైల్వే బుకింగ్ ఆఫీసు ఎదురుగా వదిలిపోయారు.

తిరిగి 8వ తేదీ జూన్ నాడు ఈ గ్యాంగ్ ఏమారుదామా అరిలోపాయి, రైలులోపైజాగ్ వెళ్లారు. అక్కడ రోజులాంటి హోటల్‌లో దిగి ఏ. ఏ. ఏ. 2087 అనే కోఆపరేటివ్ టాక్సీని తీసుకుని తిరిగి దోపిడీకి బయలు దేరారు. ఈసారి అంతే డ్రయివర్‌నికండక్టర్‌ని రాళ్లితోటకగ్గిరదింపి త్రాళ్లతో కట్టి డిక్కీలో పారేశారు.

అయితే అలాచెయ్య ప్రాంతంలో యీ డ్రయివర్ కండెక్టర్, కట్టు నోటితో విప్పుకుని, రోడ్డుపక్క పడిరారుతో డిక్కీమూతను బద్దలుకొట్టి దాంతో పారు దూకేశారు.

దొంగలు మాత్రం ఆ నాడు అమలాపురం వద్ద ఒక టైమ్‌కీపర్ వద్ద రు 2400లు దోచుకున్నారు. ఇది విజ్ఞానం సొమ్ము రికార్డు ఇవ్వ బడలేదు. వారు అక్కడోచోట పంపోన్ని దోపిడీ చేసారు. తాడేపల్లిగూడెం రోడ్డుపై ఒక వ్యక్తి నుంచి వెనకా మోటార్‌సైకిల్‌పై వచ్చి దూటు లాగి రు. 1100లు దోచుకుని, అతని సైకిల్‌పైన్నే కోసి వదిలారు. తాడేపల్లిగూడెం లాంపోగానే తాడేపల్లిగూడెం వద్ద వదిలి వేశారు. ఆ నాడు వారి దోపిడీ మొత్తం రు. 3636 80లు.

10వ నేడు జూన్ నాడు ఈ ఇండ్లలో బాట్టి పెట్టిన్నట్ల కారణంగా అతను తప్ప మిగతా అయిదుగురు తిరువూరుపోయారు. 13వ ఖమ్మం వెళ్లి ఏ. పి. హెచ్. 1493 టాక్సీని తీసుకున్నారు.

'తల్లాడ' నుంచి వీరు తిరిగి మామూలుగా దోపిడీలు ప్రారంభించారు. ముచ్చువరం రోడ్డుపై దోచుకున్నారన్నది కట్టి పడేశారు. వారిని ఆర్. టి. సి. బస్ కండక్టర్ ఎక్కించుకున్నాడు. పిమలపాడు వద్ద ముగ్గురు విద్యార్థులను, చాంద్రపాడుకు వస్తి, ఇంజనీరు వాడలు దోచుకుని వారిలో వాళ్లేదవాదివి వరూపాయిలుల్చి వదిలేశారు. చివరికి ఆ కారును విజయవాడ, బందరు రోడ్డులో అమెరికన్ ఆయుధ్రతి ప్రాంతంలో వదిలేశారు.

ఆ రు 7—30కు వదిలి పెట్టారన్నారు. ఈలోపల ప్రాంతం కానే స్టేషన్లలో పోలీసు గస్తీ పెట్టుకుని, ఈ మూడా పటి పేరు కన్నుతో యిన్స్పెక్టర్ శ్రీ ఎస్. పి. నరసింహారావు స్పెషల్ బ్రాంచ్ పోలీసు వేశారు. ఇలాగ శ్రీ ఎస్. ఎస్. పి. లు, డిటెక్టివులు, పోలీసులు, వారు ఎక్కడ ఎక్కడ ఎలా ఎలా పనిచేశారో తెలియజేశారు.

రిక్షా కార్మికులకు బ్యాంకు బుణాలు

ఉయ్యూరు, జూన్ 23 : శ్రీ వడ్డే శోభనాద్రేశ్వరరావు యిచ్చిన పోటుపై స్థానిక ఆంధ్ర బ్యాంకువారు 11 మంది రిక్షా కార్మికులకు బుణాలు మంజూరు చేశారు. ఒక్కొక్కరికి రు. 650 ల చొప్పున అప్పు యిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు బ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ డి. ఎన్. మూర్తి అధ్యక్షత వహించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వెంకటరెడ్డి కార్మికులకు రిక్షాలను అందజేశారు.

డాక్టరు రంగారావు, డాక్టరు సాంబశివరావు, శ్రీ మన్నె శివరావు, శ్రీ నిమ్మగడ్డ రామన్నలు ప్రసంగించారు.

శ్రీ వడ్డే శోభనాద్రేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

లిమిటెడ్ సంస్థగా విజయవాడ బాట్లింగ్ కంపెనీ మార్పు

విజయవాడ, జూన్ 23 : విజయవాడ పటమటంలోని రామనవప్పాడులో గల విజయవాడ బాట్లింగ్ కంపెనీని లిమిటెడ్ సంస్థగా మార్పు చేస్తున్నారు. ఈ సంస్థవారు గోల్డ్ స్పాట్, కిస్మత్, ఫ్రేజాడా, రిమ్కా మొదలయిన పానీయాలను ఉత్పత్తి చేస్తున్నది. కొత్త లిమిటెడ్‌సంస్థ రూ 25,00,000 లతో అనుమతించబడిన మూలధనంతో ఏర్పాటవుతోంది. ప్రజలకు షేర్లను విడుదల చేస్తున్నారు. ఈ సంస్థ కర్మాగారంలో రోజూ లక్ష సీసాల పానీయం ఉత్పత్తి అవుతుంది. ఈ పానీయాలను కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు, తిరుపతి పట్టణానికి సరఫరా చేస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పాలకుర్తి నారాయణరావు పత్రికల వారికి తెలియజేశారు. కో—మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చింతా సర్వారావు, డైరెక్టర్ శ్రీ బి. బాలకృష్ణారావు కూడా పత్రికా గోష్ఠిలో పాల్గొన్నారు.

ఉయ్యూరులో

తతిమ్మా అయిదుగురు తిరువూరుపోయారు.

ఉపాధ్యాయులకు ప్రత్యేక విజ్ఞప్తి

ఉపాధ్యాయులు ఎవరికీ విరహితం సమస్యపై 60 సంవత్సరాలుగా పరిష్కారంలో ఉంటగల కారణం ప్రభుత్వం ఇచ్చిన సమ్యాపత్రిలోని నుస్కింకోర్టుతో ఉపాధ్యాయుల తరఫున దాఖలు చేసి 19 జూన్ 1973న అడ్మిషన్ అగుతరవాత స్టే ఆర్డర్ వచ్చినదనీ, తరువాతనే తీర్పు వెలువడగలదు. రిక్వెస్టులు అయినవి ఉపాధ్యాయులు మరల Restore and Continue కాగలవు. ఆలస్యమవుతున్నది. మా 5వ్యూహ్ 1నాటికి దాఖలు చేయబడిన ఉపాధ్యాయులు కోరినారు. 1973 జూన్ నెలమీద రిక్వెస్టు కాయిన్ ఉపాధ్యాయులు రిక్వెస్టు అయినవారు మరల 73—74 సంవత్సరపు వెరడిక్ ఇయరులో కంటిన్యూ అనుకున్నవారు యీ రిట్టోలో చేర అర్హులు. కేవలం ఇప్పుడు పెన్షన్ స్కీము, మరియు గ్రాటిటీ అయిన మాత్రం యీ సమస్యలు ప్రత్యేక పిర్యాదు.

EX-Teacher Manageorsకు ప్రత్యేకముగా పాఠశాలలు కావలసిన మా సెక్రటరీతో ప్రయత్నము చేయుచున్నాము. ఈ గడువులోపల చేరగలవారు స్వయముగా కలుసుకోగలరు. చేరి పాఠశాలలు. చేరి ఉపాధ్యాయులకు మా చేత పూరించు మరియు రిక్వెస్టు ఫారములు ఇతర వివరములు పంపగలము. మా పాఠ్యాలను లక్ష్యములు [illegible]

బి. వి. నారాయణ,
అఖిలాంధ్ర ఉపాధ్యాయ సేవాసమితి—
గాంధీనగరము, రూం నెం. 4/236 పబ్లికేషన్లు, కృష్ణా జిల్లా

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 73667 & 73226.

నేడు 4 ఆటలు
T.V. ఫిలింస్ సమర్పించు
ఆనామిక
ఈస్ట్‌మన్‌కలర్
చూపరులారా! మళ్లీ చూస్తున్నారు ఈ చిత్రంలో అణ్ణపాటుబాటుపాట్లు వికారుపకుటంటమనా చూడవలసిన గొప్ప సస్పెన్సు చిత్రం!
నిర్మాత: తపోర్ హుస్సేన్
సంగీతం: R.D.బర్మన్
విజయవాడ....వేషమహల్ (A.C.)
గుంటూరు.....రంగమహల్
రాజమండ్రి....అప్సరాథియేటర్

చెల్లెలని తెలియకపోయిన చెల్లెలు గానే ఆదరించాను కాని లేక అసార్థం చేసుకుంటి నాలో ఆవేశం మిగిలింది మీరే న్యాయమార్గులు తప్పు ఎవరిది?
తెల్లి కాపురులు

జీవనతరంగాలు
నవరసాల కలబోత నాలుగుకాళ్ల పులుబుమెట్టేలా తీసిన చిత్రం!

అర్థంలేని అనుమానాలు కొందరి జీవితాల్లో అగాధాలు సృష్టిస్తాయి! ఆ అగాధాల అంచున నిలబడిన మనిషి "జీవితం" ఎలా ప్రయాణిస్తుందో తెలుపుతూ?
తప్పక చూడవలసిన చిత్రం!
జీవితం
నిర్మాతలు: సూర్యనారాయణరావు, గిరిబాబు
దర్శకత్వం: కె.విశ్వనాథ్
లక్ష్మీ ఫిలిమ్స్



ప్రేమాభిమానాలు అందమైన పేటికలోదాచుకున్న అపూర్వ అలంకరణలాంటిది!
అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్
శారద
దర్శకత్వం: కె.విశ్వనాథ్ B.Sc.
నిర్మాత: పి.రాఘవరావు
సంగీతం: చక్రవర్తి



నేడే చూడండి!
మల్లమ్మకథ
లక్ష్మీ పిలిమ్స్

చూసిన వారంతా... 'శభాష్' అంటున్నారు!
సీతారామాంజనేయ మూవీస్
నిండుకుటుంబం
దగా పడిన స్త్రీది తప్పు కాదు! దగా చేసిన పురుషునిదే తప్పు! మహిళా లోకం మారింది! పెళ్లగాళ్ళాటలు సాగవు! అని నిరూపించిన అపూర్వ సాంఘిక చిత్రం!

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం జూన్ 24, 1973

తృతీయస్కంధము

42

అంతలోనే ఆ విశ్వ మోహక స్వరూపిణి వేయి వదనాలతో వేయి కొలది వేతాంతో, భుజాలతో చరణాలతో కోటికోటి భాస్కరుల తేజోరాశితో దుర్నిరీక్ష్యయై విలసిల్లినది! ఆ పైన మేము 'ఈమె గంధర్వాంగన గావి, లేక వేరొక దివ్యమహిళకాని కానేదు! మరి దివ్యరీమె?' అని మాటి మాటికి కలవరించాము; అటుపిమ్మట ఆదేవి అమృత మధుర దర హసితం వరికించి, విష్ణుమూర్తి స్వకీయ సందేహ సాగరంలో మండి అల్లనల్లన తేరకుని, ధృడ నిశ్చయంతో మా వైపు చూచి అంతి నగవుతో ప్రవచించాడు.

మహేశ్వర పరమేష్ఠులారా! ఈ మహిళారత్న మెవ్వరో అని ఇంత పర్యంతము మన మనేకవిధాల మథన పడుతున్నాము! ఈ దేవి దివ్వరో కాదు! సకలలోకాలలో బాటు మనల సందరిని కడుపారా కన్నతల్లి! ఇంతే కాదు! ఈమె మహామాయ! ఆద్య విద్యాస్వరూపిణి! ప్రపంచంలో అంతట ప్రతి అణువులోను పరిపూర్ణంగా వ్యాపించి ఉన్నదీ మహనీయ శక్తి మూర్తి మాత్రమే! అల్పాల్పబుద్ధులతో అలమటిస్తున్న మూఢులీ తల్లని తల్లి స్వరూప మావంతయినా అవగాహన చేసుకోలేరు! నిత్యమయిన ఆ పరబ్రహ్మలోనేకాక, అనిత్యమయిన జగతిలో సర్వత్ర విస్తరించి ఉన్నదీ పవిత్ర లోకజనయిత్రి! ఇందువల్లనే ఈ దేవి నిత్యానిత్య స్వరూపిణి అని వేదవేదాంత రహస్యవేత్త లెల్లరు నిమతిస్తున్నారు! కేవలము దురదృష్టవంతులు మాత్రమే ఈ జగన్మాత నెన్నడు ఆరాధించరు!

ఈ విశాల విలోచన లోకాల కన్నింటికి పరమేశ్వరి. ఈ జగజ్జనుని త్రి తానై భువనాల నన్నింటి సృజించి, పరిపాలిస్తూ ప్రళయకాలంలో నశింపజేస్తున్నది. అయితే ఆ సమయంలో ప్రాణుల కారణ శరీరాలన్ని తనలో భద్రపరచుకుని తిరిగి ప్రపంచసృష్టి కుపక్రమిస్తున్నది దివ్యాభరణాలతో శోభిల్లుతున్న అమర సుందరీమణు లెందరో ఈ దేవి కన్నెవ్వుల నిలిచి ప్రపూర్ణ భక్తి శ్రద్ధలతో సదా పరిచర్య లాచరిస్తున్నారు! ఆహా! ఏమి ఈ అతిలోక వైభవము!

బ్రహ్మ శంకరులారా! నేటితో మన జన్మలన్ని తరించినవి! ఎల్లప్పుడు ఆ సైన అలనల్లన నమీపించి, లోకాలేలుతున్న మన కన్నతల్లి సందర్శన భాగ్యంవల్ల అందరము మిక్కిలి ధన్యుల మయినాము! మన నిరంతర తపశ్చర్యల సుకృతాల కన్నింటికి ఈ క్షణంలోనే పరిపూర్ణ ఫలితం చేకూరినది! ఆహా! ఏమి తటి అదృష్టవంతులము మనము!

అఖండ తపోధనుల కయినా, నిత్య దా ధర్మ తత్పరుల కయినా ఈ జగదంబిక సందర్శనం మిక్కిలి దుర్లభము! మనతో బాటు శిదేవి అదిగాగల అమరాంగన లెవ్వరు ఈ జగద్ధాత్రి నాలిగోటితో నయినా తులతూగజాలరు! ఆహా! అతిపురాతన కాలంలో ఈ పరమేశ్వరిని నేనొకమారు సందర్శించాను! అవును! నా కిప్పటికి జ్ఞప్తికి వచ్చినది! అప్పుడు నేనొక పసిపాపడనయి, పద్మపత్రంమీద పవ్వళించి, కాలి బొటన వేలు నోట పెట్టుకుని ముసిముసి నవ్వు కెరటాలమీద అల్లనల్లన దేలియాడుతున్నాను. ఈ కన్నతల్లి నవ్వుతూ నింతో అప్యాయతతో ఒక అలి ఉయ్యాలలో ఊచి, అమృత మధురములయిన బోలపాటలతో జోకొట్టినది! నాకే కాదు! మనకందరికి, ఈ సమస్త ప్రపంచానికి ఈ అపార కృపామయి మాతృదేవత!

శ్రీ మహావిష్ణువు అవతారంగా ఆనంద పరవశుడై ప్రవచించిన పిదప మా పై పరమాదర వీక్షణం ప్రసరింపజేసి, 'బ్రహ్మ శివులారా! అత్యంత వినీతులమై మాటిమాటికి సమస్కరిస్తూ మనమిక ఈ చల్లని తల్లి సాన్నిధ్యం చేరుకుని మరింతగ ధన్యులు మగుదుముగాక! అందువల్ల ఈ దేవి మనకెంతటి మహనీయ వరాలయినా అనుగహించగలదు! ఆపైన మనకీ జగన్మాత చరణాల మోల ప్రణమిల్లి ప్రసన్నురాలగల మహాభాగ్యమే సంప్రాప్తించగలదు ఒకవేళ ద్వారపాలకులు లోనికి పోనీయక అడ్డుపడిన పిదప అచ్చటనే నిలిచి, ముక్తకంఠాలతో ఈ మహామాయ స్తుతి పఠించవచ్చును' అని హితవుపలికినాడు.

మే మిద్దరము దానికంగీకరించిన పిదప, అందరము ఆ విమానంలోనుండి దిగి, అతివినీతులమై ఆ భవనద్వారం సమీపించాము! ఆ లోక మాతృదేవత వీక్షణంతో మమ్మగహించినది! అంతలోనే మే మిద్దరము తరుణి మణులనుయి పట్టరాని అచ్చెరువులతో ఒడ్డాలవైపు చూచుకున్నాము! ఆ పైన అలనల్లన సమీపించి, పరిపూర్ణ భక్తిభరితులమై అంజలి ఘటించి నమస్కరించి, కోటి భాస్కరుల తేజోరాశితో జాజ్వల్యమానంగా ప్రకాశిస్తున్న ఆ కృపామయి పాదపీఠం నిశ్చల నేత్రాలతో తిలకించాము.

దేవీభాగవతము

రచన పి. గణపతి శాస్త్రి

ఆహా! ఏమి ఆ జగదధీశ్వరి అతిలోక వైభవ ప్రాభవము! అప్పుడే విచ్చుకున్న అరుణారుణ వందారాల వంటి చీరలు ధరించిన దేవికొంది పరిచారికలు ఒకవైపున నిలిచి, జగదంబిక కనుసన్నలను పరిచర్య లాచరిస్తున్నారు! వేరొక వైపున వినీలాంబరాలతో ఒప్పారుతున్న అన్నుల విన్న వేలాదివేలు ఆ కృపామయి కను సన్నల కోసం నిరీక్షిస్తున్నారు! ఇంకొకవైపున పనువు వచ్చిన వలువలతో కలకలలాడుతున్న లెక్కలేనంత మంది దివ్యనులు వేర్వేరు పూజాద్రవ్యాలతో ఆ దేవతామయి ఆరాధనకోసం మిక్కిలి తహతహలాడుతున్నారు! మరి కొందరు సౌందర్య నిధులు వీణావేణు మృదంగాది వాద్యాలతో మనోహర గీతికలాలపిస్తున్నారు! ఇంకా కొందరు ఆ ఆనందమయి సమక్షంలో వివిధ తాళలయలతో మనోజ్ఞ నృత్యాలు కొనసాగిస్తున్నారు.

నాయనా, నారదా! మా మువ్వురికి ఆ తరుణంలో మహనీయమయిన అత్యద్భుతమొకటి మహాశ్చర్యకరమై సాక్షాత్కరించినది!

ఏ క్షణమునలవంటి ఆ జగదీశ్వరి సమస్తానికి ప్రధానాధార స్వరూపిణివైన లోకేశ్వరీ! నీ కెల్లవేళల వందనశతాలర్పిస్తున్నాను. అమ్మా ఇరువది పైమూడు తత్వాలతోను మా సందంకోసం మెల్లప్పుడు బ్రహ్మాండ మహేంద్రజాలమే సమకూరుస్తున్నావు నీవు! కరుణాతరంగణి! నీదే నా జోహారు! జగన్మాతృదేవతా! బ్రహ్మాండమే నిశ్శేషంగా రూపుమాసినా నీవు ఒక్కతెవు ఏకాకివై నిలిచిపోతున్నావు! ఆహా! నీ మహిమ ఇట్టిదని నిస్పష్టంగా నిర్ణయించగల నేర్పరు లెవ్వరు లేరుగదా!

జగజ్జనని! మధుకైటభులు లిరువురు మదోద్ధతులై హుంకరించి లంఘించిన మహాసత్త్వమయంలో నీవు నన్నాదుకుని సంరక్షించావు! నావంటి ప్రపంచ పరిపాలకులకు అభయం ప్రసాదించిన నీ అత్యద్భుతశక్తి ఇట్టిదని నేనుగాని, విరించిగాని ముక్కంఠంగాని వర్ణింపయినా అభివర్ణించ లేనప్పుడు ఇక సామాన్య మానవుల కది సాధ్యపడగలదా? మా మువ్వురిని తిరిగి నీ రతనాల దీవి యథాతథంగా విసిష్టంగా సాక్షాత్కరింపజేసిన నీ సృష్టి చాతుర్యం నేనేమని అభివర్ణించగలను? జగదంబికా! నిన్ను నేనింక వేరొక వరమేది అర్థించ దలుచుకోలేదు! ఎల్లప్పుడు నీ మంగళ స్వరూపమే మదీయహృదయంలో నుసిరిమై నిలుచుగాక! నీ శుభనామ ధేయమే సదా నా ముఖతః వెలువడుగాక!

జగన్మాతా! నేను చట్టి పామరుడను! ఇట్టివాడను ఏకింతయినా విన్న విన్నతించగలనా? కనుక నను కృపార్ద్ర వీక్షణంతో మన్నించి, భృత్యుడన్న అభిమానంతో ఆదరించగలిసినది. అపారశక్తిమూర్తీ! నీ సంకల్పం మమ్ము ను మువ్వురిని ప్రేరేపించక పోయిన ఎడల మేమీ బ్రహ్మాండాల సృష్టి పరిపాలన వినాశాలు కొంచెం కయినా సమర్థంగా కానేరము! ఆధారశక్తివై నీవు దుకానంపోయిన పక్షంలో ధాత్రి తనమీది జీవకోటి నేమాత్రము భరించజాలదు! నీ తేజశ్శక్తి ఒకింత సోకస్పుడు భాస్కర దేవుడయినా తనంత తాను ప్రకాశించజాలడు. నీ దివ్య శక్తి తోడ్పాటు లేనప్పుడు ప్రాణికోటి మరి ఊపిరి పీల్చుకోజాలదు! అమ్మా! మహాప్రళయ కాలంలోనయినా నీ వొక్కతెవే నిలిచి జాజ్వల్యమానంగా వెలుగొందుతున్నావు! ఆహా! ఏమి నీ వైభవము!

(సశేషం)

దేవీ పూర్ణ వైభవం

కె. రామలక్ష్మి

నెమ్మహాలు

"మన తెలుగు వాళ్లలో స్నేహితులు ముంచేటన్ని కొంపలు యింకెవరూ ముంచరు" అందొక ప్రాణం విసిగిన యిల్లాలు. "అయ్యో బాబోయ్! అంతమాట అనకు తల్లీ, నీకు పుణ్యం వుంటుంది. అంతా కలిసి మనమీద విరుచుకుపడతారు! అన్నాను. దానికి ఆవిడగారే మందో తెలుసా? "నిజంచెప్పాను కనుకే నండీ, అంత కోపం రాదం" స్నేహహస్తం చాచి వున్నంతకాలం ప్రపంచంలో ఎన్ని కష్టాలొచ్చినా పరవాలేదన్న నమ్మకం కలనాకు: యీ స్టేటుమెంటు అస్సలు నమ్మబుల్‌గాలేదు. అందుకే ఇది సాధ్యమేనా? ఇది నిజమేనా? అంటూ చాలామంది స్త్రీలలో చర్చించడంతో —నూరుపాళ్లూ నిజంకాక పోయినా 65 శాతం నిజం అనిపించింది.

స్నేహాలు — మన వాళ్లలో చాలా గమ్మత్తుగా వుంటాయి. పక్కపక్క వాటాల్లో ఉన్నారనుకోండి. చాలా చనువుగా— అంతా ఒకడే అయినట్టు అయిపోతారు. ఆ స్నేహం, ఆ ఆత్మీయత చూడవలసినదేగాని వర్ణించి చెప్పలేం. వారింట్లో కూరలు వీరింట్లో వండుకున్నట్టే. వారింట్లో వండగ వీరింట్లో చేసుకున్నట్టే. ఆ యింటి మగవారూ, యీ యింటి మగవారూ కలిసి పేకాడుకుంటారు. పెళ్లికి వెడతారు. [బార్లకి వెడతారు!] సినిమాలకి వెడతారు. ఆ యింటి ఆడవారు యీ యింట్లో ఆడబడుచులై పోతారు. వారి చీరలు వీళ్ళు, వీరి నగలు వాళ్లు— వారి పిల్లలు వీళ్లింట, వీరి పిల్లలు వారింట— ఒహ్! ఇంతటి ఐక్యత, ఇంతటి తీయని మానవ బంధుత్వం ఎక్కడా చూడం. కాని. . . . అక్కడే వస్తుంది అసలు చిక్కు. స్నేహానికి లిమిట్ ఏది? అన్న ప్రశ్న. 'స్నేహానికి పరిధులు ఉండాలా? అక్కరలేదు' అంటారు కొందరు. కాని ఎవరి పరిధులలో వారుంటూ స్నేహంగా వుంటే వున్న గౌరవం మర్యాద— అవి మరిచిపోతే వుండవు. ఆ స్నేహాలు కూడా యిక రాత్రి ఏ ఒంటిగంట తరవాతో—వెళ్లడం— ఇలా అయితే ఎలా? అని మావారికి ఎన్ని సార్లు చెప్పినా అర్థంకాదు. ఇది స్నేహం ఎలా అవుతుందండీ, జలగ అవుతుందని గానీ" అంటూఅంటుంది

"మన వాళ్లకి యింకో అలవాటుంది. స్నేహం పేరిట ఎదుటివాడిదీ తనదికూడా — పైసలు వృధా చేయడం. పైసలు విలువ గుర్తించని స్నేహితులని మనం స్నేహితులనుకోవక్కరలేదు.

స్నేహానికీ—ద్వేషానికీ లాగే కొన్ని నైతిక సూత్రాలు పాటించాలి. అప్పుడే ఆ స్నేహం శాశ్వతంగా నిలుస్తుంది. స్నేహం, స్నేహితులు ఎంత అవసరమో, వారిని నిలబెట్టుకోడానికి అంత నేర్పు కావాలి. అనవసరపు వలపోలిస్తూ, మన అభిప్రాయాలు వాళ్లమీద రుద్దుతూ, వారికి వ్యక్తిగతంగా విలువనివ్వని మనుషుల మధ్య స్నేహం నిలువదు. కొన్నాళ్లకి కాకపోతే కొన్నాళ్లకేనా అటువంటి వోవర్‌బేరింగ్‌వేవరు —చిమగు కల్గిస్తుంది కనుక.

నీ స్నేహితునికి పెళ్లాం పిల్లలు వుంటారని, వాడికో యిల్లు—దానికి కొన్నిఅవసరాలు వుంటాయని గుర్తించక పోవడం వల్లే మనవాళ్ల స్నేహితులవల్ల గృహకలహాల ఎక్కువ అయే అవకాశం వుంది. 'ఎప్పుడూ అదిగో ఆయనొచ్చి వదలడు జిడ్డులాగ' అనిపించుకునే మనిషికింక విలువేమిటి? ఇరవైనాలుగ్గంటలు వాలవు వాళ్ల బాతాఖానికీ, తిరుగుడుకీ. ఆ ఉద్యోగం లేకుంటే వాళ్లనలా కనిపించరు' అందొక యిల్లాలు. నిజమే. సృష్టిలో తీయనిది స్నేహమేనయా— అన్న కవి కుమారుడు సృష్టిలో విలువైనవి కూడా స్నేహమేనని, దాన్ని విలువైన వస్తువును కాపాడుకొన్నట్టే భద్రంగా, అతిజాగ్రత్తగా కాపాడుకుంటూ రావాలనీ, అప్పుడే ఆ స్నేహం నిత్యనూతనంగా వెల్లివిరుస్తుందనీ ఎందుకు రాయలేదో— నా కర్థంకాదు.

స్నేహితుడన్నవాడు 'నీ కష్టం నివి ఆ కష్టాలు నీకరువు పెట్టనివాడే' అనేవాడు మా పెదమామయ్య.

'నీ స్నేహితులంటే నా పుస్తకాలు దింపి తెచ్చేవారు' అంటుంది నా పెద్దకూతురు.

"అబ్బే. అప్పు అడక్కుండా వుంటే— జీవితాంతం ఉండేదే కదోయ్ స్నేహంఅంటే" నా స్నేహితురాలు!

పరాక్రమ కర్మ

ఒకపట్టణంలో మాధవదాసు అనే మహాభక్తుడు ఉండేవాడు. అతను ఒకప్పుడు ఒంటరిగా తీర్థయాత్రలకు బయల్దేరాడు.

కొంతదూరం వెళ్లిన తరువాత అతనికి అతిసారవ్యాధి కలిగింది. దానివలన అతనికి చాలా నీరసం వచ్చింది. పడకనుండి లేవడానికి కూడా శక్తిలేకపోయింది. ఆ సమయంలో అతనికి సేవ చేయడానికి తోడు యెవ్వరూలేరు. అందుచేత మహావిష్ణువే వచ్చి, అతనికి స్వయంగా సేవ చేయడం ప్రారంభించాడు.

భగవంతుడే స్వయంగా తన బట్టలు ఉతకటం, నీళ్ళు అందివ్వటంవంటి పనులు చేయడం చూసినప్పుడు మాధవదాసుకు చాలా కష్టం కలిగింది.

అప్పుడు మాధవదాసు 'స్వామీ! నువ్వు స్వయంగా నాకు యీసేవ చేయడం యెందుకు? నా యీ వ్యాధినే నయం చేయరాదా?' అని అడిగాడు.

భక్తరంజని

దానికి భగవంతుడు చిరునవ్వు నవ్వి 'వత్సా! నువ్వు చెప్పినట్లుగా నేను నీ వ్యాధినే నయం చేయవచ్చును కాని అలాగ చేయడం నీకే మంచిదికాదు. నువ్వు యిదివరకు చేసిన కర్మకు ఫలితంగా యిప్పుడు నీకు యీ వ్యాధి కలిగింది. ఇంకా మూడురోజులపాటు నువ్వు యీ బాధను పొందవలసి ఉంది. ఈ లోపున నేను నీ వ్యాధిని పోగొట్టినట్లయితే, యీ బాధను పొందడానికి తిరిగి నువ్వు జన్మయెత్తవలసిఉంది. అందుచేత నీకు కర్మరాహిత్యం చేయడానికే నీ వ్యాధిని నేను నయం చెయ్యలేదు' అని చెప్పాడు.

ఆ మాటలు వినగానే మాధవదాసు 'తన అజ్ఞానానికిక్షమించమని, భగవంతుని కాళ్ళమీద పడ్డాడు.

భగవంతుడు చెప్పినట్లుగా, మూడురోజులు అయిన తరువాత మాధవదాసుకువ్యాధినిమ్మళించింది. తన శేషజీవితాన్ని భగవద్భక్తితోనే గడిపిన మాధవదాసు చివరకు మోక్షాన్ని పొందాడు.

—మహేష్

ఆంధ్రదేశంలో బహుళ ప్రచారంలోనున్న

సినిరికార్డింగ్ డాన్సు బృందాలు

ఉదయకుమార్

'కళాకోసమె కోటి విద్యలు' అన్నట్టు జానపద పద్ధతిపోయి దానికి ఈ ప్రపంచంలో ఎంతమంది ఎన్ని అవస్థలు పడుతున్నారో! ఆంధ్రదేశం పౌరాణిక, చారిత్రక, బుర్రకథలు, వీధి భాగవతాలు, పౌరాణిక నాటకాలు మొదలగు వాటికి పేరుపొందింది. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రకం సినీ కార్యక్రమాలు ఎన్నివస్తే, వాటిలో ప్రధానంగా ప్రధానంగా పేర్కొనదగ్గది 'సినీ రికార్డింగ్ డాన్సు'. సినిమా పాటల రికార్డులు వేసి పాట కనుగుణంగా సినిమాలలో నటించిన పాత్రలు ఎలా నృత్యం చేసారో సరిగా అదే పద్ధతిలో నృత్యం చేయడం 'సినీ రికార్డింగ్ డాన్సు' అంటారు. ఇటువంటి సమాజాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇవి ఎక్కువ కనిపిస్తాయి.

ఒక్క గ్రూపులో దాదాపు 10 మంది సభ్యులు ఉంటారు. వారిలో అందరూ మంచి కళాకారులు. సినిమాలకన్నా సాంకేతిక విద్యలు. ఇలా ఉన్నవారు కళాకారులే. ముగ్గురి నలుగురి ప్రధాన పాత్రధారులు. సేకప్, డాన్సింగ్ విద్యాలు, మైక్ సిస్టమ్, అమర్చడం, లైట్లు మొదలగు ఉంటారు.

ఈ గ్రూపులో ఆర్గనైజర్ ఒకరుగా ఉంటారు. అతడు ఈ సమాజానికి అధ్యక్షుడు. ప్రదర్శనలు ఏర్పాటు అతను చూసుకుంటాడు. కార్యక్రమం సమర్పించినవి. ఒకటి సాధన, రెండవది సాగర్. సాధన సంస్థలో ప్రధాన కళాకారుడు శ్రీ బి. చక్రవర్తి. ఈయన శ్రీ అక్కినేని నాగేశ్వరరావును అనుకరిస్తూ అచ్చు అయనలాగే నృత్యాన్ని చేయగలడు, అభినయించగలడు.

గుడివాడకు చెందిన శ్రీ చక్రవర్తి వయస్సు 26 సంవత్సరాలు. చిన్నతనం నుండి నాటకాలు

మీ. వై.

అంటే అమిత ఆసక్తి ఉండటంతో 1964లో సురభి కంపెనీలోచేరి కొన్ని నాటకాలలో వేషాలు వేశాడు. ఆ తర్వాత అతనిదృష్టి రికార్డింగ్‌డాన్సువైపు మళ్ళింది. రికార్డింగ్ డాన్సు అనే బాగా ప్రాచీన్యం ముఖ్యంగా శ్రీ నాగేశ్వరరావును యథాతథంగా అనుకరించి మంచి ఆర్టిస్టు అనీ, జూనియర్ నాగేశ్వరరావు అని

నాట్యబృందములు వ్యవస్థాపకులు : శ్రీ కరుమజ్జి ఎర్రయ్య

చక్రవర్తి

అన్నారన్నట్టే, ఎన్.టి.రామారావు అభిమాన సంఘాలవారు సాగర్ గ్రూపు ప్రదర్శనను పోటీగా ఏర్పాటు చేస్తూ ఉంటారు. ఇలా రెండు గ్రూపుల కళాకారులు వెళ్ళి అక్కడ రెండు వర్గాలవారిని సంతోషపరిచేవారు.

సాధనలో, సాగర్‌లో శోభన్‌బాబు, కృష్ణ, కాంతారావు, జగ్గయ్య, హీరనాథ్, చంద్రమోహన్, రామకృష్ణ వంటి ఇతర నటులను అనుకరించే కళాకారులు ఉన్నారు. రాజేడియన్ పాటలకు నృత్యంచేసే కళాకారులు సినిమాలలో రాజబాబు, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రేలంగి మొదలగు వారు ఎలా నటిస్తారో అచ్చు అదేవిధంగా నటిస్తారు. విజయలలిత, జ్యోతిలక్ష్మి, హంసం, గీతాంజలి మొదలగువారు చేసే క్లబ్ డాన్సులను అనుకరించే కళాకారిణులు ప్రత్యేకంగా ఉన్నారు.

వినాయకచవితి, దేవీనవరాత్రిపర్వాలు, శ్రీరామనవమి ఉత్సవాలు, ముక్కోటి ఏకాదశి, కృష్ణాష్టమి, గాంధిజయంత్యుత్సవాలు, సంక్రాంతి పండుగ, విజయాలు, వార్షికమహోత్సవ మహోత్సవాలు మొదలగు సందర్భాలలో ఈ సినీ రికార్డింగ్ డాన్సులను ఎక్కువగా ఏర్పాటు చేస్తూ ఉంటారు. బృందంలోని కళాకారులు నిరుజు నెలకు 10, 15 కార్యక్రమాలు యిస్తూ ఉంటారు. శ్రీ జగన్నాథ్, శ్రీ ఉదయకుమార్ ఇరువురు సమాజాలు. వీరు కాక మరి కుమారుడు, ఉదయకుమార్‌కు కుమారుడు ఉన్నారు.

శ్రీ చక్రవర్తి గుడివాడలో కొద్ది

(మిగతా 11 వ పేజీలో)

మీ బ్లేడు ఇక్కడుంది

ఎన్సర్

సోర్డ్‌షార్ప్స్

స్టెయిన్‌లెస్ స్టీల్



ఎన్సర్ సోర్డ్‌షార్ప్స్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి : 509, ప్రసాద్ చాంబర్స్,
కవి అంధేరి, ఒపేరా హౌస్,
బొంబాయి-400 004
మద్రాసు : 1-ఎ, లిమిటెడ్ కాలేజ్ ఎక్స్టెన్షన్,
మైలాపూర్, మద్రాసు-4

ensor SWORDSHARP
STAINLESS STEEL

TT. 2610A. TEL.

వారఫలాలు

24-6-1973 ఆదివారం నుండి

30-6-1973 శనివారం వరకు

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం)

అవసరమైన ప్రయాణ కలుగుతుంది. లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాల్లో శ్రమకు గురికాగలరు. వారం మధ్యలో వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు జాగుంగాయి. సాంఘిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంగాయి. మాతవ వ్యవహారాలు లాభిస్తాయి. వివాద కాలక్షేపాల్లో నిల్గొంటారు. కుటుంబ సంతోషం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మాతన విషయాలను తెల్సుకొంటారు.

వృషభం:

(కృ 2,3,4 పా. రోహిణి, మృ 1, 2 పా)

మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. సాహసముతో జూడిన వ్యవహారాలు జయం గాంగి. సంతానానికి విద్యాసంతోషాలు లభిస్తాయి. వారం మధ్యలో స్థిరచేతన్నైన కార్యక్రమం వింటారు. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో చేతిక్కిన అవకాశాలు జారిపోవచ్చును. పుణ్యకార్యాలు చేస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి జాగుంటాయి. వ్యాపారంలో మాతనానవకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది.

మిథునం:

(మృగ 3, 4 పా. ఆర్ద్ర, పున 1,2, 3 పా)

అన్ని వ్యవహారాల్లోనూ గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో మాతనాన మార్గాల ద్వారా లాభాయం పెరుగుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. వారం ఆఖరు ప్రయాణమైనా ప్రయోజనం మరొకరికి కాబట్టును. మీ ప్రయత్నాలకు తగిన ఫలితం కన్పిస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

కర్కాటకం:

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

మీ కార్యక్రమాలు అనుకూలంగా పురోగమిస్తాయి. దివ్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. శుభకార్యాల విషయాలలో అభివృద్ధిని పొందగలరు. స్థిరాస్తి వ్యవహారాలు జాగుంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో పాత సమస్యలు తీరి జాగుంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి జాగుంటాయి. వ్యాపారంలో మాతనావకాశాలు లభిస్తాయి. వివాద కాలక్షేపాల్లో పాల్గొంటారు. మీ ప్రయత్నాలవల్ల ముగ్గురుకు ఫలితం ఉంటుంది.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఏ వ్యవహారంలోనూ తుందరపడి మీరు ఆధరపడరాదు. తగదు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసముతో జూడిన వ్యవహారాల్లో నష్టం గాగలదు. వారం మధ్యలో మాతన వ్యవహారాలు జాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు జాగుంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఆర్థిక వ్యవహారాలు జాగుంటాయి. మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం జాగుంటుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో అవసరమైన ప్రయాణానికు గురికాగలరు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషికి తగిన ఫలితాలు వస్తాయి. వారం ఆఖరులో వృత్తివ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

కొన్ని వ్యవహారాల్లో మీకు అనవసరమైన అడ్డంకులు కలుగుతాయి. సాటివారితో వాదనలివి దాలుతి జగవు. మీ కార్యక్రమాలకు మిత్రులు వస్తారు. వారం మధ్యలో సాటివారితో రహస్యం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అవసరమైన ప్రయాణం చేస్తారు.

వృశ్చికం:

(విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. మాతన విషయాలను తెల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో బంధువులు నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. [illegible] వారి ఆఖరు కుటుంబ సంతోషం. వారం ఆఖరు కుటుంబ సంతోషం. ధనస్థితి [illegible] ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి.

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తర 1 వ పా.)

మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు జాగుంటాయి. సాహసముతో జూడిన పనులకు కూడా మీరు యోచించి ప్రయత్నం చేయవలసి వస్తుంది. వారం మధ్యలో వ్యాపారంలో శుభాయత్నం పెరుగుతుంది. సంతానానికి విద్యాసంతోషాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో ధైర్యకార్యాలు నెరవేరుతాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు జాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాల్లో మెరుగుపడగలరు. పుణ్యకార్యాలు చేస్తారు. మీ కార్యక్రమాల్లో అడ్డంకులు కలిగే వాదనలు అధికంగా ఉంటుంది. వారం ఆఖరులో వ్యాపారంలో మాతనావకాశాలు లభిస్తాయి. వివాద కాలక్షేపాల్లో పాల్గొంటారు. మీ ప్రయత్నాలవల్ల మనుమరుదు ఫలితం ఉంటుంది.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2 పాదాలు)

మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. కళాత్మకరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. వారం ఆఖరులో రుణదాతలు నిమిత్తం పోయే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి. సాటివారిలో గౌరవం జాగుంటుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

మీనం:

(పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వ్యాపారంలో అభివృద్ధి జాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు. తల్లిగారింట్లో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. మీకు వ్యవహారాలు లాభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు. తిరుగుతాయి. సోదర్యం వారం ఆఖరులో సాటివారి సహకారంతో ఆర్థికంగా లాభం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

గ్రహ సంబంధములు

దిగాకరుని వెంకటసుబ్బారావు

(గత సంచిక తరువాయి)

వివిధావస్థలందు ప్రాప్తించు ఫలములు...

శయనము— రాహువు— బాల్యమందలి అనారోగ్యత, కష్టములు. అనంతరము వ్యవసాయలాభము, ఆర్థిక లాభము, మేధ, వృషిళ, కన్య, మిథునములందు అధిక ధన మొసగును.

కేతువు— ధనప్రాప్తి. ఆరోగ్యభంగము.

ఉపవేశన— రాహువు— దారిద్ర్యత, చిరకాల వ్యాధులు, గౌరవము సుఖహీనత.

కేతువు— బాధలు, శత్రుత్వములు, శత్రుభయము, సర్ప, చోర భయము.

నేత్రపాణి— రాహువు— ధనసమృద్ధి, వ్యాధి దృష్టి సౌందర్యత, శత్రుభయము, సర్ప, చోర భయము.

కేతువు— నేత్రవ్యాధి, దొంగలవలనివస్తువు మనస్థితి మతమందుదు.

ప్రకాశము— రాహువు— విద్య, కీర్తి, సుఖము, అధిక ధనము.

కేతువు— రాజసేవ, విదేశయానము, ఆర్థిక సంపద, దైవచింతన, ఉత్సాహము, పరాక్రమ.

గమన ఐ— రాహువు— ధనము, సంతానమువలని తృప్తి, శత్రుభయము, విద్యాప్రగతి, ఉదారత, సంఘమందు గౌరవము.

కేతువు— ఉత్తమ గుణములు, కీర్తి, విద్యాభివృద్ధి, కుటుంబ సంతోషము, సంఘమందు ఉన్నత స్థానము, ధనవృద్ధి.

అగమము— రాహువు — ఆనారోగ్యత, దారిద్ర్యము, సౌకర్యలోపము, కష్టము, దురాలోచన, లోభత్వము, కామాధిక్యత.

కేతువు— దారిద్ర్యత, అనత్యభాషణ.

సభాగత— రాహువు— ఆర్థిక సంపద, విద్యాధిక్యత, సుగుణములు, గర్వము, మాతృ విద్యలందు ప్రీతి.

కేతువు— గర్వము, అహంకారము, అధిక కామోద్రేకము. వివాహత్వము, లోభిత్వము అత్యాశ, జూదమందు సర్వరితవము.

ఉపగమ— రాహువు— ధన సమృద్ధి, కష్టములు, బంధువులతో విరోధ భీతి భయములు, కఠిన మనస్సు, ఉద్వేగములు.

కేతువు— వ్యాధులు, శత్రుత్వము, పరదారాచరణము, మూర్ఖత, ఉష్ణముల నాయుకత్వము.

భోజన— రాహువు— అలసట, పాపకారితనము, గృహ సౌఖ్య రాహిత్యము, పిరికితనము, అశాంతి, దారిద్ర్యత.

కేతువు — అధిక ప్రయాణములవలని బాధలు, నిదా తిప్పట.

వృత్తిలిప్త— రాహువు —వ్యాధి, అరిక కష్టములు, శత్రుభయము, నీచ కృత్యాచరణము, నేత్రవ్యాధి.

కేతువు—పాప కార్యచరణము.

కౌతుక— రాహువు—వ్యభిచారము, స్వైర వర్తనము, కుటుంబమందుదు, సంఘమందు గౌరవ స్థానము.

కేతువు—అతి కామాసక్తి, పాప కార్యాచరణము, చెడు అలవాట్లు, దారిద్ర్యత, నిదా తిప్పట.

నిద్ర —రాహువు —తెలివితేటలు, కీర్తి, కుటుంబ సౌఖ్యము, సుగుణములు, ధనము, స్థైర్యము, గర్వము.

కేతువు —అభివృద్ధి, స్థిరాస్తి, సుఖ జీవనము.

పరాశర మతమున భోజనావస్థ నొందిన పాపులు వారు నీతి నొందు భావ కారకత్వము క్షీణింపజేతురు. నిద్రావస్థ నొంది నప్పుడందు శుభ ఫలదాతలు, వీరికు పాప గ్రహ సంబంధము ప్రాప్తించరాదు. శయన లేక నిద్రావస్థ నొంది వంచు మందున అకాల మరణము, శయన లేక భోజనావస్థ నొంద దిశతిరిగిన్న దుఃఖము, అధికార పతనము ఫలములు.

ఆవస్థా నిర్ణయము పరాశరహోరా భాగమందు వివరింపబడినది.

[ఇంకా వుంది]



ఆంధ్ర క్రీడారత్నాలు:

'కలియుగ భీమ' కోడి రామమూర్తి

(ప్రపంచ క్రీడారంగంలో ఆంధ్రుల కీర్తి జ్యోతిని వెలిగించిన 'కలియుగభీమ' కోడి రామమూర్తి నాయుడు 1880 లో విజయనగరం సమీపంలోని పీరమట్టలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. విద్యాభ్యాసం విజయనగరంలో. చిన్నప్పటి నుండి వ్యాయామ క్రీడలంటే ఆసక్తి చూపేవారు. మూడవ పారం చదువుతూండగా ఒకసారి వూబిలో దిగబడిన ఎద్దుని ఎవ్వరు సహాయమూ లేకుండ ఒక్కరే రక్షించి విజయనగర వాసులను ఆశ్చర్యపరిచారు. కొద్దికాలం 'డ్రిల్‌మాష్టర్'గా పని చేశారు. అప్పుడే మద్రాసులో 'బాక్సింగ్' పోటీలలో పాల్గొని అనేకపార్శ్వ విజయాన్ని సాధించారు.

రామమూర్తి గారికి వ్యాయామ క్రీడలలో గల అభిరుచిని తెలుసుకొన్న తుని మహారాణి ధన సహాయమిచ్చి ప్రోత్సహించుటయే కాక సర్కస్ కంపెనీ ప్రారంభించుటకు కూడా తోడ్పడ్డారు. ఈ సర్కస్ కంపెనీ దేశం నలుమూలలా అనేక ప్రదర్శనలు యిచ్చి 'మెప్పు' పొందింది. నాయుడుగారి బలప్రదర్శనలు చూడటానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చేవారట. ఒకసారి రామమూర్తిగారు సర్కస్ గుండారమ్ పెద్దగాలితుఫానుకు కూలిపోగా సర్కస్ ఏనుగు త్రెంచుకొని రామమూర్తిగారి నాతిమీద కాలువేసి త్రొక్కిపారిపోయింది. అది చూచిన జనం రామమూర్తి చనిపోయి వుంటాడని అనుకున్నారు. కానీ ఏనుగు కాలి క్రిందపడికూడా నాయుడుగారు చెక్కుచెదరలేదు. అప్పటినుంచి ఏనుగునూ చాతిపై నిల్పించుకొనుట వారి సర్కస్ ప్రదర్శన లలో ఒకటైనది. ప్రపంచ బలప్రదర్శనములలో యిది ఎంతో ఆసక్తి కలిగించినది.

1907 లో జగద్విఖ్యాతి పొందిన ఈజిప్ట్ శాండో మన దేశానికి వచ్చినప్పుడు పోటీకి ప్రతిసవాలు చేయకలిగిన ధీరుడు ఒక్క రామమూర్తిగారు ఒక్కరే. ఐరోపా, యింగ్లాండు దేశాలలో పర్యటించి కొన్నివందలకు పైగా ప్రదర్శనలు ఇచ్చి అందరి ప్రశంసలనూ పొందిన మొదటి ఆసియావాసి మన రామమూర్తిగారు. వీరి ప్రదర్శనములు చూచిన బ్రిటిష్ చక్రవర్తి ఎంతగానో ఆయనను అభినందించారు.

రామమూర్తి చాతి చుటు కొలత 48 అంగుళాలు. వూపిరి బిగపట్టినప్పుడు ఒక అడుగు పెరిగేది. అంటే కొలత 60 అంగుళాలు అయ్యేదన్నమాట. యీ రోజుకూ ప్రపంచంలో వూపిరి బిగపట్టి 12 అంగుళాలు చాతిచుటు కొలత పెంచగల మొనగాడు లేడనడం అతిశయోక్తి కాదు.

కోడిరామమూర్తిగారి సర్కస్ ఆ కాలంలో అందరి మన్ననలు పొందినది. ఆంగ్లేయులు, మన రాజకీయనాయకులు రామమూర్తి గారికి అన్ని విధముల అండదండలు ఇచ్చారు. జాతీయ కాంగ్రెసు మహాసభలలో ప్రత్యేక లవ్వేనముపై ప్రదర్శన యిచ్చి బాలగంగాధరతిలక్ మొదలగు వారి ప్రశంసలు పొందిన ఘనత రామమూర్తి గారికి దక్కింది. రామమూర్తిగారు కుస్తీలో తమను ప్రపంచంలో ఎవ్వరైనను వోడించిన పెద్ద బహుమతి యివ్వగలనని చేసిన డాంబికపు జవాబు యివ్వగల సాహసవంతుడెవరూ ఆ రోజుల్లో కనిపించలేదు.

యింతటి బలశాలి రామమూర్తిగారు స్వభావమైన కాకపోతే అంటే ఏదైనా పనికి ఆశ్చర్యపోతారు. కనీసం కోడిగ్రుడ్డు కూడా ముట్టుకునేవారు కారు. అంతేకాక తన సిద్ధాంతం తన శిష్యులు కూడా ఆచరించేట్లు చేశారు. పాటయోగాభ్యాసము చేసేవారు.

రామమూర్తిగారి కీర్తిబలప్రదర్శనంలో తెలిసినంతగా, వారు చేసిన దానములు లోకానికి తెలియవు. దీనికి కారణం వారు చేయు దానములు గుప్తంగా యుండుటయే! మచిమోరు కోటి రూపాయలకు పైగా దానములు చేసి అప్పటి జమీందారులు, సంస్థాన అధివేతలు కన్న గొప్పదాత అయిన మహాపురుషుడు తాను మూర్తి. వీరి సర్కస్ కంపెనీలో పట్టే లాభమంతటినీ ఎప్పటికప్పుడు బీదలకు, పేద విద్యార్థులకు యిస్తూండేవారట. ఇంతగొప్ప బలశాలి, దాత తన 55వ ఏట డబ్బు లేక అనేక కష్టములు అనుభవించారు. కాశీ హిందూ విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు పండిత మదన మోహన మాలవ్య రామమూర్తిగారి దారిద్ర్యం గురించి తెలుసుకొని తన విశ్వవిద్యాలయంలో వ్యాయామ విద్యనలహోదారునిగా నియమించారు. అనేక బిరుదులు పొందిన, జగద్విఖ్యాతి గాంచిన ఆంధ్రరత్న, కలియుగ భీమ కోడి రామమూర్తి నాయుడుగారు దేహత్యాగం 1938 జనవరి 6 న తన స్వస్థలమైన విజయనగరమున కన్నుమూశారు.

రామమూర్తిగారు ప్రదర్శనములలో ఎక్కువగా అందరినీ ఆకర్షించినవి పెద్ద యినుప గొలుసును త్రెంపడం, నడుముకు గొలుసు బిగించుకొని దానిని కార్లకు తగిలించి, కార్లు నడుపగా కదలకుండా నిలబడుట, చాతిపై పెద్ద బరువురాతిని పుంచుకొని పగులకొట్టించుకొనుట మొదలైనవి.

రామమూర్తిగారు పహిల్వాన్‌గారి వద్ద శిక్షణకము పొందిన వారిలో దేశంలోని అన్ని ప్రాంతాలవారూ వున్నారు. ఆంధ్రులలో పైడిరాజు, రోళ్ళ సీతారామయ్య ముఖ్యులు.

మహాక్రీడావేత్త, తెలుగు కీర్తిఖండాంతరములు వ్యాపింప చేసిన కోడి రామమూర్తిగారిపేర విజయనగరములో ఒక వ్యాయామ కళాశాల, క్రీడాంగణము నిర్మించి, వారి ఆశయం ప్రకారం వ్యాయామ క్రీడలలో యువకులను ప్రోత్సహించడం మన రాష్ట్రప్రభుత్వం చేయవలసిన కనీస ధర్మము.

— ఉషశ్రీ

చెల్లూరి నీతారాజేశ్వరరావు



ఎందరో మహానుభావులు

(గత సంచిక తరువాయి)

ఆ వూర్లో హోటల్ బండి వుంది. రచ్చబండ ఎప్పుడూ రాజకీయాలకి ప్రసిద్ధి. కారం, కారం పర్చిన అక్కడే నలుగురూ ఉంటారు. ఆరోజు అక్కడ చేరిన చిన్నాపెద్దకి, పూపిరి పీల్చడం కూడా యిష్టం లేక పోయింది. అంతా స్పెషల్ వార్త మీద, దృష్టి కేంద్రీకరించారు.

న్యూస్ తెప్పించి ఆంధ్రి అనువాదంగా మాశారు.

ముసలి ముగుడు పడుచు పెళ్ళాన్ని చూసినట్లు చూశారు.

"నిజం సార్... మా తాత పారిపోయాడు. ఆ తరవాత నాలోకు పుట్టిన పోస్. బబ్బడ్డమని తెలిస్తే, ఈ నారి అనబడేయాళ్ళ లోకి ప్రాణి ప్రమాణంకూడ చేశాడు. ఈ వూరికి అతడే 'నడచే వార్తాపత్రిక' తనుకేకపోతె వూరికి మనుగడే లేదని, అతడి పుడ్డేశ్యం. అరుణోదయాన్నుంచీ, అర్థరాత్రితాకా దా, అన్ని రుళ్ళు తిరుగుతూ కాస్త కూడా విశ్రాంతి తీసుకుంటూ వెంటనే ప్రకటన చేసి జనానికి, మేత పడేస్తుంటాడు.

"ఏమో.. నమ్మం. సీతాపతికి, లక్ష్మి పతికి, డెబ్బలోటా?

ఈ యిద్దరికీ కలలోకూడ విరోధరరదు.'

'పిల్లు పాలులా కల్సిపోయారు'

జనం కామెంటు చేస్తున్నారు. తక్కు పరుగున తెచ్చిన ఆంధ్రి మొట్టమొదటి వార్త, పిల్లు కారి పోవడం మాని, ఇంచరికాపే పింది. అయితే నాతో టి.వికి రండి, అని జనాన్ని పిలవాల్ చేశాడు. అంతా వెంట పడ్డారు.

టి.వి. దగ్గర తిరివాళ్లలా వుంది.

లోపల్నుంచి వ్యాఖ్యాత వినిపిస్తోంది.

ఆపారి గర్వంగా చూశాడు.

లక్ష్మీపతికి కూడ యించుమించు సీతాపతి ఈడే వుంటుంది. 'లక్ష్మి' లేకపోయినా బ్రహ్మాండమైన తెలివితేటలున్నాయి. అతడే ఎన్నో సార్లు సీతాపతిని కాపాడాడు. అని జనానికి తెల్సు. సీతాపతికి కూడ లక్ష్మీపతి పైన నమ్మకముంది. 'పెళ్లాం దగ్గరలుకన్న విశ్వాసం దాస్తాడేమో కాని లక్ష్మీపతి దగ్గర ఏమీ దాయడు. అతడి సలహా, సాయం లేకుండా ఏ పని పనయినా చేయడు. ఇద్దరిదీ ఒకేమాట, ఒకే బాట. మనుషులు వేరయిలా మనసులు ఒకటే. అంటే రెండూ ఈజాయిన్ట్‌లూ ఒకటే.

ఆటువంటి యిద్దరి మధ్య పొరపాట్లు రావడం సామాన్యమా?

అందుకే జనం కాదా, మొగ పోడాలేకుండా, రాయ్‌లాని వీరే 'గాడువు' లెక్కచెయ్యకుండా చల్లటిగాలి విస్తున్నది. తెల్లటి మేఘాలు టి.వి.కి ఎగబడి పోయాయి.

"జాగ్రత్త గా వాళ్ళాడు. సీతాపతితో విరోధం అపకారమే. నువ్వు ఎదిరించి నువ్వు పెట్టుకున్నదం ఈ వూర్లో జరగదు." సీతాపతి గర్జిస్తున్నాడు.

"తగ్గలేదోయ్. అట్టే డప్పులు కొట్టకు. నీ డబ్బు పట్టేం చెయ్యలేదు. నువ్వు నీకిచ్చే జీతం నీకే తిప్పికొడతా. నువ్వు చేసిన పాపాలు పుట్టి అవ్వేసి ప్రజలకి పంచి పెడతా. వెలిపిలాయి లోని వెయ్యి చూపిస్తా" లక్ష్మీపతి ధీమాగా అన్నాడు.

"పరవేయ్యి. నీ తిమ్మిరి ఏమిటో నేనూ చూస్తా? నా చేతిక్రింద పనిచేసి నన్ను ఎదిరిస్తావా? గోరీ పెట్టుకొని ఈ వూర్లోనే నువ్వు పట్టుకుని సంధులో నీబతుకుతావు. ఈ రోజు నాలుగు వేళ్ళు తొలిపికి పాగ సే, కళ్ళు పత్తి చూపిస్తాయి. చూస్తా....నాకూడ పోటీ చేసి ఎమ్.ఎల్.ఏ అవుతావో? నీలాంటి పనికిమాలినవాళ్ళ ఢిల్లీలో కూర్చుంటే మేల గాలు తొడిగించుకుంటాయేమో? నీయోగ్యత పట్టి మీరంతా డబ్బు పరిచేసి... నిన్ను నీకాలంలోకి తొక్కేస్తా..." సీతాపతి రంకె వేశాడు.

"అలా పగటి కలలు కనకు. ప్రజలు వెర్రి వెధవలనుకోకు. నీ 'అయిదేళ్ళ' పుచ్చుకుని 'వోటు' వడేయటానికి.... నీ జాతకాన్ని ఏదవందే పళ్ళు నమ్మరు. నీ డిపాజిట్ పోతుందా, చూసుకో...తాలు" లక్ష్మీపతి కసాలీ చేశాడు.

జనం తిమ్మిరెక్కిపోయారు.

వాళ్ళకి కాలిపోయింది మేత శాంతించింది. ప్రజలు గొప్పవారు కదా....

తమంతట తాము రెండుగా చీలి అబద్ధాన్ని ఎగతాళిస్తున్నారు. 'ఛీ' యిస్తున్నారు. కాపాడ్డం నంత వాదాలకి దిగుతున్నారు.

సీతాపతి మీటింగ్ పెట్టాడు. 'లక్ష్మీపతిని నమ్మవద్దన్నాడు. పరోపకారి పక్షులంత మన్నాడు. అలాంటివాడు ప్రజాసేవకి పనికి రాడన్నాడు.

"సీతాపతి పుత్త దొంగ. ఈ దేశానికి పీడ పురుగు. ఇన్ని కోట్లు పీదల రక్తం త్రాగి బలిసిపోతున్నాడు. ఇటువంటి పెట్టుబడి దారుల్ని నమ్మి దేశాన్ని పాడుచేయకండి. పోషిలజానికి ముక్కోటిదానియకండి" అన్నాడు లక్ష్మీపతి సభలో. సభయ్యాక పీదవాళ్ళకి అన్నదానం కూడ వడ్డించాడు.

సీతాపతి మనసు కొట్టాడు.

* * *

ఎండ చప్పబడిపోయింది, డిపాజిట్ రాని అభ్యర్థుల సూర్యుడు సిగ్గుపడి, వడమటి కొండల్లో దాక్కుంటున్నాడు. మనవిజయం సాధించిన అదృష్టవంతుడి ఉత్సవాల్లో పిల్లటిగాలి విస్తున్నది. తెల్లటి మేఘాలు పిలిగిలో, ఎల్లెడ్ వాగ్దానాలతో పెనవేసుకొని వున్నాయి.

లక్ష్మీపతి ఏకే మీద పాలం. గట్టుపై కొలువున్నాడు. ఇరువైపుల చేలని, ఎండిన కాలవని చీలు గొట్టుకుని చేపలకోసం మురికి పిసికే కుర్రాళ్ళని దాటుకుంటూ నెమ్మదిగా పోతున్నాడు.

ప్రజల కోరికమీద అతడూ బామపక్షి పడేశాడు. సీతాపతిగారి యింటా ఆనందాలే సీతాస్వామి వున్నాడు. అతడూ నెమ్మదిగా ఇలా పుంజుకుంటున్నాడు. చలిపిలా పోతున్నాడు. మోషిమాత్రం ముందిపాయి. కోరికల నిజాయితీ కోసం కలవెరపడుతుంటాడు. తుపాన్ వింతలోకి అంటేగాని, కిటకిటలు పిసికి పిడుగు. ఎంతమాత్రం కాదర్ వెయ్యడు. ఎలాంటి బలహీనత దగ్గర ఎవ్వరికీ లొంగడు

సీతాస్వామిలాగే టోలోవున్నాడు. ప్రజ్ఞనే ఇంజన్ నీళ్ళు తోడుతూంది. పాలూ త్రాగుతూ తలవిత్తాడు.

లక్ష్మీపతి పడదిపక్కన్నుంచి. పలకరిస్తూ వున్నాడు.

తొందరిగా ఎదురుపోయాడు. నా కోసం నీవాకు రావాలా అన్నాడు. తనిపేర కబురుపంపితే రానా అన్నాడు. శ్రమ యిచ్చినందుకు క్షమించమన్నాడు.

లక్ష్మీపతి చిన్నగా నవ్వాడు.

సీతాస్వామి కొబ్బరి బొండాలు తీయించాడు. ఆతిథ్యం పూర్తయ్యాక, పద్దిపనేమిటో పెల నివ్వమన్నాడు.

లక్ష్మీపతి ఉన్న, పెలగించి, కాండం కుడ్యాలాగా కళ్ళు మిటకరించి, కాళ్ళు తప్పి, సీతాస్వామి.... నమస్కారం సంగతి నీకు వేరే చెప్పక్కర్లేదు. ప్రస్తుతం మన యిద్దరి ఆశయం ఒకటే... అంతే... సీతాపతిని పోడించడం! మనిద్దరం విడివిడిగా పని చేసే సీతాపతిపుంజాలుంటాయి....మనకు: అల్లాడిల్లా గాడు.

వాకు ఎలక్షన్లన్నా, పదవులన్నా అసహ్యం. ఆ సంగతి నీకూ బాగా తెల్సు. మనిద్దరిలో ఎవరు గెలిచినా ఒకటే. రెండూ వుండి పాడిలు పడేస్తాయి: మన ఆశయాలు ఉమ్మడిగా ప్రయోగిస్తే, సీతాపతి ఉత్తమిపోవడం కాయం.

"నిజంసార్. నీస్వామి ఉత్సాహంగా అన్నాడు.

కనుక, నేను డ్రాప్ అయిపోతా. రంగంలో నువ్వే వుండు. సీతాపతినొకటి అడిగిస్తా.... నిన్నే ఎం. ఎల్. ఏ. చేస్తా."

"మీరే వుండండి సార్.... నేను త్యాగం చేస్తా. సీతాపతితాంటి పెద్దలాంటివాళ్ళు కాదు పెనక్కి లాగాలని కాని.... నాకు పదవులెందుకు.

(మిగతా 111 వ పేజీలో)

నేటి మహిళల ప్రధాన సమస్య

మహిళల వ్యాసరచన పోటీ ఫలితాలు!

మొదటి బహుమతి రు. 250 పొందిన వ్యాసం.

భారతీయ మహిళల పరిస్థితులపై పూజ్యశ్రీ వివేకానందస్వాములవారి అభిప్రాయాలను తెల్పుకోవాలనే సంకల్పంతో 'ప్రబుద్ధ భారత్' పత్రికా విలేఖరి క్రీ. శ. 1898 వ సంవత్సరంలో స్వామిజీని కల్సుకొని భారతీయ మహిళల సమస్యలపై కొంతసేపు చర్చించి, "అయితే స్వామిజీ!..... నేటి మన భారతీయ స్త్రీల సమస్యలను పరిష్కరించడానికి మనం ఏం చెయ్యాలి?... నేటి వాళ్ళ పరిస్థితులు మీకు సంతృప్తికరంగా వున్నాయా?" అని అడిగేడు.

అందుకు స్వామిజీ, "లేవు. ఎంతమాత్రం లేవు. వాళ్ళ పరిస్థితులు ఎంతో దయనీయంగను, దారుణంగాను వున్నాయి!..... అయితే యిందుకు మనం చెయ్యవలసిన దల్లా ఒక్కటే!.....మనతో సరిసమానంగా చదువుకోనేటందుకు వాళ్ళకు తగిన అవకాశాలను పుష్కలంగా ప్రోత్సహించడం వినా మన పురుషులు వాళ్ళకోసం మరేదీ చెయ్యనక్కర్లేదు. స్త్రీల సమస్యలను పరిష్కరించడానికి, పురుషులు ప్రయత్నించేకంటే ఆ పరిష్కార బాధ్యతను వాళ్ళకే వదిలి. పెట్టడం మంచిది!.....తమ కిష్టంలేకరంగా వుండే అన్ని సమస్యలను తమంతట తామే పరిష్కరించుకోడానికి అవసరమయే శక్తి సామర్థ్యాలను ఉత్తమ విద్య ద్వారా ఎవరైనా పొందగలరు. కాని ఏది ఉత్తమ విద్య అనే విషయమై మన వాళ్ళకు యింతవరకూ స్పష్టమైన అభిప్రాయం ఏది ఏర్పడలేదు!" అని సమాధానమిచ్చేరు. ఇందులో ఎంతో సత్యముంది. తమకుగల సమస్యలేవిటో, వాటి పరిష్కార మార్గాలేంవిటో ఉత్తమ విద్యా సంపన్నులు చప్పున అర్థం చేసుకోగలరు.

సుమారు రెండువేల మూడు వందల సంవత్సరాలక్రితం—విధవ స్త్రీలకు పునర్వివాహ స్వేచ్ఛ, కల్పుకున్న భర్తకు విడాకులిచ్చి, నచ్చిన మరొకడిని వివాహమాడే స్వేచ్ఛ అన్ని కులాల స్త్రీలకు వున్నట్లుగా కౌటిల్యుని అర్థశాస్త్రంలో "ధర్మస్థీయము అధ్యాయం—2, ప్రకరణం 59" చదివితే విదితమవుతుంది. అయితే అనాడు పురుషుడు కొక న్యాయం, స్త్రీల కొక న్యాయం వున్నట్లు కౌటిల్యుని అర్థశాస్త్రంలోని కొన్ని విషయాలనుబట్టి తెలుస్తోంది!.....నేటి మన భారత దేశ రాజ్యాంగం స్త్రీ పురుషులకొకే న్యాయాన్ని ప్రసాదించేదిగా రూపొందింది. కాని దురదృష్టవశాత్తూ మన స్త్రీలలో అధిక సంఖ్యాకులు—పురుషుల ఆహంకార పూరితమైన మనుధర్మానికి, మూఢాచారాలకు, నేటి కాలానికి సరిపడని మతసంప్రదాయాలకు విలువ నిస్తూండడంవల్ల తమ సమస్యలను తాము పరిష్కరించుకోలేని నిస్సహాయ స్థితిలో వున్నారు.

గత చరిత్ర తిరగేసి చూసినట్లయితే మన దేశంలో జరిగిన సంస్కరణలు చాలవరకూ అగ్ర కులాల వాళ్ళకు సంబంధించినవే! సతీ సహగమనం, వైధవ్యం యిట్లాంటి అత్యంత దుఃఖ భూయిష్ఠమైన, దురదృష్టకరమైన సమస్యలన్నీ అనాది సమాజంలో వెనుకబడినవారిగా పరిగణింపబడిన అగ్ర కులాల వాళ్ళకు సంబంధించినవే!.....మన సమాజంలో అగ్ర కులాలవారిచే అనాగరికులుగా నేడు కూడా మాడబడుతున్న కులాలకు చెందిన స్త్రీలకు యిట్లాంటి సమస్యల బాధ అప్పుడూ, యిప్పుడూ ఆస శెప్పుడూ లేదు!.....మొగుడు చచ్చినా లేక యిష్టం లేకపోయినా మళ్ళీ మరొకడిని పెళ్ళి చేసుకొనే స్వేచ్ఛ, పర పురుషులతో కలసి స్వేచ్ఛగా పనిచేసే స్వేచ్ఛ యిట్లాంటి స్వేచ్ఛ లెన్నో వారికి వేలకొద్దీ సంవత్సరాలనుంచీ ఉన్నాయి!

నేడు మన యీ సమాజంలో నాగరికులుగా పరిగణింపబడుతున్న స్త్రీలశాతం కంటే అనాగరికులుగాను, కుసంస్కారులుగాను, అలాగాజనంగాను పరిగణింపబడుతున్న స్త్రీల శాతం చాలా ఎక్కువ. అత్యధిక శాతంలోవున్న యిట్టి స్త్రీలు యీనాడు కోరుతున్నది కడుపునిండా తిండి, కట్టుకోడానికి బట్ట, వుండడానికి యిల్లూను!..... ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలు లేని వర్గ రహిత సమాజమంటే ఏవిటో వారికి సరియగు అవగాహన లేకపోయినా విజయానికి వారు కోరుతున్న దదే!

కేవలం భర్త సంపాదనపైనే జీవించే స్త్రీకై, భర్త పోత్సహం అధికంగా ఉండడం సహజం! స్త్రీలు తమ ప్రతుకు తాము బ్రతకగలిగే శక్తి సామర్థ్యాలు కలవారై నప్పుడు—పురుషుల చేతులలో కీలు బొమ్మలుగా జీవితాల్ని సాగదీసే స్త్రీలకు తప్పుతుంది.

మహిళల వ్యాస రచన పోటీలో ఎందరో పాల్గొన్నారు. వారందరికీ మా కృతజ్ఞతలు!

వ్యాసాలు పంపినవారిలో అధిక సంఖ్యాకులు నేటి మహిళలల ప్రధానసమస్య 'వరకట్నసమస్య' గానే వర్ణించారు. కొందరు కొన్ని ఆర్థిక సమస్యలని గురించి, స్త్రీల శీలసంరక్షణని గురించి రాశారు! మొత్తం మీద రచయిత్రులందరూ వనితా లోకం ఎదుర్కొనే సమస్యలని గురించి నిశితంగా ఆలోచించి విమర్శించారు! పోటీలో బహుమతులు పొందినవారి వ్యాసాలు ఈ వారం, వయివారం ప్రచురిస్తున్నాము. బహుమతులు పొందినవారిని తమ ఫోటోలు, జీవితానికి సంబంధించిన వివరాలు పంపమని తంతి ఇచ్చాము. ఈ సంచిక తయారయ్యే సమయానికి మాకు అందిన వాటిని ప్రచురిస్తున్నాము. మిగిలినవి వయివారం వెయ్యగలము. బహుమతులు పొందినవారిని అభినందిస్తూ ఈ పోటీని విజయవంతం చేసిన రచయిత్రులందరికీ మా కృతజ్ఞతలని మరొకసారి తెలుపుకుంటున్నాము.

—సంపాదకుడు

ఆకుండి సౌమ్యాజ్యలక్ష్మి

అవకాశాలను సృష్టించి దక్కుకోవాలని వాళ్ళను మనస్ఫూర్తిగా ప్రోత్సహించడం వినా మన పురుషులు వాళ్ళకోసం మరేదీ చెయ్యనక్కర్లేదు. స్త్రీల సమస్యలను పరిష్కరించడానికి, పురుషులు ప్రయత్నించేకంటే ఆ పరిష్కార బాధ్యతను వాళ్ళకే వదిలి. పెట్టడం మంచిది!.....తమ కిష్టంలేకరంగా వుండే అన్ని సమస్యలను తమంతట తామే పరిష్కరించుకోడానికి అవసరమయే శక్తి సామర్థ్యాలను ఉత్తమ విద్య ద్వారా ఎవరైనా పొందగలరు. కాని ఏది ఉత్తమ విద్య అనే విషయమై మన వాళ్ళకు యింతవరకూ స్పష్టమైన అభిప్రాయం ఏది ఏర్పడలేదు!" అని సమాధానమిచ్చేరు. ఇందులో ఎంతో సత్యముంది. తమకుగల సమస్యలేవిటో, వాటి పరిష్కార మార్గాలేంవిటో ఉత్తమ విద్యా సంపన్నులు చప్పున అర్థం చేసుకోగలరు.

సుమారు రెండువేల మూడు వందల సంవత్సరాలక్రితం—విధవ స్త్రీలకు పునర్వివాహ స్వేచ్ఛ, కల్పుకున్న భర్తకు విడాకులిచ్చి, నచ్చిన మరొకడిని వివాహమాడే స్వేచ్ఛ అన్ని కులాల స్త్రీలకు వున్నట్లుగా కౌటిల్యుని అర్థశాస్త్రంలో "ధర్మస్థీయము అధ్యాయం—2, ప్రకరణం 59" చదివితే

వి. వి. నరసమ్మ

ప్రతిపత్తి పొందటం మేలాగనేదే నేటి మన దేశంలో స్త్రీలకు ప్రధాన సమస్యగావుంది. తలిదండ్రుల దృష్టిలో సయితం తమ స్వంత బిడ్డలలోని మగపిల్లలపట్ల ప్రత్యేక ఆదరణ, ఆడపిల్లలపట్ల చిన్నచూపు తప్పటం లేదు. మగపిల్లల చదువు సంధ్యల విషయంలో

శ్రీమతి వి. వి. నరసమ్మ

1938లో కృష్ణాజిల్లా దివి తాలూకా అముదాల్లంకలో జన్మించారు. హైస్కూలు విద్య చల్లపల్లిలో, కాలేజీ విద్య బందరు హిందూకళాశాలలలో సాగింది. 1960 లో బి. ఎస్. సి. డిగ్రీ తీసుకున్నారు. ఆతరువాత గుంటూరులోని సైంట్‌జో సెప్టు స్త్రీల ట్రైనింగ్ కళాశాలలో చదివి 1961లో బి.ఇడి. డిగ్రీ తీసుకున్నారు. ఆ ఏడే వివాహమైంది. ఆతరువాత కొంతకాలం ఉపాధ్యాయవృత్తి, మళ్ళీ విదాళ్యనం సాగింది. 1970 లో భౌతిక శాస్త్రంలో ఎం. ఎస్. సి. డిగ్రీ తీసుకున్నారు. ప్రస్తుతం గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా కావూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు.

తలిసుకునే శ్రద్ధ ఆడపిల్లల విషయంలో తీసుకోవటం అరుదు. తమకు వృద్ధాప్యంలో అండగా ఉండేదీ, తమ బరువు బాధ్యతలను స్వీకరించేదీ మగపిల్లలేనని భావమే అందుకు కారణం కావచ్చు. అయితే ఆచరణలోమాత్రం ఆస్థి హక్కుల రీత్యా లభించే రక్షణ మినహాయిస్తే వృద్ధాప్యంలో తలి దండ్రులకు ఎక్కువ ఆదరణ, ఆప్యాయత లభించేది తమ కుమార్తెలనుండేనని అనుభవైక వేద్యమే.

స్త్రీలు తక్కువవారని, పురుషులు ఎక్కువవారనే భావం స్త్రీ పురుషులందరిలోనూ తరతరాలుగా, వరి పరావ జీర్ణించుకుపోయివుంది. అందువల్ల వ్యక్తిగతంగా తమకు అన్యాయం జరిగిందనో, తమను చిన్నచూపు చూడటం జరుగుతున్నదనో భావించటం, బాధ పడటం మేరకు స్త్రీలు సంఘంలో పురుషుల ఆధిక్యతనే అనుక్షణమూ అనుభవించటం, స్త్రీలకు సమాన ప్రతిపత్తిని అంగీకరించ జాలని మనస్తత్వం వంట బట్టి వుండటం చూస్తూనే వున్నాం.

అందువల్ల సమాజంలో నేటి ఈ దృక్పథం పూర్తిగా మారిపోవాలి. అన్ని రంగాలలోనూ, ఆచరణాత్మకంగా స్త్రీ, పురుష సమానత్వం అమలులోకి రావాలి. పైపై మెరుగులతో, సంస్కరణలతో మాత్రం స్త్రీల సమస్యలు పూర్తిగా పరిష్కరింపబడవు. తాత్కాలిక ఉపశమనం మాత్రమే జరుగుతుంది.

అందువల్ల తరతరాలుగా మన దేశ స్త్రీ పురుషులందరిలోనూ పరివరాన జీర్ణించుకుపోయిన దృక్పథంలో సమూలమైన సమూలాగ్రానికు దారితీసే విప్లవం ద్వారానే స్త్రీల సమస్యకు శాశ్వత పరిష్కారం.

కుమారి కె. లలిత

కుమారి కె. లలిత స్వస్థలం విజయవాడ. విద్యాభ్యాసం కొచ్చాళ్ళ ఎ. ఇ. ఓ. పి. మునిసిపల్ హైస్కూల్లోనూ, భీమవరం తొలుత మోగల్లులో పరిషత్తు హైస్కూల్లోనూ జరిగింది. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నారు. వ్యాసం ప్రథమంగా వ్రాయడం. నవలలు చదవడం హాబీ. ఈ ప్రయత్నంలో తన అన్నయ్యలు క్రియుతులు కె. భీమరాజు (ప్రసాద్), వి. సత్యప్రసాద్, ఇంద్రమిళుల గారలు అందించిన ప్రోత్సాహబలమే తన విజయానికి కారణం అంటున్నారు కుమారి లలిత.

ఈ వారు

ఈవూరు ప్రాచీనమైనదీ కాదు; ప్రసిద్ధమైనదీ కాదు. అది గుంటూరు జిల్లాలో కృష్ణానదీ పశ్చిమతీరాన ఉన్న చిన్నవూరు. అది పరమభక్తులైన త్యాగధనులకు నివాసమై ఉండే కారణం వల్ల (ఈవి—ఊరు) ఈ వూరనే ప్రతిష్ఠచేసి ఆరాధిస్తూ ఉండేవారు. హరివారి కుటుంబం ఈ వూరిలో స్థిరనివాసం ఏర్పరచుకొన్నారు. మరి కొంతకాలానికి ఆ ఆలయానికి ప్రాకార, ప్రాంగణాది నిర్మాణం జరిగింది. ఆ కుటుంబం వారే ఆలయంలో నిత్యపూజాదులు ఉత్సవాలు జరగడానికి తగిన ఏర్పాట్లు చేశారు. వారి మూలంగానే అక్కడ త్రిమూర్తులప్రతిష్ఠ కూడా జరిగి, శైవ, వైష్ణవాది భేదం లేకుండా అందరూ సేవించే పుణ్యస్థలంగా తయారయింది. మూర్తిత్రయం ఉండే స్థలాలు అరుదుగానే ఉన్నవి. అందువల్ల ఇది విశిష్టమైనదని చెప్పవలసి ఉన్నది.

కాంచీ కామకోటిపీఠాధీశ్వరులు జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు ఆమధ్య గహించిన శ్రీ గాయత్రీ మూర్తిని ఆ హరికుటుంబమునకు చెందినవారే ఆ క్షేత్రంలోనే ప్రతిష్ఠ చేశారు. దేవతలలో గాయత్రీదేవి గొప్ప శక్తికలది. ఇట్టి దేవతామూర్తులు ఉన్న ఈస్థలం భగవద్భక్తి కలవారిని ఆకర్షించడం సహజమే.

—బులుసు వేంకటరమణయ్య

మన పుణ్యస్థలాలు

వ్యవహారానికి వచ్చి ఉండునేమో అక్కడ వేణుగోపాల స్వామి ఆలయం ఉన్నది. దరిమిలాను అక్కడ త్రిమూర్తులనూ—బ్రహ్మ విష్ణు, మహేశ్వరులను ప్రతిష్ఠ చెయ్యడంవల్ల 'హరిహరాజక్షేత్రం' అనే పేరుకూడా దానికి వచ్చింది.

ఆ ఊరికి ఢగ్గరగానే చిలుమూరు అనే గ్రామం ఉంది. పరమ శ్రోత్రియ శైవ హరికుటుంబంవారి నివాసస్థానం. గత శతాబ్దంలో ఆ కుటుంబానికి చెందిన లక్ష్మీనారాయణయజ్వగారు తటాకనిర్మాణంకోసం భూమిని తవ్వుతూ వుండగా వేణుగోపాల స్వామి శిలావిగ్రహం దొరికింది. ఆయన ఆ విగ్రహాన్ని ఈవూరిలో



బహుమతి విజేతలు

మొదటి బహుమతి రు. 250

శ్రీమతి ఆకుండి సౌమ్యాజ్యలక్ష్మి, మక్కువ.

రెండవ బహుమతి రు. 200

శ్రీమతి వి. వి. నరసమ్మ, కావూరు.

మూడవ బహుమతి రు. 150

కుమారి విజయలక్ష్మి, సికందరాబాదు.

ప్రత్యేక బహుమతు ఒక్కొక్కటి రు 50

కుమారి కె. లలిత, మోగల్లు.

కుమారి జి. భారతి, శివపురం.

శ్రీమతి వుయ్యూరు రత్నకుమారి, పెడకానాని.

శ్రీమతి వుయ్యూరు రత్నకుమారి

శ్రీమతి వుయ్యూరు రత్నకుమారి పుట్టింది చిలకలపూడి జిల్లా నిడదవోలులో. తండ్రి శ్రీ కన్నెగంటి గోపాలరావు, తల్లి శ్రీమతి భారతీదేవి. తెనాలి ఎస్. ఆర్. కళాశాలలో పి. యు. సి. పరీక్ష చదువుకున్నారు. 1970 లో బాపట్లకు చెందిన వీరికి ఒకకుమార్తె. భర్త శ్రీ వుయ్యూరు వెంకట్రావుగారు. ప్రస్తుత నివాసం ఆత్మకూరు (వెదికకాలే). నవలలు చదవడం హాబీ. అభిమాన రచయితలు. యండమూరి వీరేంద్రనాథ్, కొమ్మూరి కాళ్యాణ్.



కుమారి భారతి

జననం 1953లో. స్వస్థలం చిలకలపూడి. చదువుతున్నది ఇంటర్ సెకండ్. చింతలపూడి తాలూకా శివపురం గ్రామం. ప్రైవేటుగా చదివి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి తెలుగు సాహిత్యంలో బి. ఏ. డిగ్రీ తీసుకున్నారు. ఇంతకుముందు వీరు వ్రాసిన ఒక కథ ప్రచురితమైంది. కథలు చదవడం వ్రాయడం, గార్డెనింగు అభిమానవిషయాలు.

గ్రంథసమీక్ష

భారతి నిరుక్తి

రచయితలు: (మారి పోడపాటి (శాస్త్రి మిలుగాలమను గట్టక్షేత్రం. పుటలు. 1044 + 64 + 624 + 4. వెల 16 రూపాయలు. ప్రకాశకులు. సీపత (గంథపరిషత్, కేంద్ర కార్యాలయం, కర్నూలు జిల్లా.

సంస్కృత వాఙ్మయాన్ని గురించి, ఇతర భాషల్లోని వాఙ్మయాలనుగురించి అప్పుడప్పుడు పరిశోధనలు జరుగుతున్నవి. ఏటికి ఆగిన ప్రోత్సాహం ఉన్నది. వైదిక వాఙ్మయాన్ని గురించి పరిశోధన ఏదో ఆటుపోటు. దానికి ఆగిన (ప్రోత్సాహం లేకపోవడం ఆటుపోటు వాడగా, ఆ పరిశోధన చేసే సామర్థ్యం ఉన్నవారు అత్యల్ప సంఖ్యలో ఉన్నారు. దానికి లౌకిక, వైదిక వాఙ్మయాలలో నిష్ణాత (ప్రవేశం భాషాజ్ఞానాలతో ఎక్కువపరిచయం కొరవ పట్టుదల ఉండాలి. దీక్షతో కొద్దీ పరిశోధించగలిగితే, అలా పరిశోధించి సమర్థించబడిన విద్వాంసులు రచించిన (గంథమే యీభారతి నిరుక్తి.

'భారతి' అనగా వేదవాక్కు. తత్స్వరూపా తత్త్వాన్ని తెలియజేసేది. వివిధ నిర్వచనాది విశేషములు లిఖిత (గంథించబడినవే. (గంథ మంతా కీ సమాధాన యుపపత్తిపై యున్నది: అని దీని సమగ్రపుటిత్యం 'పీఠిక'లో నిర్వచించబడింది.

వెద వాఙ్మయ పరిశీలన చేసి (పరిష్కరించి భిన్నమైన పాశ్చాత్య విద్వాంసులు కొందరు వేద వాఙ్మయాన్ని గురించి కొన్ని సిద్ధాంతాలు నిరూపించారు. కొన్ని (గంథాలను (ప్రకటించారు. పాశ్చాత్య విద్యావిశేషులైన భారతీయ విద్వాంసులు కూడా కొందరు వారి అడుగు జాడలలోనే నడిచి, ఇంచుమించు ఆ అభిప్రాయాలనే వెల్లడించారు.

వారి అభిప్రాయాన్నుసరించి ఋగ్వేదం వేదాలను ఋగ్వేదం సంవత్సరాల పూర్వం అందరి దృష్టిలో 25 వేల సంవత్సరాలు రచించి ఉండాలి. వారి తలి నివాసం ఉత్తరధ్రువ ప్రాంతం. వారు భారతదేశం (ప్రవేశించి (ద్రవిడులను జయించి నట్లేట. నివాసాలలో అస్థిరంగా ఉండేవారు. వేదాలనీ ఒక్కసారి రచించబడినవి కావు. కొన్ని (ప్రవేశాలు, కొన్ని సవేశాలు.

ఇలాంటివే మరికొన్ని సిద్ధాంతాలు, భువిద్య భాషా శాస్త్ర సిద్ధాంతాలు భిన్నాభిప్రాయాలు నిర్ణయించబడినవి. మనస్సులోనే కొన్ని నిర్ణయాలు చేసుకుని, వాటిని సమర్థించుకోడానికి కొన్ని నిర్ణయాలు చేసుకుని, వాటిని సమర్థించుకోడానికి కొన్ని యుక్తులు వీరు అవలంబించినట్లు కనబడుతుంది. మొదట ఏర్పడ్డ నిర్ణయాలు చేసుకోకుండా పరిశీలించివచ్చుడే యథార్థ విషయాలు (గహించ గలుగుతాము.

వైదిక వాఙ్మయాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకుని, (పాచీన సంప్రదాయాన్ని అనుసరించే సిద్ధాంతాలు గల 'ద్వాలగ' ఆమోదించారు. అట్టి సిద్ధాంతాలను నిర్మలంగా సమర్థించే (గంథం యిది.

ఏతద్గ్రంథకర్తలైన పారిపోదరులు సంస్కృతాంధ్రాలలో గట్టి పండితులు. వైదిక వాఙ్మయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, తత్వాన్ని బాగా (గహించినవారు. సుప్రసిద్ధ భోజరాజు వలెనే వైదవాఙ్మయాన్ని పరిశోధిస్తూ, యీ (గంథాన్ని రచించడానికి పూనుకున్నారు. పరిశోధనకూ పాశ్చాత్య విద్వాంసుల అభిప్రాయాలను తెలుసుకొనుటకూ అత్యావసరమైన ఆంగ్లభాషలో కూడా ఆగిన పాండిత్యం సంపాదించి, వారి అభిప్రాయాలను యుక్తియుక్తంగా పరాస్తం చెయ్యగలిగారు. వేద వేదాంగాల్లోనూ, వేదార్థంలోనూ పేరుపడిన విద్వాంసులకు తమ (గంథభాగాలను వినిపించి, వారిచ్చిన (ప్రోత్సాహాలతో (గంథాన్ని పూర్తి చేసి వెలువరించారు.

ఈ (గంథంలో పెక్కు విషయాలు వివరించ బడినవి. వీటిలో అపౌరుషేయాలనీ—(ఋషులు రచించినవి కావనీ) అని అల్ప స్వరూపాలంగుటవల్ల స్వరి (ప్రధానమైనవనీ నిత్యాలనీ, గురుముఖతః ఉద్గ్రయవరి చెయ్యబడినవే కాని వాటిని స్వయంగా వ్రాయడం కాని, (ప్రాయడం కాని కుదరదనీ, అవాది నుండి గురుశిష్యపరంపరాయాతంగా ఉంటు వస్తవనీ, వాటిలో నిర్ణాపర్యం లేదనీ లేదనీ అందువల్ల వైదిక వాఙ్మయం లౌకిక రాజ్యాంగంకంటే నిర్లక్షణమైనదనీ సమర్థనంగా ఇందు వివరించబడినది.

ఆదమ్, శమ్—అల్ప, దేవులను వ్యక్తిగా చేస్తున్నవనీ, ఋగ్వేదంలోని ద్వాసుపర్ణా—అనే ఋక్కు ఈ విషయాన్ని వివరిస్తున్నదనీ ఈ విధంగా అంతర్వాత్మకంగా జరిగిన పరిశోధన పరి విజ్ఞాతను తెలియజేస్తున్నది.

ఇందులో వేద—ఋషి—(బహ్మ—అన్నాయ—స్వాధ్యాయ—స్వాహా—సృష్ట పదమీ త్రయా భారతి చంద్రశేఖర్జీ కలతో పదిహేండు అధ్యాయా లున్నవి. పయ శిర్షిక అన్నీ వేదాలకు పర్యాయాలే అని సప్రమాణంగా నిరూపించబడింది.

వేదాల నిర్ణయంలో గొప్ప విద్వాంసులైన శ్రీ బలగంగాధరతిలక్, పరిశోధకాగ్రగణ్యులు శ్రీ వీరేంద్రనాథ ఉపాధ్యాయ, శ్రీ అనిరాశ చంద్రదాసు ముద్రగుప్త బర్మా జాకోబీ మొదలగు పాశ్చాత్య పండితులవారి పాలపాటు సద్ధారని ఎంతో యుక్తియుక్తంగా చూపబడింది. వైదిక వాఙ్మయం యొక్కతత్త్వాన్ని తెలుసుకోడానికి తెలుగులో ఉన్న (గంథం నా ఎరిగినంతలో ఇది ఒక్కటే. దీనికి కొంత మూల్యం నిర్ణయించినా ఇది అమూల్యమని తోస్తున్నది.

ఇది శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులవారి సాలదేవి (ప్రతిభా సాంకేతికంగా అయిన శ్రీ చంద్రశేఖరేంద్రస్వామివారి ఆదరణతో దలుచు పొందడమే దీని విశిష్టతకు తార్కాణం. శ్రీ పాలకి వారి 'తెలుగులు' అని నామకరణం (గంథానికి చేర్చబడి ఉన్నది. అందు కొక్క విషయాలు తెలుపు బడినవి. పాలకి వారి భాష్యకారుల జీవిత చరిత్రలు. అత్యుత్తమ పరిశోధనలు గూర్చి మూర్చిన 53 పుటల విపుల పీఠికలో (గంథంలోని విషయం సమగ్రంగానూ, సంగ్రహంగానూ ఉన్నది. కవిసార్వభౌమ్ వీణవాణివారి 'వరదయం' దీనికి మెరుగు పెడుతున్నది. సుప్రసిద్ధ విద్వాంసులు శ్రీ వెల్లపల్లి వేంకటశాస్త్రిగారు, శ్రీ జకి కృష్ణ చార్యులు గారు, డాక్టర్ వెంకట్రావు ధానిగారు, వెలూరి సుబ్బరావుగారు, విశ్వేశ్వరభట్ట ఛాంగరే శాస్త్రిగారు, కుప్పా శ్రీ ఆంజనేయ శాస్త్రిగారు, వరదాపి సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, ఉప్పులూరి గణపతిశాస్త్రిగారు, జి. వెల్లకుల పురుషోత్తమంగారు, రేమెల్ల సూర్యప్రకాశ శాస్త్రిగారు ముప్పగువారు ఇచ్చిన ప్రశంసా పత్రాలు జతకూర్చబడినవి. ప్రశంసా పత్రాలు అవసరం లేని (ప్రశస్త (గంథంది. ఇది ఎంతో చక్కగా ముద్రింపబడింది. కొన్ని దశాబ్దాలు తరకరీక్షతో పరిశోధనలు చేసి, దీనిని రచించిన పారిపోదరుల కృషి (ప్రశంసించదగింది. ఇట్టి ఉత్తమ (గంథాన్ని తమ (గంథమండలి పక్షాన (ప్రకటించిన సాధన (గంథ మండలి నిర్వాహకులు బులుసు — సూర్యప్రకాశశాస్త్రి గారున్నూ అభినందనీయులు.

ఇట్టి ఉత్తమ (గంథాన్ని అందరూ ఆదరించగలరని నా విశ్వాసం.

—ఆచంట రిసప

* * *

నందీశ్వర భరతము. సంస్కృతము. నందీశ్వర (ప్రోక్తము. పరిష్కర్త శ్రీ ముట్నూరు సూర్యనారాయణశాస్త్రి. (ప్రచురణ—ఆంధ్ర నాట్య పరిషత్. నందీశ్వర సంగీత నాటక అకాడమీ, కళాభవన్, హైదరాబాదు. 500004. వెల:రు.1.00.

ఇది నాట్యశాస్త్రమునకు చెందిన (గంథ భాగమునిపించును. పరిష్కర్తలు తమ మూల (గంథమును గూర్చిన వివరములను తెలుపకుండుటచే విమర్శకులే ఆ భారమును నిర్వహించవలసియున్నది. తంజావూరి (ప్రభువగు రఘునాథుడు తన సంగీత సుధయందు 'నందీశ్వర సంహిత'యను (గంథమునొక దానిని తాను చూచినట్లు చెప్పుకొనెను. అందలి భాగమే యిది కానోపును. మరెచటనైన దీనికి మూలప్రతులు మరికొన్ని దొరకు వేమో. పృథంగ వాద్య సంప్రదాయము లలోనిది యొక పూర్వగ్రంథము. తెలుగుదేశమున కొందరు సూత్రపు దీనినెరిగియున్నట్లు పరిష్కర్తలు తెలిపిరి. ఇందు నాట్యశాస్త్రోత్పత్తి, వేదములు, సప్తతాళ నాట్యశబ్దము, ఏకోత్తర శతతాళనిరూపణము అను విషయములు మూడధ్యాయములలో వివరించబడినవి. సంప్రదాయమును గూర్చి (ప్రయోగపూర్వకముగ పరిష్కర్తలు (ప్రమాణ్యమును తెలిపిరి. దాని మూలగ్రంథమును గూర్చి భావివరిశోధకులద్వారా తెలుసుకొనవలసి యున్నది.

—పి. వి. శాస్త్రి

గ్రంథ స్వీకారము

హోమియోసిద్ధాంతాలోకనం

రచయిత, డా॥ పి. వి. బోపాలరావు, వి 76 ప్రతులు. పుటలు 11 ప్రచురణ డా॥ పి. వి. గోపాలరావు, విజయవాడ, గుంటూరు జిల్లా.

ఎందరో మహానుభావులు

(11వ పేజీ తరువాయి)

పాల్!"

"అలా అనకు వీరాస్వామీ. . . . ఉప్పులేని కూరలాంటి బ్రతుకా ఇదంతా కాని, పదవి లేని మనిషికి విలువేమిటోయ్ — నువ్వేవుండవ్."

ఇద్దరూ చాలాసేపు మనోహరాలాపనలు చేసుకున్నారు. చివరికి వీరాస్వామే గెలిచాడు. ఇతడు రంగం నుంచి తప్పుకోడానికి మన స్నేహితుడు అంగీకరించాడు. మరి బలవంతం చెయ్యొద్దన్నాడు.

ఎందుకంటే యిద్దరి మధ్య పరిహాసాలు పట్టాయని వీరాస్వామికి కూడ తెలిసింది. అందు గెలవడం ముఖ్యంకాదు. పీఠాపతిని వోడించడం కావాలి. రాజా 'వేడి' మీద లక్ష్మీపతిని నిలబడితే యిన్నాళ్లు కలసివున్న యిద్దరూ గుద్దుకు చస్తారు. ఒకరి తప్పులు మరొకరు బయటపెడతారు. జనం చూపు కూడ పిల్లిద్దరిమీదే వుంటుంది. తాము రంగంలోవున్నా, ఎంత డబ్బూ, బలం వున్నా అంత ప్రాముఖ్యత చూపరు. ప్రస్తుతానికుండా, తన ఆశయం నెరవేరుతుంటే. . . . యింకా ఏం కావాలి?

లక్ష్మీపతి ఆనందంగా వీరాస్వామిని కౌగిలించుకున్నాడు. 'మన యిద్దరి మనసులూ కలవడం నిజంగా అదృష్టం వీరాస్వామీ. నువ్వు చూపించిన విశాలదృష్టికి నా ధన్యవాదాలు. నువ్వు లేకపోతే నా పరిస్థితి ఏమయ్యేదో."

మిర్యాడు వీరాస్వామి తన నామినేషన్ ఉపసంహరించుకున్నాడు. వీరాస్వామీ, లక్ష్మీపతి దమ్మిడిగా కలిసి సీతాపతి ధ్వజం ఎత్తారని సీతాపతి హడలిపోవడం భాయనుమనుకుంటున్నారు జనం.

ఇంతలో చిన్న చిత్రం జరిగింది.

ఆ రోజు. . . . . వామినేపల్లి ఉపసంహరణకి చివరి రోజు. మధ్యాహ్నం మూడు గంటలకి లక్ష్మీపతి తన నామినేషన్ ఉపసంహరించుకున్నాడు.

శ్రీనివాస్ సీతాపతి కంగ్రేస్‌గా ఎన్నికయి పోయారు.

నిశ్శబ్దాన్ని పట్టుకుంటా విశ్లేషణ తమయింది.

[అయిపోయింది

కుమారి విజయలక్ష్మి

విజయలక్ష్మి

జీవితాంతము పోషించు యంత్రం. ఆడపిల్లల తండ్రులు ఆ యంత్రాలను తమ శక్తికి తగిన కట్నం యిచ్చి తమ తాహతుకు తగిన యంత్రాన్నికొని తమ కుమార్తెలకు యిస్తున్నారు.

ఆడపిల్లలను కన్న తండ్రుల అమాయకత్వంవలన మగపిల్లల తలిదండ్రుల అమానుషత్వంవలన, నేటి యీ సంఘ సమస్య ఏర్పడ్డానికి అందుకుండా తప్పుకుంటున్నది.

తన్నిటికి యీ సమస్యను పరిష్కరించే శక్తి లేదు. ఇది (ప్రతి వ్యక్తిలో మానసికంగా నాటవలసిన సూత్రం. (ప్రతి యువకుడు, విద్యావంతుడు తలోంచవలసిన విషయమిది.

బస్సే చేతికి పుచ్చుకునే చేతికి వస్త్రం తగిలినంతమాత్రం ఏ వ్యక్తీ యీ సంఘ నిర్మాణానికి పనికి వస్తుడు అవిక్కట్టలేదు. అందుకే (ప్రతి వ్యక్తి ఎంకట్ట నిర్మాణానికి తోడ్పడాలి. ఆడపిల్లలు లేనిచోట్లో నవ వసంతం [illegible]

వైద్య నిపుణులు రాక!

తర్క వ్యాధులు, ఆస్మా, పక్షవాతం మరియు నరాల బలహీనత నిపుణులు



డాక్టరు కబుర్లు

జుట్టు - పెరుగుదల

వింతోపుంది జుట్టు సరిగా పెరగటం లేదని, సరిఅయిన రంగులో లేదని, తొందరగా పెరిసి పోతున్నాయని బాధపడుతూ వస్తుంటారు.

జుట్టు పెరుగుదలకు కావలసిన ముఖ్య పదార్థములను గురించి, వీటికి రాతగిన రోగాలను గురించి తెలుసుకోవటం అవసరమే కదా!

జుట్టు-నిర్మాణము

చర్మములోనుంచి జుట్టు పుత్పత్తి అవుతుంది. చర్మములోని క్రింది భాగములో (డెర్మిస్) వెంట్రుకల వేళ్లు (రూట్స్) వుంటాయి. ఈ వేళ్లు అడుగు భాగమున లావుగా (బల్బ్) వుంటాయి. ఇక్కడ మొదలయి పైకి ప్రాకి చర్మము పైపొర గుండా (ఎపిడెర్మిస్) బయటికి వస్తుంది. చర్మపు క్రింది పొరలలో వున్నప్పుడు చివ్వకండరములు వేళ్లకి అంటుకొని వుంటాయి. ఈ కండరాలకి, రక్తనాళములు, నరములు వుంటాయి. అందువలననే భయము, గగుర్పాటు చెందినప్పుడు వెంట్రుకలు నిక్కబొడుచుకోవటం జరుగుతుంది.

వెంట్రుకలు, చర్మము, నున్నగా, మెరుస్తూ వుండటానికి, చర్మములో వుండే సెబేషియస్ గ్రంథులు, మాంసకృత్తులు ముఖ్యకారణము.

వెంట్రుకల—పోషణ

వెంట్రుకల పెరుగుదలకు, సరిఅయిన పోషక పదార్థాలు అవసరం. వీటిలో ముఖ్యంగా అమైనో ఆసిడ్‌లు (మాంసకృత్తులు జీర్ణమయినప్పుడు ఏర్పడే చిపరి అంశాలు) అవసరం. ఈ అమైనో ఆసిడ్‌లు, వెంట్రుకల పెరుగుదలకే కాక రంగుకు, కాంతికీ కూడా అవసరం.

విటమిన్ 'ఏ' వెంట్రుకల నునుపుకీ, నిర్మాణానికి అవసరం.

వెంట్రుకల—'జీన్స్'

కొందరికి పుట్టుక నుంచీ, వెంట్రుకలలో, కుటుంబములోని ఇతర సభ్యులకువుండే మార్పులు రావచ్చును. ఇలా వచ్చేమార్పులలో వెంట్రుక విస్తరణ, పెరుగుదల, జుట్టుమెలికలు (రింగులు) తిరగటం, రంగు, నెరవటం, రాలిపోవటం ముఖ్యమైనవి.

ఇలా రావటానికి, ప్రతి జీవాణువు (సెల్స్) లో వున్న క్రోమోసోమ్‌లలో ఇమిడివున్న 'జీన్స్' యొక్క పనితనమే కారణం. ఈ జీన్స్ చర్మపురంగుకు, జుట్టు పొడవు, కళ్లరంగు, ఇతర శరీరావయవముల నిర్మాణము మొదలగు వాటిని వంశపారంపర్యంగా తీసుకొని వస్తాయి.

వెంట్రుకల జాగ్రత్తలు

వెంట్రుకలు ఎక్కువగా పెరగటానికి, వున్న వెంట్రుకలు వూడిపోకుండాను చూసుకోవాలంటే, ఎక్కువ ప్రోటీన్లు కల ఆహార పదార్థాలు, ఎక్కువ మునగఆకు మొదలగు ఆకుకూరలు వుపయోగించాలి. సుగంధ ద్రవ్యములు కలిపిన తల నూనెలు వాడటం అంత మంచిది కాదు. పరిశుభ్రమైన కొబ్బరి నూనె, ఆముదము వెంట్రుకలకు మంచివి.

జుట్టు దువ్వేటప్పుడు, వెడల్పటి పళ్లువున్న దువ్వెనలనే వాడాలి. సన్నని సందులువున్న దువ్వెనలు వాడినప్పుడు, వెంట్రుకలు వేళ్లతోకూడా పెకళించుకు వచ్చే అవకాశము వున్నది.

పడుకొనేటప్పుడు ఒకే వైపు వత్తిడి తగలటంవల్ల ఆ వైపు వెంట్రుకలు పలుచబడే అవకాశము వున్నది.

రక్తనాళములలో పాకుడుచేరి, రక్తప్రసరణము సరిగాలేక వెంట్రుకలు వూడిపోవచ్చును. ఇలా జరగటం వయస్సుమీరిన వారిలోను కనబడుతుంది. ఆహారంలో ఎక్కువగా క్రొవ్వుపదార్థములను వాడటంవల్ల, నెత్తురులో 'కొలెస్టరాల్' ఎక్కువయి ఇలా జరుగుతుంది.

వంశపారంపర్యంగా, నిర్ణీత వయస్సులో జుట్టు నెరవటం, బట్టతలరావటం, చిన్న వయస్సులోనే జుట్టు ఎక్కువగా లేక పోవటం, వూడటం, నెరవటం—మొదలగు వాటికి- తీసుకోతగిన జాగ్రత్తలేమీ లేవు.

—డాక్టరు కె. వెంకటేశ్వరరావు

ధన్వంతరి

"నమామి ధన్వంతరి మాదిదేవం
సురాసురై ర్వందిత పాదపద్మమ్
లోకే జరా దుగ్భయ మృత్యునాశం
దాతారమీశం వివిధౌషధీనామ్"

భగవంతుని అవతారాల్లో ధన్వంతరి అవతారం ఒకటి పయిది ఆయన స్తుతిరూపమైన శ్లోకం. ధన్వంతరి ఆది దేవుడనీ, దేవతలూ దానవులూ కూడా ఆయన పాదపద్మాలను సేవిస్తారనీ, ఆయన లోకంలోని జనుల జరా, రోగ

మన దేవుళ్లు

భయాలను, అపమృత్యువు నూ నశింపజేస్తాడనీ, మానవులకు అత్యవసరములైన వివిధాలయిన ఔషధులకు ఆయన ప్రభువనీ, వాటిని అందరికీ అనుగ్రహిస్తాడనీ, అట్టి దేవునికి నమస్కారమనీ దీని అభిప్రాయం.

దూర్వాసమహాముని శాపంవల్ల ఇంద్రుని సమస్తసంపదలూ సముద్రంలో కలిసిపోయాయి. వాటిలో దేవతలకు అత్యంత ప్రధానమైన అమృతంకూడా ఉన్నది. ప్రధానంగా అమృతంకోసమే దేవతలూ దానవులూ కలిసి సముద్రాన్ని మథించవలసి వచ్చింది. సముద్రంనుంచి లక్ష్మీదేవి, కామధేనువు, కల్పవృక్షం మొదలైనవి వెలువడిన తర్వాత అమృతకలశాన్ని ధరించి ధన్వంతరి ఆవిర్భవించాడు.

విష్ణువు ఈతనికి అబ్జుడనే పేరుతో ఉండేటట్లు శాసించి, రెండో ద్వాపరయుగంలో ప్రఖ్యాతి చెందేటట్లు అనుగ్రహించాడు. ద్వితీయ ద్వాపరయుగంలో దీర్ఘతపుడు పుత్రార్థియై ఈయనను గురించి తపస్సు చెయ్యగా ఇతడు అనుగ్రహించి 'నేనే నీకు కుమారుడనై ఉద్భవిస్తా'నని చెప్పి, ఆ రీతిగానే జన్మించి భరద్వాజ మహామునికి శిష్యుడై, ఆయుర్వేదాన్ని సమగ్రంగా అతనివద్ద నేర్చుకున్నాడు. తర్వాత 'దివోదాసుడు' అనే పేరుతో కాశీకి రాజయ్యెను.

అప్పట్లో కాశీని నాగులయక్షులు, దేవతలు ఆక్రమించి ఉండినారు. వారందరూ అక్కడినుంచి పోతేనే కాని తాను రాజ్యంచెయ్యడం సాధ్యం కాదని ఇతడు బ్రహ్మతో చెప్పగా, బ్రహ్మ వారి నందరినీ అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆజ్ఞాపించాడు. ఇతరదేవతలతో పాటు అగ్ని, వరుణుడు మున్నగు ప్రధాన దేవతలు కూడా కాశీని విడిచి పెట్టారు. నిప్పు లేక వంటలు జరగకపోతే ఇతని ప్రభావంవల్ల సూర్యపాకంవల్ల (సూర్యకిరణాగ్ని మూలంగా) వంటలు జరిగేవి. ఇతని పాలన ఎంతో ధర్మయుక్తంగా జరిగి దేవతలకు కూడా అసూయను కలిగించేది.

వైద్యు లందరికీ ధన్వంతరి ఆరాధ్యదేవుడు. తయనను చాలా చోట్ల ప్రతిష్ఠించి ఆరాధిస్తూ ఉంటారు. ఆరోగ్యం అందరికీ కావలసినదే! దానికి ప్రధాన కారణమైన ధన్వంతరిని స్తుతించడం, పూజించడం అందరికీ అవసరమే!

—బులుసు వేంకటరమణయ్య.

కుమ. విజయలక్ష్మి.

కళారాధన

నృత్య ప్రదర్శన

కళారాధన అనే నృత్యసంస్థ ఆటవెలకేవలం శాస్త్రీయ నృత్యానికే అంకితమై పోదామనే లక్ష్యంతో మద్రాసులో ప్రారంభించబడి, ప్రేక్షకుల అభిరుచి మరోవిధంగా వున్నదని అభిప్రాయపడి ఇటీవల తన ఆశయాన్ని తదనుగుణంగా మార్చుకుని, అప్పటినుంచీ శాస్త్రీయ నృత్యంతోపాటు, ఆధునిక, జానపద ద్వంద్వార్థ సంభరిత నృత్యాలను ప్రదర్శిస్తూ ఈ మధ్య 3వ జన్మదినోత్సవం జరుపుకొంది. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన వారికి ప్రత్యేక నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

ఈ నృత్యప్రదర్శనలో కుమారి సురేఖ, కుమారి విజయలక్ష్మి, శ్రీమతి ఇందిర పాల్గొన్నారు. ప్రేక్షకులచేత తాళాలు వేయించగలగడంద్వార్థపాటలకురాజేష్ కూర్చిన బాణీలు చాలా బాగున్నాయి. వీటికి నర్తకులు చేసిన నృత్యాలు ఆ తరహా నృత్యాలు నచ్చే వారికి బాగా నచ్చుతాయి. నృత్యం చేసేప్పుడు పాటించవలసిన లయ, ప్రదర్శించవలసిన ఆంగిక, మవుళికాభినయాలు కొంత లోపించి నప్పటికీ నర్తకులు మొత్తంమీద పంచవలసి వుంది.

సర్వజనులకు ఆమోదయోగ్యమైన ఆహారం

అత పోరు-కోడలు ఆత్మహత్య

ధర్మపురిజిల్లా కుందాల పట్టి గ్రామంలో కృష్ణయ్య భార్య 30 ఏళ్ళ మునియమ్మకి, ఆమె అత్తగారికి వొక్కక్షణమైనా పడేది కాదట. ఈ పోరులో పరాజయాన్ని సహించలేక కసిపుట్టి మునియమ్మ మామిడిపండు రసంలోను, పాలలోను విషం కలిపి, తన నాలుగేళ్ళ కొడుకు దశరథరామన్‌కు, ఏడాది కొడుకు రవికి యిచ్చి తానూ తీసుకుందట. ఫలితంగా ముగ్గురూ వాంతులు చేసుకుని వైద్య సహాయం అందేలోగానే చనిపోయారట.

అమ్మాయిల అపహరణం

జనఘట్‌లో వో వ్యభిచార గృహంమీద దాడి చేసి, పన్నెండుమంది అమ్మాయిలను పోలీసులు రక్షించారట. హైదరాబాదు, బొంబాయి వంటి నగరాలనుంచి వీరినెవరో మభ్యపెట్టి తెచ్చి యిక్కడ వేశ్యగృహానికి అమ్మేశారట.

నారాయణ రాజీనామా

తూత్తుకుడి అవే గ్రామంలో 50 ఏళ్ళ ఆరుముగత్తమ్మాల్ అనే విధవరాలు తన కూతురు 15 ఏళ్ళ సుబ్బులక్ష్మి కలసి వుండినారట. ఆవిడ మరది శంకరపాండ్యదేవర్ వో పోలీసు కేసులో యిరుక్కుని, అన్నమాటా ఆమెను డబ్బుకోసం వేధించేవాడట. ఇచ్చినంత యిచ్చి, ఆనకిక లాభిస్తలేనని ఆరుముగత్తమ్మాల్ నిక్కచ్చిగా చెప్పేసరికి ఆలనికి కోపం వచ్చి కొడవలితో అవిడ చేయీ, కాళ్ళూ నరికి, అడ్డమొచ్చిన సుబ్బులక్ష్మిని కూడా నరికి పారిపోవాడట. ఇద్దరూ విలవిలా తన్నుకుని చనిపోయారట. శంకరపాండ్యదేవర్ అంతలోగక ఆరుముగత్తమ్మాల్ పెద్దకూతురు ముత్తాక్షి తన పొలంలో పనిచేసుకుంటూంటే, ఆమె దగ్గరకువెళ్ళి ఆమె "చంపకు చిన్నాన్నా" అని రెండుచేతులూ జోడించి నమస్కరించినా ఆ చేతులను నరికి, ఆనక ఆమె తల నరికిచంపేసి, బంటిమీదున్నగలన్నీతీసుకుని, పారిపోయాడట

తలంబాలు పోసుకోకండి!

దేశంలో బియ్యం కొరత దృష్ట్యా పెళ్ళిళ్ళలో తలంబ్రాలు పోసుకోడానికి వస్త్రి చెప్పాలని పిలిప్పీన్స్‌లో జాతీయ ధాన్య సంస్థ అక్కడి ప్రజలకు విజ్ఞప్తి చేసిందట — మరిండియాలోనా!

చావు రాసివుంటే...

31వ తేదీ ఢిల్లీలో కూలిపోయిన విమానంలో ప్రయాణం చేసిన నీటిపారుదల శాఖ ఉపమంత్రి బాలీ గోవిందవర్మ బతికిబయటపడ్డారట. తన పక్కన ఖాళీగావున్న సీటులో కుమారమంగలాన్ని తాను కూర్చోమని కోరినట్లూ, కానీ ఆయన తనకు మధ్యవరుస సీటే బాగుగా వుంటుందని చెప్పి, నిరాకరించినట్లూ, పర్మ అన్నారట— చావురాసివున్నవారిని సర్వేశ్వరుడైనా అడ్డలేదంటారందుకే!

పోలీసుల అమ్మకానికి శిక్ష

పత్రికొండ అనేవూరిలో వో యిద్దరు పోలీసులు కర్తీపాలు అమ్మినవేరానికి మేజిస్ట్రేటు సరసయ్యగారిద్దరికి చెరో రెండొందలు జరిమానా విధించి, అది చెల్లించని పక్షంలో యిద్దరూ చెరో మూడునెలలూ కఠిన శిక్ష అనుభవించినా తనకభ్యంతరంలేదన్నారట.

పోలీసు కానిస్టబుల్ ఆత్మహత్య

సిత్తవాయ్‌తల్లె అనేవూరు కైదేస్టేషను పోలీసుస్టేషనులో 31వ తేదీరాత్రి డ్యూటీలో వున్న పోలీసు కానిస్టబుల్ ఆర్మ్‌గం తనచేతిలోని తుపాకితో కాల్చుకుని చనిపోయాడట. ఆలనికి వివాహమై ఏడాదయ్యిందట.

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము

పాస్త్రప్రయోగం, అవయవము చిన్నదగుట, వయసుకాలమందు అసంతృప్తి, అజీర్ణ, నపుంసకత్వము, ఉబ్బసము, కుష్ఠు, చర్మవ్యాధి మొదలుగువన్నీ, వెనుక పొస్టుద్వారా కూడా చికిత్స చేయబడును.

డా॥ పి. కుమారస్వామి దేవర,
టూవైలర్ బంగిళారోడ్, తెనాలి, ఫోన్:551
(బాంచి: 9డి, శివాజీ స్ట్రీట్, మద్రాస్-17

అగ్నిసర్పం

—శివకుమారి

(గీతి సూచిక తిరువాయి)

13

అక్కడ హిమదుర్గంలో మహారాజా మహారాణి, పరివారమూ ఎటువంటి ఒడుదుడుకులూ లేకుండా పోయిగానే ఉంటున్నారు. ఎటొచ్చీ జయవిజయు లిద్దర్ని గురించే మహారాణి జ్ఞాపకం వచ్చినప్పుడల్లా దుఃఖిస్తూ ఉంటుంది. రాణి కళ్లనీళ్లు పెట్టుకుంటుంది. అటువంటప్పుడు మహారాజా యువరాజుమీద పళ్లు పటపట కొరుకుతాడు.

'ఉన్నవాడు ఒక్కడు. ఒక్కణ్ణీ నాకెందుకు దూరం చేస్తారు?- అగ్నిసర్పాన్ని చంపకపోతే పోయిరి, వాడు మనబిడ్డ కాదా?— ఈ దేశానికి యువరాజు కాడా?—వాడిమీద ఎందుకింత కసి? — ఎందుకింత పగ?—వాడిని పిలిపించండి. పట్టం కట్టండి. మనవిధి నెరవేరిపోతుంది. ఇంకా ఎంతకాలమని ఈ సింహాసనం పట్టుకు వేళ్లాడటం?— వెంటనే దేవదత్తుణ్ణి రప్పించండి. వాడికి పట్టాభిషేకం చేసెయ్యండి. నా కంటంలో ఊపిరి ఉండగా ఈ ఒక్కకోరికా తీర్చేసెయ్యండి ఇంతకంటె నాకాశపడిసింది లేదు'' అంటూ మహారాణి పట్టుపట్టింది.

"రాణి!—ఎందుకని అలాతొందర పడతావ్? — వాతావరణం మారినట్టు స్పష్టంగా కళ్లకు కనబడుతోంది. అగ్నిసర్పాన్ని ఎవరో ఈ పాటికి సంహరించే ఉంటారు. మన మంత్రులూ ఇదే అంటున్నారు. ఈ వైనం రూఢిగా తెలియనీ. తరవాత చెయ్యవలసిందేదో తప్పకుండా చేదాం'' అని మహారాజా ఆమెను సముదాయిస్తూ వుండగా—

బయట హడావిడి! — ఒకటే హడావిడి!!—

అగ్నిసర్పం చచ్చింది — చాకలి తిప్పడు చంపాడు!—

చాకలి తిప్పడే చంపాడు—అగ్నిసర్పాన్ని చంపాడు—దాని తలతోకా నరుక్కున్నాడు ఆకాశంలో ఎగురుతూ వచ్చాడు!—

రాజభవనంలో అంతా తిప్పడి చుట్టూ చేరారు. వాడినే వింతగా చూడసాగారు.

హడావిడికి రాజదంపతులు కూడా ఇవతలికి వచ్చారు. మహారాజు ముఖం విప్పారింది!—మహారాణి ముఖంలో విస్మయం తొణికిసలాడింది.

* * *

నిండు పున్నమి వెన్నెల. పిండి ఆరబోసినట్టుంది. ఆ వెన్నెట్లో ఒక మల్లెపందిరి. ఆ పందిరి కింద ఒక జంట ఆ జంట ఎవరోకాదు— యువరాజు దేవదత్తుడూ, అతన్ని ప్రాణసమానంగా ప్రేమించిన కాలంనాటి మాటలు చెబుతున్నావ్ అమాయకురాలివి!—'' అని సముదాయించాడు, దేవదత్తుడు.

"మా నాన్నకి ఇష్టమే. ఆయనే అడ్డుచెప్పరు. మీకు తెలీదు గాని మన మనస్సులు పదహారేళ్ల నాడే కలిశాయి. చూపులు కలియటమే ఇప్పుడు'' అన్నది సునంద పాత జ్ఞాపకాలు తిరగతోడుతూ.

"పదహారేళ్లనాడా? — ఏం జరిగింది ఏం జరిగింది? చెప్పుచప్పున'' అడిగాడు యువరాజు, ఆత్రంతో.

"అయితే వినండి — నే పుట్టినప్పుడేం, మానాన్న జాతకం వేయించాడు. ఆ జాతకంలో ఏమున్నదో తెలుసునా? నన్ను చేసుకునేవాడు సామాన్యుడు కాదుట. మహాశక్తుల పరాక్రమశాలి. మనోబలంతో ఎటువంటి అసాధ్య కార్యాలయినా దిగ్విజయంగా సాధించుకురాగలుగు. దేవతల శాపంవల్లా, గ్రహస్థితి వక్రించటంవల్లా ఆ పసివాడు కన్న తండ్రికే విషమైపోతాడు. చివరి పరకూ తండ్రి మనసు మారదు. లోకోపకారార్థం ఆ పిల్లవాడు ఎన్నో సాహసకార్యాలు చేస్తాడు. అతను ఎక్కడికెళ్లినా జయమే! అతని యశశ్చంద్రికలు ఈ వెన్నెల కిరణాల్లాగా ప్రపంచమంతటా ప్రసరిస్తాయి. అతను జగదేకవీరుడు... అని అలా చెప్పుకుపోతూంది సునంద.

"ఆ తరవాత కథ నే చెబుతా విను, సునందా!—''

"ఊ, చెప్పండి—''

"ఆ రాకుమారుడికి అన్ని శక్తి సామర్థ్యాలూ, అంత కీర్తిప్రతిష్ఠలూ ఎలా వచ్చాయనుకున్నావ్?— దానికంతటికీ కారణం ఒక అందాల అమ్మాయి. అతని విజయానికి ఆ అమ్మాయే కారణం. ఆరు నూరయ్యేది నూరు ఆరయ్యేది ఆ చిన్నదాన్నే ప్రేమిస్తున్నాడు నువు చెప్పిన జగదేకవీరుడు. ఎన్ని అడ్డంకులొచ్చినా అన్నిటినీ ఎదిరించి ఆ మెనే పెళ్ళాడతాడు.

సునందా.

ఏం చేస్తున్నారు వాళ్లక్కడా?— 'నీకే నేను, నాకే నువ్వు' అని ప్రమాణాలు చేసుకున్నారు.

"మీరు వెళ్లిపోతే నే నిక్కడ క్షణం ఉండలేను. మీరనుభవించే దేశబహిష్కరణ శిక్షలో నాకూ పంతుంది. మీతోపాటే నేనూ'' అన్నది సునంద.

"నీ కెందుకొచ్చిన బాధ సునందా!— రామిని ప్రేమకొద్దీ నువ్విలా అంటున్నావు. మీ నాన్న ఇష్టపడతడ్డా? — రామాయణ చూసినా, ఎరినోటవిన్నా, ఈ వింతనుగురించే!—బట్టలు ఉతుక్కుబతికే చాకలి తిప్పడేమిటి, పేమా హేమీలక్కూడా తరం కానటువంటి భయంకరమయిన అగ్నిసర్పాన్ని సంహరించడ మేమిటి?— పైగా ఎవరూ ఎన్నడూ కనివిని ఎరగని విడ్డూరం — అగ్నిసర్పం తలతోకా తెగ్గొట్టి తెచ్చాడట!— అదీ మామూలుగా భూమ్మీద నడిచి రావటం కాదు, ఆకాశమార్గాన పక్షిలాగా విమానంలాగా ఎగురుకుంటూ మరీ వచ్చాట్ట!

మామూలు జనానికే ఇలా వుంటే, ఇహ రాజదంపతుల ఆశ్చర్యం చెప్పేదేమిటి? — మహారాజు మనస్సు పరిపరివిధాల పోయింది. సర్పంతాలూకు తలా, తోకాతెచ్చిన వాళ్లకి బహుమతి అని దండోరా వేయించటం పొరపాటయింది. తుద్ద పొరపాటయింది. తీరా ఇప్పుడు తిప్పడికథచూస్తే రాజుకి నిజంగానే తలా తోకా తెలియటంలేదు.

రాజు వేయించిన దండోరా ప్రకారం షరతు అక్షరాలా నెరవేర్చిన దీరుడు చాకలి తిప్పడు!— ఈ ప్రత్యక్ష నిదర్శనం కాదనటానికి ఎవళ్లకూ దమ్ములేవు. ఏ ధర్మశాస్త్రమూ ప్రతికూలంగా తీర్పు చెప్పలేదు. కనక—ప్రకటించిన బహుమతి పొందటానికి తిప్పడే అర్హుడు అనటానికి ఎలాటి ఆక్షేపణా లేదు.

ఇప్పుడు గొప్ప చిక్కులో పడ్డాడు మహారాజు. పచ్చి వెల్కాయ గొంతుక పడ్డది. చాకలి తిప్పడికి బహుమానం ఇవ్వడమనేది కలలోమాట. తనకు ఇష్టంలేదు. లోకమూ హర్షించదు. ఏదో మిషపెట్టి, సాకుచెప్పి ఈ బంధం విడిపించుకోవాలి. గండంగడచి బయటపడాలి. రాజు మనస్సును పూర్తిగా ఈ విషయమే ఆవరించి ఉంది.

ఇహ తిప్పడి సంగతి—జన్మలో విన్నడయినా మహారాజుని దర్శించాడా ఏమయినానా? అటువంటి పని ఏమిటుంటుంది గనక వాడికి? నలుగురితోపాటు వాడూ చాటింపు విన్నాడు. అంతే.

"ఆ అమ్మాయి ఎవరో చెప్పుకోమాదాం—'' అని కుతూహలంగా అడిగాడు యువరాజు.

"నాకు తెలీదు'' అన్నది సునంద తిరువన్నులో.

"ఆ మెను నా జీవితంలో బంధించివేశాను. నీకు కనబడుదులే...'' అంటూ ఉంటిగా రివ్వుమని గాలి వీచింది.

మల్లెలు జలజల రాలాయి—

మల్లెల జంటమీద!—

* * *

ఇప్పుడు రాజ్యంలో ఎక్కడ చూసినా, ఇదే మాట. ఆ అమ్మాయి ఎవరో తెలుసుకోవాలని ఆతృత. ఆ అమ్మాయి ఎవరో తెలుసుకోవాలని ఆతృత. ఆ అమ్మాయి ఎవరో తెలుసుకోవాలని ఆతృత.

ఒక లక్ష రూపాయలు అంతా మీదే!

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి

మీరు కూడా గెలుపొంద గలరు

రు. 1,00,000

(ఒక్కొక్క టికెట్‌కు)

మొదటి & రెండవ బహుమతులు గెలుచుకున్న నెంబర్లకు ముందు మరియు వెనుక నెంబర్లకు కన్సోలేషన్ బహుమతులు మరియు అనేక ఆకర్షణీయమైన ఇతర బహుమతులు గంపు.

ఖర్చు ఒక రూపాయి

57 వ డ్రా జరుగు తేది : 12-7-1973

ఒక టిక్కెట్టు ఖరీదు రు. 1/- మాత్రమే

రావాడి ఒక లక్ష

బాధ్యతనివారు : డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ & పబ్లిక్ రిలేషన్స్, గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు, మద్రాసు-9.

ఉత్తరప్రత్యుత్తరాలన్నీయు డైరెక్టర్ ఆఫ్ లాటరీ, తమిళనాడు, మద్రాసు—2 వారికి మాత్రమే పంపవలెను.

2 పేజీ వారి లోపిడి